తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ

: fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 292, పేజీలు : 12 వెల : 6.50



## రిజర్వ్ బ్యాంక్ - ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మ్యాన్ స్కీమ్



ఫిర్యాదు చేసేందుకు

**https://cms.rbi.org.in**

సందర్శించండి

### ఆర్‌బీఐ నియంత్రిత సంస్థలపై చేసే ఫిర్యాదుల పరిష్కారానికి ఏకైక సదుపాయం

ఆర్‌బీఐ ద్వారా నియంత్రించబడే బ్యాంకులు/ఎన్‌బీఎఫ్‌సీలు/క్రెడిట్ సమాచారం కంపెనీలు/చెల్లింపు వ్యవస్థలో పాల్గొనేవారి ద్వారా 30 రోజులలోగా ఫిర్యాదుల పరిష్కారం జరగకపోయినా లేదా సంతృప్తికరమైన పరిష్కారం అందకపోయినా, వారి గురించి ఆర్‌బీఐ న్యాయాధికారికి (అంబుడ్స్‌మ్యాన్‌కి) ఫిర్యాదు చేయవచ్చు

మినహాయింపు జాబితాలో ఉన్న వాటిపై తప్ప, అందించబడే సేవలలో లోపాల గురించి అన్ని ఫిర్యాదులు విచారించబడతాయి


ఫిర్యాదులను https://cms.rbi.org.in పై ఆన్‌లైన్ లేదా తపాలా ద్వారా కేంద్రీకృత స్వీకరణ మరియు ప్రవర్తనం కేంద్రం, భారతీయ రిజర్వ్ బ్యాంక్, (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), చండీగఢ్ -160017 కి నివేదించండి

ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థలో మీ ఫిర్యాదు యొక్క స్థితిని తెలుసుకోవచ్చు (https://cms.rbi.org.in)

**14448** కి కాల్ చేయండి, మరిన్ని వివరాల కొరకు.

మా యొక్క సమయాలు: జాతీయ సెలవు రోజులలో తప్ప వారంలో పని రోజులలో:

- ఉ 8:00 నుండి రా 10:00 వరకు, ఆంగ్లం మరియు హిందీ కోసం
- ఉ 9:30 నుండి సా 5:15 వరకు, 10 ప్రాంతీయ భాషల కోసం (అస్సామీ, బెంగాలి, గుజరాతి, కన్నడ, మలయాళం, మరాఠి, ఒడియా, పంజాబీ, తమిళం మరియు తెలుగు)




జనహితానికై జారీ చేయునది

భారతీయ రిజర్వ్ బ్యాంక్

RESERVE BANK OF INDIA

www.rbi.org.in

మరిన్ని వివరాల కొరకు **https://rbikehtahai.rbi.org.in** సందర్శించండి/ అభిప్రాయాలను తెలియజేయడానికి **rbikehtahai@rbi.org.in** కి వ్రాయండి



మంగళవారం ఒడిశాలో మూడు కొత్త రైళ్లను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము

## మత్స్యకారుల సంక్షేమంపై సర్కార్‌కు ఏదీ చిత్తశుద్ధి?

పాలకులకు చిత్తశుద్ధి లేకపోవటమే ఇందుకు ప్రధాన కారణమన్నారు. గుజరాత్, కేరళ తీరాల్లో ప్రతి 30 కి.మీకు ఒక జెట్టీ ఉండటంతో మత్స్యకారుల ఉపాధికి, వేటకు సౌలభ్యం ఏర్పడిందన్నారు. మన రాష్ట్రంలో మాత్రం జెట్టీలు నిర్మిస్తాం, హార్బర్లు కట్టిస్తాం అని మాటలు మాత్రమే ఈ ప్రభుత్వం చెబుతోందన్నారు. సిఎం అధికార నివాసానికి రూ.451 కోట్లు వెచ్చించేందుకు నిధులు విడుదల చేసే ప్రభుత్వం మత్స్యకారులకు జెట్టీలు, హార్బర్లు నిర్మాణానికి మాత్రం ఆసక్తి చూపటం లేదన్నారు. రుషికొండపై నిర్మితమవుతున్న రాజమహల్ కోసం ఖర్చు చేస్తున్న ఖర్చుతోటి హార్బర్‌ను నిర్మించవచ్చన్నారు.. ఏడు జెట్టీలు నిర్మాణం చేయవచ్చన్నారు. ఈ ప్రభుత్వానికి మత్స్యకారుల ఉపాధి, సంక్షేమ అనేవి ప్రాధాన్యం కాదన్నారు. రుషికొండను కొట్టేసి మహల్ నిర్మించుకోవటమే ముఖ్యం అని తేటతెల్లమవుతోందన్నారు.. మత్స్యకారులకు సంబంధించిన సంక్షేమ పథకాల అమలులో సైతం నిబంధనల పేరుతో కోతలు వేస్తున్నారని దుయ్యబట్టారు. వలలు, డీజిల్ రాయితీలపైనా శ్రద్ధ లేదన్నారు. ఉమ్మడి ప్రభుత్వంలో, హామీలు, సంక్షేమ పథకాలతో సరిపుచ్చకుండా మత్స్యకారులకు ఉపాధి కల్పనపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తామన్నారు. మన మత్స్యకారులు గుజరాత్, కేరళ, మహారాష్ట్ర లాంటి చోట్లకు వలసలు వెళ్లాల్సిన అవసరం లేకుండా తీర ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. తీర గ్రామాల్లో విద్య,వైద్య వసతుల మెరుగుదలపైనా, మత్స్యకార కుటుంబాల్లోని మహిళలు, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టిపెడతామన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో రూ. 751 కోట్ల ఆస్తులు సీజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 21:** ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ నేషనల్ హెరాల్డ్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో సోనియాగాంధీ,రాహుల్‌గాంధీని విచారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరో కీలక విషయాన్ని వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో రూ.751.90 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మంగళవారం ప్రకటించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం(పిఎంఎల్ఏ) కింద అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌తో పాటు దాన్ని నిర్వహిస్తోన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు తాత్కాలిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) ఢిల్లీ,ముంబాయి, లక్నో నగరాల్లో రూ.661.69 కోట్ల ఆస్తులను కలిగి ఉన్నట్లు దర్యాప్తులో తేలిందని ఈడీ వెల్లడించింది. దీంతో పాటు ఏజేఎల్‌లో ఈక్విటీ షేర్ల రూపంలో యంగ్ ఇండియన్ రూ.90.21 కోట్లు కలిగి ఉందని తెలిపింది.మరోవైపు నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో సోనియా,రాహుల్‌గాంధీలతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్‌కుమార్ బన్సల్‌ను ఇదివరకే విచారించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. కాగా, నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేషన్ జర్నల్స్ లిమిటెడ్(ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. సోనియా,రాహుల్ సహా కొందరు కాంగ్రెస్ నేతలు ప్రమోటర్లుగా ఉన్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ దానికి యాజమాన్య సంస్థ.

# మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం

రువు వద్ద పులికాట్ సరస్సు ముఖ ద్వారాన్ని పూడిక తీసి, తెరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలనుకున్నామన్నారు.ఈ కార్యక్రమం వీలును బట్టి ఈ నెలాఖరులోగా,వచ్చే నెలలోగా చేపడతామని పేర్కొన్నారు.అనంతరం ఆయా జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులతో సిఎం జగన్ వర్చువల్ విధానంలోనే మాట్లాడారు. దేశంలో మత్స్యఉత్పత్తి, మార్కెటింగ్ రంగంలో రాష్ట్రాన్ని ముందంజ నిలిపేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఆక్వారంగంలో అద్భుతమైన ఫలితాలను సాధించేందుకు చర్యలు చేపట్టామన్నారు. గత 54 నెల్లో మత్స్యకారుల భరోసా కింద 2,18,153 మందిమత్స్యకారులకు రూ.4,485.98 కోట్లు వ్యయం చేసామన్నారు. మత్స్యకార భరోసా కింద 1,15,618 మందికి రూ.538.01 కోట్లు,పడవలకు డీజిల్ రాయితీపై 20,514 మంది లబ్ధిదారులకు రూ.118.27కోట్లు, వేటకు వెళ్లి మృతి చెందిన 159 మంది కుటుంబాలకు రూ.15.90కోట్లు ఆర్థిక చేయూతను అందించామన్నారు. జీఎస్‌పీసీ తవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన 16,554 కుటుంబాలకు రూ.78.22 కోట్లు, ఎంఎస్‌జీసీ తవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన 23,458 మంది కుటుంబాలకు రూ.485.56 కోట్లు,41,850 ఆక్వా రైతులకు విద్యుత్తు రూ.3,250కోట్లు రాయితీపై ఇచ్చామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత సముద్రంలో వేట నిషేధ సమయంలో రూ.10వేల భృతిని ఇస్తున్నామన్నారు.దీనివలన రూ.118కోట్లు వ్యయం చేసామన్నారు.ఫిషింగ్ హార్బర్లు,ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు విస్తృతంగా ఏర్పాటు చేసామన్నారు.సముద్రంపై వేటకు వెళ్ళే మత్స్యకారుల స్థితిగతులను మెరుగుపరిచే వలసలను అరికట్టే లక్ష్యంతో రూ.3,793 కోట్లతో ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన 10ఫిషింగ్ హార్బర్లు,6 ఫిష్‌ల్యాండింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మత్స్యకారులకు అత్యంత ప్రయోజనాన్ని కల్పించే దిశలో రూ.3000కోట్లు వ్యయంతో ఎనిమిది ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఆక్వా రంగంలో విప్లవాత్మక దిశలో సంస్కరణలను తీసుకుని వస్తున్నామన్నారు. మత్స్యకారుల అభివృద్ది దిశగా ముఖ్యమంత్రి తమ ప్రభుత్వం పలుసంక్షేమ కార్యక్రమాలను ప్రణాళిక యుతంగా ముందుకు తీసుకుని వెళ్తుందని తెలిపారు.మత్స్యకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేసారు.మత్స్యకారుల ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఇప్పటికే దేశంలో గుజరాత్‌తో సమానంగానూ ఆక్వారంగంలో మనం ముందున్నామన్నారు.విద్యా,వైద్యంతో సహా అన్ని సంక్షేమ పథకాలను మత్స్యకారులకు అందిస్తామని తెలిపారు. ఓఎన్‌జీసీ పైపు లైన్ నిర్మాణం వల్ల జరుగుతున్న తవ్వకాలు వల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో, అంబేద్కర్ కోనసీమ జిల్లా 16,408 మంది మత్స్యకార కుటుంబాలకు,కాకినాడ జిల్లాలోనూ 7,050 మంది మొత్తంగా 23,458 మంది మత్స్యకార కుటుంబాలకు కలిగిన నష్టాన్ని భర్తీ చేస్తున్నామన్నారు.నెలకు రూ.11,500 చొప్పున ఈ కార్యక్రమంలో ఓఎన్‌జీసీతో మాట్లాడామన్నారు.వారి తరఫున ఓఎన్‌జీసీతో మాట్లాడి 3దఫాల్లో రూ.323 కోట్ల నష్టపరిహారం ఇప్పటికే ఇప్పించామన్నారు.4వ విడత ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు రూ.161కోట్ల నష్ట పరిహారం ఈ ఒక్కరోజున ఇక్కడ నుండి నేరుగా వారి ఖాతాల్లోకి జమచేసే కార్యక్రమం జరుగుతుందన్నారు.ఎక్కడ మనసు ఉంటుందో అక్కడ మార్గం ఉంటుందన్నారు.మంచి చేయాలనే తపన ఉంటే దేవుడి సహకారం ఉంటుందన్నారు.40 బోట్లు కాలిపోయాయని మన దృష్టికి వస్తే బాధితులను ఆదుకోవాలని తపన పడ్డామన్నారు.ఇన్సూరెన్స్ లేదని తెలిసినా వెంటనే మత్స్యకారుల కుటుంబాలకు మంచి జరగాలని బోటు విలువ లెక్కగట్టమని చెప్పి 80శాతం ప్రభుత్వమే ఇచ్చేటట్లుగా వెంటనే ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఈ రోజే నష్ట పరిహారం తాలూకా చెక్కులు పంపిణీ చేయాలని ఆదేశించామన్నారు.ప్రతి విషయంలో మనస్సు పెట్టి అన్ని రకాలుగా మత్స్యకారులకు తోడుగా ఉండే ప్రభుత్వం మనదన్నారు. ఓఎన్‌జీసీ అధికారులకు మనస్ఫూర్తిగా నా తరపున,ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలియ చేస్తూ_ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలోనే మత్స్య,పశుసంవర్థకశాఖా మం త్రి డాక్టర్ సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మూసుకుని పోయిన పులికాట్ సరస్సు ముఖద్వారాన్ని రూ.94.75 కోట్ల వ్యయంతో పునరుద్ధరించేందుకు సిఎం జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. తద్వారా సరస్సుకు పూర్వవైభవం తీసుకుని రావడంతో పాటు మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించనున్నట్లు తెలిపారు.ఈ రోజు ఈ పనులు ప్రారంభించాల్సి వుందన్నారు.అయితే వర్షకారణంగా ఈ కార్యక్రమాన్ని నెలాఖరు నిర్వహిస్తామన్నారు.దేశీయ మత్స్య వినియోగాన్ని తమ ప్రభుత్వం పెంచిందన్నారు. ఫిష్ ఆంధ్రా బ్రాండ్ ద్వారా ణాణ్యమైన చేపలు,రొయ్యలు అందుబాటులోకి తీసుకుని వచ్చి దేశీయ వినియోగం పెంచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆక్వాహబ్‌లు,వాటికి అనుసంధానంగా 4వేల రిటైల్ దుకాణాలు ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.ఇప్పటికే 2,184 రిటైల్ దుకాణాలు అందుబాటులో ఉన్నాయన్నారు.ఆక్వా ఉత్పత్తిలో త్వరలో గుజరాత్‌ను దాటి దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తామన్నారు. పలువురు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



మంగళవారం జైపూర్‌లో కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే, సిఎం అశోక్ గెహ్లాట్

# ఫైబర్‌నెట్ కేసులో ఆస్తుల జప్తునకు ఏసిబి కోర్టు అనుమతి

**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో టెరాసాఫ్ట్ ఆస్తుల అటాచ్‌కు విజయవాడ ఏసిబి కోర్టు మంగళవారం అనుమతి నిచ్చింది. మొత్తం రూ.114 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్‌మెంట్‌కు అనుమతినిస్తూ ఆదేశాలు జారీ చేసింది.టెరాసాఫ్ట్ కంపెనీ ఆస్తుల అటాచ్‌మెంట్‌కు సంబంధించి గతంలో సిఐడి వేసిన పిటిషన్‌పై ఏసిబి కోర్టు న్యాయమూర్తి హిమబిందు తీర్పు వెలువరించారు. తుమ్మల గోపీచంద్(ఏ11) ఆయన సతీమణి తుమ్మల పవనదేవి, ఆయన ఎండీగా ఉన్న టెరాసాఫ్ట్‌వేర్ లిమిటెడ్ సంస్థ ఆస్తులు, కనుమూరి కోటేశ్వరరావు(ఏ23)తో పాటు ఆయన డైరెక్టర్‌గా ఉన్న నెట్‌ఎక్స్ ఫైబర్ సొల్యూషన్స్ సంస్థ ఆస్తులు జప్తు చేయాలని సిఐడీ విజయవాడ ఏసీబీ కోర్టును అభ్యర్థించింది. గుంటూరు, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో నిందితులకు చెందిన రూ.114 కోట్ల ఆస్తులను జప్తు చేయాలని విన్నవించింది.ఈ కేసుకు సంబంధించి జరిగిన విచారణలో సీఐడీ తరుపున ప్రత్యేక పీపీ వాదనలు విన్పించారు.నిధుల దుర్వినియోగ ఆరోపణ 2014 నాటిది అయితే అంతకు ముందున్న ఆస్తులను ఎలా జప్తు చేస్తారని న్యాయమూర్తి హిమబిందు ప్రశ్నించారు.అందుకు స్పందనగా దుర్వినియోగం అయిన నిధుల మొత్తాన్ని విలువ చేసే ఆస్తులను జప్తు చేసే అధికారం న్యాయస్థానానికి ఉందన్నారు. ఈ అంశంపై తీర్పును వెలువరించిన న్యాయమూర్తి ఫైబర్‌నెట్ కేసులో టెరాసాఫ్ట్ ఆస్తుల అటాచ్‌కు అనుమతిని ఇచ్చారు.

## నేడు, రేపు తెలంగాణలో పవన్ ఎన్నికల ప్రచారం

**అమరావతి, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ప్రచారానికి బుధవారం నుంచి జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ శ్రీకారం చుట్టనున్నారు. వివరాలిలా ఉన్నాయి.. భాజపా పొత్తుతో తెలంగాణ ఎన్నికల్లో జనసేన పోటీచేస్తున్న సంగతి తెలిసిందే.. ఉమ్మడి అభ్యర్థుల తరపున పవన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 22, 23 తేదీల్లో పర్యటన షెడ్యూల్‌ను పార్టీ ఖరారుచేసింది.వరంగల్, కొత్తగూడెం, సూర్యాపేట, దుబ్బాకలో జరిగే ఎన్నికల ప్రచార సభల్లో పవన్ పాల్గొననున్నారు.
ఈనెల 22న మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్‌లో జరిగే సభలో ఆయన ప్రసంగిస్తారు. 23వ తేదీ ఉదయం 11 గంటలకు కొత్తగూడెం, మధ్యాహ్నం 2 గంటలకు సూర్యాపేట అనంతరం సాయంత్రం 4 గంటలకు దుబ్బాకలో జరిగే ఎన్నికల ప్రచారసభల్లో పవన్ పాల్గొంటారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:21/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 166693
2nd Prize Rs.7000/- 49084
3rd Prize Rs.3500/-
07617 16524 30080 57914 66315
66973 68639 72367 81071 97847
4th Prize Rs.200/-
0000 0244 1437 1903 3076 3095 3376
5595 6111 6760
5th Prize Rs.100/-
0921 1541 2726 3699 5156 6695 7109
7238 9133 9655
6th Prize Rs.50/-
0351 1399 2556 3385 6036 7585 8867
0353 1467 2561 3618 6115 7675 8919
0397 1648 2576 3858 6293 7678 9354
0488 1693 2662 3872 6516 7720 9397
0530 1724 2669 3956 6545 7972 9486
0601 1737 2782 4099 6701 7977 9490
0756 1754 2783 4135 6719 7989 9552
0888 1823 2909 4670 6776 8072 9666
0902 1837 2916 4705 6787 8115 9677
0947 1987 3024 4834 6838 8238 9925
1161 2193 3041 4939 6933 8294
1335 2274 3059 5237 7141 8301
1363 2276 3249 5452 7243 8666
1384 2322 3326 5707 7462 8738
1393 2479 3336 5767 7575 8824

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 213564
2nd Prize Rs.7000/- 38761
3rd Prize Rs.3500/-
13321 28351 33295 33809 39933
43687 44592 45740 52760 62386
4th Prize Rs.200/-
2411 6733 6947 7151 7699 7919 9298
9354 9494 9886
5th Prize Rs.100/-
0098 0727 1093 3720 3823 4427 6434
7672 7807 9051
6th Prize Rs.50/-
0065 1511 2649 4536 5780 7137 9229
0236 1523 2882 4550 5940 7221 9304
0286 1605 3006 4559 6111 7398 9506
0463 1767 3080 4588 6181 7631 9527
0555 1796 3299 4591 6229 7707 9634
0606 1808 3520 4646 6351 7817 9696
0748 1948 3554 4730 6509 7905 9813
0808 1995 3641 4834 6576 7997 9858
0839 2053 3693 4961 6632 8126 9961
0970 2165 3873 4991 6667 8137 9974
0985 2234 3934 5026 6811 8242
1013 2502 3967 5090 6905 8366
1210 2589 3981 5235 6932 8528
1331 2591 4058 5356 7094 8552
1446 2644 4530 5464 7124 8959

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:21/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 328475
2nd Prize Rs.7000/- 96927
3rd Prize Rs.3500/-
11140 11871 18089 31304 37605
54483 67214 71875 85958 94475
4th Prize Rs.200/-
0438 0957 2773 4690 6341 7190 7523
8248 9143 9325
5th Prize Rs.100/-
0482 1268 1874 2908 3087 3169 3658
4358 4593 9867
6th Prize Rs.50/-
0083 1861 3165 4507 5928 7612 9122
0195 1878 3197 4622 6182 7709 9146
0233 2000 3252 4663 6267 7887 9307
0251 2004 3266 4695 6270 7952 9359
0365 2028 3427 4792 6272 8005 9418
0622 2557 3490 4795 6466 8039 9450
0638 2682 3672 4881 6534 8088 9586
0653 2729 3674 5125 6565 8120 9753
0743 2735 3725 5141 6573 8439 9793
1386 2740 3744 5283 6607 8523 9850
1410 2923 3997 5547 6826 8639
1489 2935 4076 5663 6886 8797
1511 2988 4236 5705 6994 8939
1583 3057 4334 5730 7450 8955
1757 3146 4492 5876 7532 8979

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 856842
2nd Prize Rs.7000/- 57251
3rd Prize Rs.3500/-
20600 33859 34186 38501 44079
51106 61913 67892 69319 70505
4th Prize Rs.200/-
1019 1040 2762 3632 4617 4897 5527
6830 9327 9793
5th Prize Rs.100/-
0181 0857 2233 3272 4714 5312 7701
8154 8497 9851
6th Prize Rs.50/-
0332 2212 3571 4997 6102 7356 8915
0633 2234 3615 5034 6416 7392 8972
0682 2239 3624 5221 6488 7418 9178
0733 2302 3666 5298 6528 7626 9203
0861 2313 3751 5317 6610 7996 9344
1039 2412 3869 5389 6853 8196 9594
1153 2438 3933 5424 6881 8259 9651
1155 2490 4047 5437 6972 8321 9687
1246 2569 4167 5473 6979 8377 9707
1385 2664 4333 5707 7040 8512 9715
1501 2733 4376 5730 7051 8514
1559 2773 4496 5738 7076 8526
1646 3451 4548 5753 7084 8577
1941 3527 4581 5874 7124 8630
2200 3529 4929 6022 7235 8790

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:21/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 563649
2nd Prize Rs.7000/- 23051
3rd Prize Rs.3500/-
01365 05751 23691 45592 50504
51934 55463 79168 82444 99610
4th Prize Rs.200/-
1463 2430 3121 3503 3754 5233 6145
7001 7654 8784
5th Prize Rs.100/-
1890 2457 4987 5621 5702 6018 6974
8237 8646 8812
6th Prize Rs.50/-
0090 1677 2764 4681 6008 7479 9158
0250 1734 2769 4690 6300 7766 9237
0398 1750 2869 4697 6336 7806 9298
0437 1788 3173 4832 6387 7852 9312
0472 1848 3373 4983 6459 8072 9348
0481 1960 3396 5020 6485 8192 9568
0560 1981 3406 5028 6637 8197 9691
0626 2132 3890 5087 6774 8250 9704
0796 2186 3978 5210 6863 8318 9831
1058 2265 4224 5375 6941 8459 9974
1212 2321 4248 5451 6992 8466
1317 2402 4469 5537 7063 8598
1402 2494 4529 5748 7180 8702
1418 2581 4591 5749 7337 8737
1541 2753 4629 5920 7371 8751

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 187141
2nd Prize Rs.7000/- 99640
3rd Prize Rs.3500/-
01989 07046 26168 27898 29839
39559 42010 43778 55020 97661
4th Prize Rs.200/-
0557 2280 2334 3390 4229 6147 7275
7865 8358 9097
5th Prize Rs.100/-
0338 0673 1680 1976 3874 4421 5304
6047 6563 7555
6th Prize Rs.50/-
0060 1262 2377 4208 5429 7438 8834
0115 1279 2470 4380 5447 7493 8884
0174 1414 2507 4419 5521 7542 9086
0194 1441 2895 4508 5525 7601 9158
0218 1552 3130 4514 5672 7673 9276
0279 1554 3201 4542 6023 7964 9380
0323 1710 3210 4779 6052 8004 9558
0349 1742 3453 4815 6369 8041 9620
0358 1753 3500 4837 6784 8077 9718
0397 1769 3610 4867 6819 8176 9911
0548 1806 3747 5053 6893 8190
0632 1995 3760 5093 6918 8255
0767 2075 3957 5200 7047 8338
1236 2111 4110 5343 7083 8377
1251 2149 4194 5398 7122 8824

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:21/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 539186
2nd Prize Rs.7000/- 31986
3rd Prize Rs.3500/-
00771 13565 17481 26361 49396
53653 72348 74659 79146 98931
4th Prize Rs.200/-
1714 2390 4026 4159 4738 4783 6224
6669 6780 8653
5th Prize Rs.100/-
1938 2181 3938 5186 5366 5491 8028
8639 8873 8876
6th Prize Rs.50/-
0011 2292 3912 5326 7019 8410 9083
0062 2339 3914 5379 7094 8429 9093
0218 2467 4111 5601 7116 8624 9134
0402 2468 4147 5654 7195 8655 9163
0504 2511 4268 5687 7258 8696 9197
0669 2518 4401 6062 7371 8728 9288
0802 2539 4424 6143 7454 8733 9325
0872 2542 4474 6459 7463 8819 9535
0891 2840 4590 6588 7526 8836 9567
1012 2918 4638 6700 7626 8851 9877
1053 3070 4696 6743 7674 8882
1434 3376 4828 6830 7881 8894
1536 3542 4865 6888 8070 8909
2128 3559 4974 6920 8080 8939
2219 3900 5183 6995 8320 9009

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 379557
2nd Prize Rs.7000/- 54166
3rd Prize Rs.3500/-
25203 30479 30690 33906 34623
44085 50995 51121 88611 88684
4th Prize Rs.200/-
5298 5773 6025 7275 7852 8515 8824
8911 9218 9779
5th Prize Rs.100/-
0236 1490 2717 3825 4494 5656 6482
6529 8092 8477
6th Prize Rs.50/-
0043 2255 3974 5135 6558 8244 9193
0428 2368 4034 5344 6563 8377 9228
0579 2389 4056 5833 6593 8509 9339
0620 2439 4141 5850 6821 8522 9427
0828 2573 4170 5934 6890 8624 9429
0940 2728 4719 6049 6959 8666 9579
1013 2729 4746 6066 7077 8732 9582
1109 2895 4873 6080 7107 8811 9593
1131 3202 4909 6126 7220 8937 9798
1188 3363 4973 6175 7347 8974 9919
1321 3721 5015 6247 7604 9017
1392 3768 5043 6447 7625 9022
1943 3803 5061 6488 7853 9053
1997 3836 5070 6521 8034 9063
2236 3880 5090 6532 8235 9104

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:21/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 739769
2nd Prize Rs.7000/- 45738
3rd Prize Rs.3500/-
03329 03454 13959 22879 26882
32064 41339 50231 78495 84533
4th Prize Rs.200/-
0741 0780 1882 1947 3800 6783 7065
7945 8337 8453
5th Prize Rs.100/-
0412 0694 1316 1763 2231 3869 5717
6916 8863 9697
6th Prize Rs.50/-
0066 1984 3332 4713 6134 7655 8908
0148 2015 3348 4980 6153 7701 8910
0455 2066 3430 5135 6247 7708 9085
0572 2100 3485 5310 6265 7791 9088
0608 2108 3507 5354 6323 7928 9221
0763 2161 3583 5585 6346 7952 9355
0859 2207 3641 5598 6355 8119 9488
0943 2420 3881 5780 6553 8395 9507
1039 2551 3902 5929 6615 8450 9672
1083 2647 4071 5946 6774 8493 9837
1210 2851 4075 5965 6943 8511
1400 2948 4332 6024 7056 8528
1503 3012 4358 6028 7151 8628
1532 3040 4424 6076 7217 8790
1566 3206 4464 6115 7450 8832

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 265471
2nd Prize Rs.7000/- 67429
3rd Prize Rs.3500/-
04660 05043 07866 09273 14703
15324 16082 45544 49478 60004
4th Prize Rs.200/-
0365 1027 3556 4395 5568 5676 5922
6196 6303 7812
5th Prize Rs.100/-
0433 0622 0957 1332 4326 5496 6531
8517 8829 9701
6th Prize Rs.50/-
0035 1572 2573 4178 5911 7660 9240
0093 1635 2595 4282 5919 7684 9488
0143 1877 2830 4285 6159 7728 9546
0295 1892 2864 4870 6231 7839 9580
0435 1980 3024 4936 6232 7843 9645
0574 2047 3205 4950 6454 7921 9647
0652 2067 3256 4993 6474 7964 9729
0761 2118 3317 5180 6570 8257 9837
0943 2337 3358 5213 6713 8682 9855
0980 2375 3360 5250 6794 8738 9895
1175 2377 3398 5294 6796 8918
1224 2455 3541 5423 6951 8963
1322 2513 3565 5610 7127 9071
1366 2515 3836 5691 7260 9207
1524 2555 4131 5811 7367 9231

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:21/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 657557
2nd Prize Rs.7000/- 79815
3rd Prize Rs.3500/-
15236 29785 45962 47294 57490
68063 72257 85572 89365 96501
4th Prize Rs.200/-
1545 3481 3642 5196 5956 6488 6511
6801 8574 8699
5th Prize Rs.100/-
0292 1088 1842 3031 4138 5559 5739
6140 6160 6438
6th Prize Rs.50/-
0064 1930 2988 4134 5959 7570 9182
0173 1940 3228 4202 5984 7828 9482
0297 1985 3246 4229 6002 8012 9634
0415 1986 3265 4339 6311 8048 9688
0416 1989 3326 4353 6690 8126 9811
0530 1993 3461 4380 6827 8157 9824
0606 2024 3659 4567 6939 8221 9871
0961 2149 3661 4591 6941 8327 9875
1003 2161 3744 4650 6959 8604 9965
1087 2363 3838 5056 7027 8702 9976
1248 2477 4048 5144 7103 8749
1405 2611 4050 5462 7211 8763
1437 2688 4079 5616 7227 8766
1560 2820 4095 5837 7387 8807
1724 2871 4115 5935 7426 9038

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 424986
2nd Prize Rs.7000/- 12232
3rd Prize Rs.3500/-
14784 26983 35746 47127 57852
63474 73471 88523 95789 97528
4th Prize Rs.200/-
0639 1806 1937 2182 2222 4980 5269
5893 9020 9825
5th Prize Rs.100/-
1337 1472 1620 1656 3291 6421 6538
7810 7972 9235
6th Prize Rs.50/-
0002 1291 3371 4850 6095 7768 9078
0005 1306 3382 4923 6124 7829 9144
0138 1343 3443 4981 6315 7949 9229
0507 1381 3534 5005 6424 7959 9292
0608 1538 3594 5275 6456 8042 9330
0691 1650 3595 5360 6549 8052 9363
0730 1845 3612 5381 6654 8189 9418
0838 2113 3967 5450 6686 8240 9518
0936 2323 4223 5470 6786 8313 9775
1049 2548 4239 5471 7002 8442 9861
1088 2633 4257 5678 7093 8539
1184 2729 4286 5785 7100 8598
1220 2737 4452 5898 7524 8778
1230 2846 4688 5917 7544 8866
1275 3184 4751 6092 7708 9043

# వైకుంఠద్వార దర్శనంలో తప్పని కష్టాలు!

25వేల టిక్కెట్లు మహాలఘుదర్శనంకోసమే దేశవిదేశాల్లోని భక్తులు ముందుగానే పొందారు. వీరితోబాటు 10వేల రూపాయలు దర్శనాలు శ్రీవాణి బ్రేక్ దర్శనాలు ముందుగానే ఆన్‌లైన్‌లో రోజుకు 2వేల టిక్కెట్లు లెక్కన జారీచేసేశారు. వీరికి మహాలఘులోనే వైకుంఠద్వార దర్శనాలు కల్పించనున్నారు.ఇప్పటికే పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి రోజుకు 27వేలమంది భక్తులకు అవకాశం కల్పించారు. ఇదేగాక రాజ్యాంగహోదాలో ఉన్న ప్రముఖులు నేరుగా వస్తేనే విఐపి బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. సుప్రీంకోర్టు, రాష్ట్రాల హైకోర్టులన్యాయమూర్తులు, ఐఎఎస్,ఐపిఎస్ ఉన్నతాధికారులు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,టిటిడి బోర్డు సభ్యులు ఆ రెండు రోజులు డిసెంబర్ 23,24వతేదీల్లో వైకుంఠ ఏకాదశి,ద్వాదశితో బాటు అన్ని రోజుల్లో తరలివచ్చే అవకాశం ఉంది. మిగిలిన సామాన్యభక్తులు తమయాత్రకు అనుగుణంగా ఆపదిరోజులకు సంబంధించి ఆఫ్‌లైన్‌లో రోజుకు 50వేల టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లు లెక్కన 4.25లక్షలు విడుదల చేయనున్నారు. ఈ టోకెన్లను తిరుపతిలోని 9చోట్ల వందకౌంటర్లలో భక్తులకు డిసెంబర్ 22వతేదీ నుండి నిరంతరాయంగా జారీచేస్తారు. ఈ వైకుంఠద్వార దర్శనాలకు తమిళనాడు,కర్నాటక, మహారాష్ట్ర,కేరళ రాష్ట్రాలనుండేగాక తెలుగురాష్ట్రాలనుండి కూడా భక్తులు ముందుగానే తిరుపతికి చేరుకోవాల్సిన పరిస్థితి వుంటుంది. ఇక్కడకు చేరుకున్న సామాన్యభక్తులు ఆ పదిరోజుల్లో ఏదోఒకరోజు టైమ్‌స్లాట్ టోకెన్ పొందితే తిరుపతిలోనే బసచేయకతప్పదు. దీనివల్ల సామాన్యభక్తులకు కష్టాలు ఎదురవుతాయి. ఇప్పటికే టిటిడిలో బోర్డు సభ్యులు, అధికారగణం కూడా తమతమ స్థాయిలో ఈ దర్శనాలకు సంబంధించి జాబితా సిద్ధం చేసుకున్నారు. ఆ పదిరోజులు టోకెన్, టిక్కెట్ లేని భక్తులకు ఆలయంలోపలకు చేరుకునే అవకాశం కూడా ఉండదు. మరీ ఈ టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకోలేని సామాన్య భక్తుల పరిస్థితి ఏంటనేది కూడా టిటిడి వర్గాలు ఆలోచనలో పడ్డాయి.

# స్టూడెంట్ల బాహాబాహీ

వర్గాలకు చెందిన ఇరువురు విద్యార్థులకు గాయాలు అయ్యాయి. ఈ వివాదం మరింత ఉద్రిక్తతకు దారి తీయడంతో ఇరు వర్గాలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు.

**ఘటనపై డిఎస్పీ సమగ్ర విచారణ**

ఒంగోలు రిమ్స్ కళాశాల మెడికల్ విద్యార్థుల ఘర్షణపై ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామిరెడ్డి సమగ్ర విచారణ చేపట్టారు. ఘర్షణకు బాధ్యులైన విద్యార్థులను పిలిపించి విచారించారు. సోదరభావంతో మెలగాల్సిన విద్యార్థులు ఘర్షణకు దిగి వీధిరౌడిల్లా వ్యవహరించడం ఏమిటంటూ విద్యార్థులను హెచ్చరించారు. ఈ వివాదానికి బాధ్యులైన విద్యార్థులపై ప్రిన్సిపాల్ వెంకటరమణ చర్యలు తీసుకున్నారు. హాస్టల్ వ్యవహారంలో ఇరువురు విద్యార్థుల మధ్య తలెత్తిన వివాదం ఉద్రిక్తలకు దారి తీయడం, విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులకు దిగడం జరిగింది. ఈ వ్యవహారంపై మరింత సమగ్ర విచారణ చేసి బాధ్యులైన విద్యార్థులపై సత్వరమే చర్యలు తీసుకొని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల కోరుతున్నారు. కళాశాల యాజమాన్యం తొలుత గట్టి చర్యలు తీసుకుని ఉంటే ఈ వ్యవహారం ఇంత వరకు దారి తీసేది కాదని వారు పేర్కొన్నారు. మరో సంవత్సర కాలం తరువాత వైద్య వృత్తి చేపట్టనున్నట్లు ఈ విద్యార్థులు ఈ దాడులకు పాల్పడి కేసులు నమోదు కావడం బాధాకరమని పలు సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థుల మధ్య నెలకొన్న వివాదాన్ని చక్కదిద్ది తిరిగి మంచి వాతావరణాన్ని నెలకొల్పేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# 'సుప్రీం'కు సిఐడి

బెయిల్‌ను ఇచ్చింది.

**జడ్జిల దూషణ కేసులలో విచారణ రెండు వారాలకు వాయిదా వేసిన హైకోర్టు**

స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబుకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్‌ను విధించింది.ఈ ఆదేశాలను ఇచ్చిన న్యాయమూర్తి హిమబింధు పైన, హైకోర్టులో చంద్రబాబు కేసుల్లో ప్రతికూల ఆదేశాలు ఇచ్చిన న్యాయమూర్తిపైన తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులకు చెందిన సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలను,చిత్రాలను కొందరు పోస్టు చేసారు.వీటిపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తమైంది.ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం చంద్రబాబు అరెస్ట్, రిమాండ్, బెయిల్ తిరస్కరణ అనంతరం జడ్జిలను దూషించారంటూ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది.ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

**మద్యం కేసులో విచారణ నేటికి వాయిదా**

చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్న మద్యం కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరుపై విచారణను ఈ నెల22కు వాయిదా వేసింది.ఈ కేసులో మరో నిందితునిగా చంద్రబాబు హయంలో ఎక్సైజ్‌శాఖా మంత్రిగా ఉన్న కొల్లు రవీంద్ర ఉన్నారు.ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ కుడా బుధవారానికి వాయిదా పడింది.ఈ కేసులో చంద్రబాబు,రవీంద్రల తరపున న్యాయవాది నాగముత్తు వాదనలు విన్పించారు.ఈ కేసులో చంద్రబాబు,రవీంద్రను అన్యాయంగా ఇరికించారని ఆయన వాదనల్లో ఆరోపించారు. మద్యం కంపెనీలకు అప్పటి ప్రభుత్వ అనుమతులన్ని పారదర్శకంగా జరిగాయన్నారు.ఆ నాడు ఈ అంశాన్ని అప్పటి ప్రతిపక్షంగా ఉన్న నేటి అధికార పార్టీ ఎటువంటి అభ్యంతరం తెలపలేదని హైకోర్టుకు వివరించారు.ఈ కేసులో సీఐడీ న్యాయవాది తన వాదనలను విన్పిస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 22-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
దశమి రా.11.04, పూర్వాభాద్ర
సా.6.37, వ.రా.3.40-5.11,
దు.ఉ.11.30-12.15, అనురాధ కార్తె
శుభసమయం ఉ.6.15-6.45,
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** నిర్మాణ వ్యవహారాలలో ప్రత్యక్ష పర్యావేక్షణకు ప్రాముఖ్యతనిస్తారు. ఆధిక్యం కలిగి ఉంటారు.

**వృషభం :** విదేశాలలో స్థిరపడిన ఆత్మీయ వర్గం యొక్క సహాయ సహకారాలు లభిస్తాయి.

**మిథునం :** నూతన వ్యాపారానికి ఏర్పడిన ప్రతిబంధకాలు తొలగిపోతాయి. ముఖ్యమైన రహస్యాలు తెలుసుకుంటారు.

**కర్కాటకం :** నిరాధారమైనటువంటి పుకార్లను ఏమాత్రం నమ్మరు. ఖర్చులు అదుపులో ఉంటాయి.

**సింహం :** లక్ష్య సాధన దిశగా పట్టుదలతో ముందుకు సాగుతారు. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**కన్య :** ముఖ్యమైన విషయాలను ఇతరులకు అప్పగిస్తారు. సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి అనుకూలం.

**తుల :** స్వల్పమైన ఒడిదుడుకులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి పనులను చక్కబెట్టుకోగలుగుతారు.

**వృశ్చికం :** సెల్ఫ్ డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు అవసరం. వృత్తి ఉద్యోగాల పరంగా ఉన్నతిని సాధిస్తారు.

**ధనుస్సు :** న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరుపుతారు. వస్తువుల మరమ్మత్తుల సూచన.

**మకరం :** ఇతరుల బాధ్యతను కూడా మీరే నిర్వహించవలసి వస్తుంది. వాహన యోగం.

**కుంభం :** ఎదుటివారి లోపాలను ఎత్తి చూపి, మీలోని లోపాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తారు.

**మీనం :** స్వలాభం లేకుండా ఏపనీ చేయరు. పరిస్థితులు అందుకు కారణం అవుతాయి.


- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

వాయిస్ గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 292, పేజీలు : 12 వెల : 6.50

నేషనల్ హెరాల్డ్ కేసులో రూ. 751 కోట్ల ఆస్తులు సీజ్ 2లో
విభజన చట్టంలోని అంశాల అమలుపై కేంద్రం సమీక్ష 11లో

## చంద్రబాబుకు బెయిలుపై 'సుప్రీం'కు సిఐడి



**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు ఎపి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై సిఐడి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బెయిల్‌మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సిఐడి సుప్రీంలో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది, స్కిల్ డెవలప్‌మెంట్ కుంభ కోణం కేసులో చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు. 52 రెండు రోజుల పాటు ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్‌లో జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఆయనకు హైకోర్టు పూర్తిగా ఆరోగ్య కారణాలపై నాలుగు వారాల మధ్యంతర బెయిల్ ఈ నెల28వరకు ఇచ్చింది. ఈ క్రమంలో ఆయనకు సోమవారం ఏపీ హైకోర్టు పూర్తి స్థాయి బెయిల్ ఇచ్చింది.

చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ సందర్భంలో ఇచ్చిన షరతులు మాత్రం ఈ నెల28 వరకు అమలులో ఉంటాయని స్పష్టం చేసింది. ఈ నెల 29 తరువాత ఆయన రాజకీయ సమావే శాలు, ర్యాలీల్లో పాల్గొన వచ్చునని తెలిపింది. ఇందుకు చంద్రబాబు అనారోగ్య కారణాలను ఆయన తరపు న్యాయవాదులు లేవనెత్తిన కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ఈ క్రమంలో హైకోర్టు చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసింది. పిటిషన్‌ను భారత అత్యున్నత న్యాయస్థానం విచారణకు స్వీకరించింది.

**ఐఆర్ఆర్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ 23కి వాయిదా**

ఐఆర్ఆర్ అలైన్‌మెంట్‌లో అవకతవకల అభియోగాలు ఎదుర్కొంటున్న విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ ఈనెల 23కి వాయిదా పడింది. రాజధాని రింగ్‌రోడ్డు(ఐఐఆర్) కేసులో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుపై సిఐడి తీవ్ర అభియోగాలు చేసింది. దాంతో ఆయన ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.

ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈకేసులో వాదనలు విన్పించడానికి, కొన్ని డాక్యుమెంట్లు సమర్పించడానికి కొంత వ్యవధి కావాలని సిఐడి న్యాయవాదులు హైకోర్టును అభ్యర్థించారు.

దీంతో హైకోర్టు కేసు విచారణను ఈ నెల23కి వాయిదా వేసింది. సిఐడి అభియోగించిన పలుకేసుల్లో నిందితునిగా చంద్రబాబు ఉన్నారు. స్కిల్ స్కామ్ కేసులో విజయవాడ ఏసీబీ కోర్టు ఆయన రిమాండ్ విధించింది. అనంతర పరిణామాల్లో ఆయనకు హైకోర్టు షరతులతోకూడిన మధ్యంతర బెయిల్‌ఇచ్చింది. ఈ క్రమంలో సోమవారం ఆయన హైకోర్టు సాధారణ ≫2

## ఫైబర్‌నెట్ కేసులో ఆస్తుల జప్తునకు ఎసిబి కోర్టు అనుమతి 2లో

## గ్రామీణ రహదార్లకు మహర్దశ

### రూ. 1045 కోట్ల పిఎంజిఎస్‌వై నిధులు మంజూరు

**రాజంపేట అర్బన్, నవంబరు 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గ్రామీణ రహదారులకు మోక్షం లభించనుంది. పంచాయతిరాజ్‌శాఖ ద్వారా నిర్మించిన రోడ్లు అస్తవ్యస్థంగా మారాయి. ఈ రోడ్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖకు పంపింది. ఈ మేరకు రాష్ట్రంలో పిఎంజిఎస్‌వై ద్వారా గ్రామీణ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు మంగళవారం పంచాయతిరాజ్‌శాఖ ఇంజనీరింగ్ చీఫ్ టెండరు ఉత్తర్వులను జారీ చేశారు. 1045 కోట్ల రూపాయల వ్యయంతో గ్రామీణ రహదారులను నిర్మించనున్నారు. ఈనెల 15న రాష్ట్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి పరిపాలనపరమైన ఉత్తర్వులు జారీ చేయగా తాజాగా ఇంజనీరింగ్ చీఫ్ రోడ్ల పనులకు సంబంధించి టెండరు నోటిఫికేషన్‌ను ప్రకటించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలో 916.22 కిలోమీటర్ల పొడవైన 115 రహదారులను నిర్మించనున్నారు. ఈ రోడ్ల నిర్మాణానికి 576.15 కోట్లు నిధులు ఖర్చు చేస్తారు.

అలాగే కడప జిల్లాలోని పాపఘ్ని నదిపై 22 కోట్ల వ్యయంతో హైలెవల్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని పలునదులు, వంకలు, వాగులపై హైలెవల్ వంతెనలను 72 చోట్ల నిర్మించనున్నారు. ఈ బ్రిడ్జిల నిర్మాణానికి 469 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు టెండరు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం



మంగళవారం విజయవాడలో మత్స్యకారకుటుంబాలకు డిబిటి ద్వారా రూ.161.86కోట్లు జమచేసిన సిఎం. చిత్రంలో మంత్రి సీదిరి అప్పలరాజు ఉన్నారు.

### జీవనోపాధి కోల్పోయిన 24,458 మత్స్యకార కుటుంబాలకు రూ. 161.86 కోట్లు జమ

### రాష్ట్ర వ్యాప్తంగా 26 ఆక్వాహబ్‌లు, 4 వేల రిటైల్ దుకాణాలు ఏర్పాటు: సిఎం జగన్

### ప్రపంచ మత్స్యకార దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం

**విజయవాడ, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పరిపూర్ణ సహకారం అందిస్తోందని సిఎం జగన్ స్పష్టం చేసారు. వారి జీవన ప్రమాణాలు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఓఎన్జీసీ పైపులైన్ వల్ల నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయంనుంచి వారి ఖాతాలకు నిధులు విడుదల చేసారు. ముందుగా ఆయన ప్రపంచ మత్సకారుల దినోత్సవం సందర్భంగా సిఎం జగన్ వారికి శుభాకాంక్షలుతెలిపారు. వర్చువల్ విధానంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాలోని 24,458 మంది కుటుంబాలకు రూ.161.86 కోట్లను సిఎం జగన్ విడుదల చేసారు. ఈ కార్యక్రమాన్ని సూళ్లూరుపేటలోనే జరుపుకోవాలని అనుకున్నామన్నారు. వర్షాల తాకిడి వల్ల అక్కడికి చేరుకొనే పరిస్థితి లేక పోస్ట్‌ఫోన్ చేసుకున్నాం, మనం ఇవ్వాలనుకున్న చేయాలనుకున్న ఆర్థిక సాయం ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఓఎన్జీసి పైపులైన ద్వారా నష్టపోతున్న మత్స్యకారులందరికి ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. తిరుపతిజిల్లా వాకాడు మండలం రాయద ≫2

# వివిధ దేవాలయాల్లో 59 మంది గ్రేడ్-3 ఇఒలు

### నియమిస్తున్నట్లు ప్రకటించిన దేవాదాయ మంత్రి సత్యనారాయణ

### రాష్ట్రంలో టిడిపికి భవిష్యత్తు లేదు: మంత్రి




**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ దేవాలయాల్లో ఎపిపిఎస్సీ ద్వారా 59 మంది గ్రేడ్-3 ఈవోల నియామకం చేపట్టినట్లు ఎపి ఉపముఖ్యమంత్రి (దేవాదాయ, ధర్మాదాయ మంత్రిత్వశాఖ) కొట్టు సత్యనారాయణ తెలిపారు. ఇప్పటికే వీరిలో 54 మందికి అలాట్‌మెంట్ ఇచా ్చమన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు లేదన్నారు. ఆ పార్టీ జనసేనతో కలిసి తమ పార్టీపై పోటీ చేసినా, గెలవలేదని స్పష్టం చేసారు.

మంగళవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి విషయంలో తమ పార్టీ ఒక నిర్దిష్ట కార్యాచరణతో పనిచేస్తుందన్నారు. రూ.549 సిజిఎఫ్ నిధులతో దేవాలయాల పునరుద్దరణ చేస్తున్నామన్నారు. కొత్త వాటిని నిర్మిస్తున్నామన్నారు. త్వరలో రాష్ట్రంలోని 8వేల దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం కింద ఆలయానికి రూ.5వేలు ఇస్తామన్నానరు. తిరుపతిలో హథీరామ్ మఠానికి చెందిన మహంత్ అర్జున్‌దాస్‌ను తొలిగిస్తూ ధార్మిక పరిషత్ నిర్ణయించింది. ఆయనపై 16 అభియోగాలు రుజువు అయ్యాయని తెలిపారు. త్రిమెన్ కమిటీ ఇచ్చిన నివేదిక సిఫార్సు మేరకు అర్జున్ మహంత్‌ను తొలిగిస్తూ ధార్మిక పరిషత్ ఏక గ్రీవంగా నిర్ణయం తీసుకుందన్నారు. ఆయన స్ధానంలో రమేష్‌నాయుడు అనే వ్యక్తిని మఠం బాధ్యులుగా నియమించామన్నారు. రాష్ట్రంలో గత మూడు నెలలుగా చోటు చేసుకున్న పరిణామాలు గమనిస్తే చంద్రబాబుకు ప్రజల్లో ఎటువంటి గుర్తింపు ఉందో తెలుస్తుందన్నారు.

అక్రమాలకు పాల్పడి, తప్పులు రుజువై జైలుకు వెళ్లిన చంద్రబాబు చివరికి ఆరోగ్యాన్ని సాకుగా పెట్టుకుని బెయిల్ పొందాడన్నారు. అనేక రోగాలున్నట్లు వైద్యులు ద్వారా ఎటువంటి వైద్య పరీక్షల నివేదికలు సృష్టించుకొన్నాడో ప్రజలందరికి తెలుసునన్నారు.

ఆయనకు బెయిలు రాగానే కొన్ని ప్రసార మాధ్యమాలు న్యాయమూర్తులు అనని వ్యాఖ్యలనురాసి, ఆయన నీతిమంతుడని నిరూపించే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇక టిడిపి-జనసేన నడుమ పొత్తుకుదిరినా అంతర్గతకుమ్ములాటలు ముదురుతున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీనే గెలుస్తుందన్నారు. మళ్ళీ సీఎం జగన్‌నే అన్నారు.



## మత్స్యకారుల సంక్షేమంపై సర్కార్‌కు ఏదీ చిత్తశుద్ధి?

### ఉమ్మడి ప్రభుత్వం రాగానే ప్రణాళికాబద్ధంగా అడుగులు : పవన్

**అమరావతి, నవంబరు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** కడలినీ, కాయకష్టాన్ని నమ్ముకుని ఆటుపోట్లతో జీవనం సాగిస్తున్న మత్స్యకారులకు ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ శుభాకాంక్షలు అని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడి సంపూర్ణ ఆనందంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. రాబోయే ఉమ్మడి ప్రభుత్వంలో ఆ దిశగా అడుగులు వేస్తామన్నారు. మెరైన్ ఫిషింగ్‌కు తగ్గట్టు సుదీర్ఘ తీరం ఉన్న మన రాష్ట్రంలో, ఇన్‌ల్యాండ్ ఫిషింగ్‌కు అనువుగా ఎన్నో జల వనరులు ఉన్నాయన్నారు. కానీ మన మత్స్యకారులకు తగిన జీవనోపాధి లేకపోవటంతో ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారన్నారు. మత్స్యకారుల సంక్షేమ, ఉపాధి కల్పనపై రాష్ట్ర ≫2



## వైకుంఠద్వార దర్శనంలో తప్పని కష్టాలు!

### తిరుపతిలో 9చోట్ల ఆఫ్‌లైన్ సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు

### డిసెంబరు 22నుండి మంజూరు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసంలో ఎంతో విశిష్టమైన వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియల్లో తెరచుకునే 'వైకుంఠద్వార దర్శనాలకు' సామాన్యభక్తులకు కష్టాలు తప్పవా?!అనే విమర్శలు మొదలయ్యాయి. వైష్ణవాలయాలలో ఎంతో పవిత్రమైన ముక్తి మార్గం వైకుంఠద్వారం దర్శనం కోసం లక్షలాదిమంది సామాన్యభక్తులు విశ్వాసంతో ఆలయాలకు చేరుకుంటారు. ఆ రోజుల్లో సామాన్య భక్తులు చేరుకుంటే వారికి సౌకర్యాలు, సదుపాయాలు కల్పన తలకుమించిన భారంగానే ఉంటుంది. ఈ ఏడాది ముందుగానే తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల ఆలయంలో డిసెంబర్ 23వతేదీ నుండి 2024 జనవరి 1వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఇప్పటికే 300రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు 2.25 లక్షలు టిక్కెట్లు ఆన్‌లైన్‌లోవిడుదల చేయడంతో బుక్‌అయ్యాయి. రోజుకు సరా సరి ≫2

## ఒంగోలు రిమ్స్‌లో స్టూడెంట్ల బాహాబాహీ


తరగతి గదిలోనే కొట్టుకుంటున్న విద్యార్థులు

### రెండు వర్గాల మధ్య యుద్ధకాండ

### ఒకరిపై ఒకరు ఫిర్యాదు

### ఘటనపై విచారణకు అధికారులు ఆదేశం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యవిద్యార్థుల పిడిగుద్దుల యుద్ధం కొనసాగింది. తరగతి గదిలోని ఇరు వర్గాలు బాహాబాహీకి దిగి తీవ్ర స్థాయిలో వివాదానికి తెరతీశారు. దేవాలయం లాంటి తరగతి గదిలోనే వీధిరౌడిల్లా వ్యవహరించి ఘర్షణకు దిగారు. ఒక్కసారిగా చోటు చేసుకున్న ఉద్రిక్త వాతావరణంతో ఏం జరుగుతుందోనన్న భయానక వాతావరణంలో విద్యార్థులు పరుగులు తీశారు. వివరాల్లోకి వెళ్తే.. గతంలో రెండు వర్గాల మధ్య ఇదే రీతిలో ఘర్షణ చోటు చేసుకోవడంతో ప్రిన్సిపాల్ వెంకటరమణ సమగ్ర విచారణ చేసి ఒక వర్గం విద్యార్థులను హాస్టల్ నుంచి పంపించి వేశారు. మెడికల్ కళాశాలలో మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు రెండు వర్గాలుగా విడిపోయి హాస్టల్ మెస్ విషయంలో కొంతమంది కాంట్రాక్టర్ ద్వారా నడపాలని, మరికొంత మంది విద్యార్థుల ద్వారా నడపాలని పంతానికి దిగారు. కొంతమంది మద్యం తాగి వచ్చి తరచు వివాదాలు దిగుతున్నందున ఆగష్టు నెలలో ఈ విషయంపై సమగ్ర విచారణచేసి ప్రిన్సిపాల్ కొంత మంది విద్యార్థులపై చర్యలు తీసుకోవడం జరిగింది. తరచు ఘర్షణలకు దిగుతున్న కొంత మంది మూడో సంవత్సరం విద్యార్థులను హాస్టల్ నుంచి బయటకు పంపించివేశారు. ప్రవేటు హాస్టల్‌లో ఉంటూ ఆ వర్గం విద్యార్థులు క్లాసులకు హాజరవుతూ ఉన్నారు. ప్రభుత్వ హాస్టల్‌లో లేకుండా బయటకు పంపించేందుకు కారణమైన కొంత మంది విద్యార్థులపై అక్కసు పెంచుకున్నారు.

ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్న సమయంలో సెమినార్ జరుగుతుండగా ఇద్దరు విద్యార్థులు ఒకరిపై ఒకరు హేళన చేసుకోవడం జరిగింది. ఈ విషయం మరింత ఘర్షణకు దారి తీసింది. కళాశాల అధ్యాపకులు క్లాస్ నుంచి వెళ్లిపోయిన తరువాత తరగతి గదిలోనే ఒకరిపై ఒకరు కాళ్లు చేతులతో దాడి చేసుకున్నారు. ఈవ్యవహారం ప్రిన్సిపాల్‌కుతెలియడంతో ఇరు వర్గాలను పిలిపించి చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించారు. ఆ గొడవలో ఇరు ≫2

## ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం 9లో



అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ఆసియా ఫుట్‌బాల్ కన్ఫెడరేషన్ ప్రత్యేక అవార్డు అందుకున్న దృశ్యం

## అనంతపురం స్పోర్ట్స్ అకాడెమీకి ఎఎఫ్‌సి అవార్డు

### కౌలాలంపూర్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు అందుకున్న అకాడెమీ

**అనంతపురం, నవంబరు 21 ప్రభాతవార్త బ్యూరో :** రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ యొక్క అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ (ఎఎస్ఎ), ఆసియా ఫుట్‌బాల్ కన్ఫెడరేషన్ ద్వారా క్షేత్రస్థాయి ప్రత్యేక అవార్డు-2023ను నవంబరు 21న అందుకుంది. కౌలాలంపూర్‌లో నవంబర్ 21న నుంచి 23వ తేది వరకు జరుగుతున్న 3వ ఎఎఫ్‌సికాన్ఫరెన్స్‌లో నిర్వహించబడిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈఅవార్డును అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు అందుకున్నారు. 2000 సంవత్సరంలో అనంతపురంలో ప్రారంభమైన అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ, క్షేత్రస్థాయి ఫుట్‌బాల్ అభివృద్ధిలో విశేషకృషి చేసినందుకుగాను ఉత్తమ క్షేత్రస్థాయి ప్రాజెక్టుగా ఈగుర్తింపును అందుకుంది. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలోని ఫుట్‌బాల్ ప్రోగ్రామ్‌కు ఆసియా ఫుట్‌బాల్ కన్ఫి డరేషన్ నుంచి ఉత్తమ క్షేత్రస్థాయి ఫుట్‌బాల్‌ప్రాజెక్టు కేటగిరి కింద ఈ ప్రత్యేక గుర్తింపును పొందడం చాలా సంతోషం. ఈ అవార్డు ప్రధానం చేసిన ఆసియా ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్, అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్యలకు కృతజ్ఞతలుఅని అవార్డు అందు కున్న ఏఎస్ఏ డైరెక్టర్ సాయికృష్ణ పుల్లూరు అన్నారు.

వార్త

అశ్రద్ధ చేయబడిన తోట కలుపుతో నిండినట్లే, అశ్రద్ధ చేయబడిన సామర్థ్యం వాడి నశిస్తుంది.

- ఎథెల్ ఆర్ ఏజ్

# పటిష్టమైన విత్తన చట్టమే పరిష్కారం!

భాధపడడం తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాట పడుతున్నారు. తమకు ఎంతటి నష్టంజరిగినా ఎవరు ఎంతగా మోసగించినా తమలోతాము కుళ్లికుళ్లి మనసులోనే బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధపడతారేతప్ప తమను దగా చేసినవారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ ఖర్మకు తామే బాధపడుతూ మౌనరోదనతో ఇంటిమొఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలుతెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అంతేకాదు ఓట్లకోసం తమ దగ్గరికి వస్తున్న వివిధ పార్టీల నాయకులను నిలదీస్తున్నారు. గతంలో ఈ సంప్రదాయం కొంతవరకుఉన్నా ఇప్పుడు పెరిగిందనేచెప్పొచ్చు. ప్రచారాలకు వస్తున్న నాయకులను కొన్ని గ్రామాల్లో నిలదీస్తున్నారు. గతఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి ప్రస్తావించి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నిస్తున్నారు. సమస్యల ఊబిలో కూరుకుపోతున్న రైతన్నల నుండి నేతలు నిరసనలు ఎదుర్కొంటున్నారు. ఆరుగాలం అష్టకష్టాలుపడి పండించి తెచ్చినపంటలను అమ్ముకోవడంలో వారు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. దేశవ్యాప్తంగా చూసినా అధికశాతం మార్కెట్‌యార్డుల్లో దళారులదే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడవీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యంపొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంతకాలం రైతులకు ఈ బాధలు తప్పవు. అందుకే విత్తేదగ్గర నుంచి విక్రయించేవరకు అన్నిస్థాయిల్లో దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. ఇప్పుడు తెలంగాణలో రబీసీజన్ ఆరంభంకాబోతున్నది. పంటకు విత్తనాలు మూలం. యేటా ఎందరో రైతులు నకిలీ విత్తనాలతో మోసపోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసేవారిపై పటిష్టమైన చర్యలు తీసుకుంటామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని, పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటల వెనక్కి పంపేందుకు వెనుకాడమని పాలకులు హెచ్చరికల మీద హెచ్చరికలు జారీచేస్తున్నా ఈ నకిలీవిత్తనాలవ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితిలో లేరు. యేడాది యేడాదికి ఈ నకిలీ విత్తన వ్యాపారం దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలుగురాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. రైతుల అవసరాలను, డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని ఈ నకిలీవిత్తనాలు భారీఎత్తున సరఫరాచేస్తున్నారు. ప్రతియేడాది సీజన్ ఆరంభంలో అధికారులు చేస్తున్న దాడుల్లో వేలాదికోట్ల రూపాయలువిలువైన నకిలీ, నాసిరకం విత్తనాలు పట్టుబడుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. కేంద్రప్రభుత్వం అనుమతి లేకుండా పర్యావరణానికివిఘాతం కలిగించే హెర్బిసైట్ టాలరెంట్ (హెచ్‌టి)విత్తనాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, కర్ణాటక, తదితర రాష్ట్రాల్లో యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. ఈ విత్తనాలు విత్తిన రైతు లు కలుపును నియంత్రించేందుకు గ్లైక్సోసెట్ అనేఅత్యంత విషపూరిత రసాయనాన్నిపిచికారీ చేస్తారు. ఇది చల్లిన ప్రాంతంలో హెచ్‌టి పత్తి మొక్కలు తప్ప మిగతా అన్నిమొక్కలు చనిపోతాయి. ఈ రసాయనాన్ని వాడితే పర్యావరణం దెబ్బతిని మానవజీవనానికి విఘాతం కలుగుతుందనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం ఈ విత్తనాలను అనుమ తించడం లేదు. అయినా లేబుళ్లను మార్చి రకరకాల పేర్లతో కొన్ని ప్రైవేట్ కంపెనీలు రైతులకు అమ్ముకుంటున్నారు. ఇక కూరగాయలకు సంబంధించిన నకిలీవిత్తనాలకు అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులులాంటి ఎలాంటి ఆధారాలు లేకుండా కోట్లాది రూపాయల విలువైన కూరగాయల విత్తనాలు ఇతరరాష్ట్రాల నుంచి తెలుగురాష్ట్రాలకు తెప్పించుకొని అమ్ముకుంటున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు ఇవ్వకుండా ఆధారాలులేకుండా చూసుకుంటున్నారు. ఈ వ్యాపారం ఇక్కడా అక్కడాఅనికాదు. తెలుగురాష్ట్రాల్లో బాహాటంగా జరుగుతున్నా అధికారులకు స్పష్టంగాతెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రబీ సీజన్‌కు సంబంధించిన సాగు ప్రారంభం కావడంతో పెద్దఎత్తున ఈ నకిలీ, నాసిరకం విత్తనాలు చేరుకున్నట్లు సమాచారం. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈ నకిలీవ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అసలు ఈ వ్యాపారాన్ని అడ్డుకునేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా వ్యవసాయ అధికారులన్నా పాలకులు చేస్తున్న హెచ్చరికలన్నా ఆ వ్యాపారుల్లో భయభక్తులు లేకుండాపోయాయి. ఇందుకు ఎన్నో కారణాలున్నా లోపభూయిష్టమైన విత్తన చట్టమే ప్రధాన కారణంగా చెప్పొచ్చు. ఆ చట్టం రైతుల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉంది. ఆ చట్టాన్ని మార్చాలని, దానిస్థానంలో పటిష్టమైన కొత్తచట్టం తేవాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడం లేదు. విదేశాల్లో నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసం చేసిన దళారులపై తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. అలాంటి చర్యల కారణంగా చైనా లాంటి దేశాల్లో నకిలీ విత్తనాలు లేవు. దేశంలో జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయిన వారిసంఖ్య తక్కువేమీ కాదు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. వారికున్న ఒక్క ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన అవసరం ఉంది.

> గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశలేనివాడు మనిషిగా మనలేడు.



పింట్రో

> చిలుక పలుకుల్లాగా మనం ఎన్నో వల్లెవేస్తూ వాటిని ఆచరించకపోవడానికి శారీరక బలహీనత, బలహీనమైన మనస్సులే ప్రధాన కారణం.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు

### దిగజారుతున్న రాజకీయాలు!

తెలంగాణ ఎన్నికల తీరుతెన్నులు ఈ రోజుల్లో చూస్తుంటే రాజకీయాలు ఇంత దిగజారిపోతాయని ఊహించలేదు. ఎవరు ఏపార్టీనుండి ఎప్పుడు బయటికిపోతారో, ఎప్పుడు ఇతర పార్టీలో రాత్రికిరాత్రి చేరతారో అంతా రాజకీయ మాయలాగుంది. ఏ పార్టీకి నైతిక, రాజకీయ విలువలు లేవు. అంతా వ్యాపారం. పదవీ వ్యామోహం, మోసపూరిత ఆలోచనలు అధికార పార్టీవారు నయానా భయానా అధికార అండదండలతో అందరిని దగ్గరికి రప్పించుకుంటుంది. ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే పదవి తప్పకుండా ఇస్తామని ఆశలు పెడుతూ ఇతర పార్టీ వారిని ఆకర్షిస్తుంది. ఇకపోతే ప్రజలు కూడా తెలివి మీరి డబ్బుకు దాసోహం. రాజకీయ సమావేశాలు ఎక్కడ చూసినా విపరీత జనం. అన్ని పార్టీల వారికి అంతులేని జనం. ప్రజలు కండువాలు మార్చి దినసరి డబ్బుతో అందరిని తృప్తి పరుస్తున్నారు. రోజు కూలి కంటే ఎక్కువ డబ్బు వస్తుందని ప్రజలు విపరీతంగా సమావేశాలకు హాజరవుతున్నారు. డబ్బు, ఉచిత భోజనం, మద్యం. ఇంకా ఏమి కావాలి? గొప్ప అవకాశం ప్రజలకు. మరి పోలీసు వారు పట్టుకునే డబ్బు, మద్యం ఎవరిది? ఎక్కడి నుండి వచ్చింది. కేవలం ఎన్నికలకు సంబంధం లేని డబ్బును, నగలను పట్టుకొని ఘనకార్యం సాధించినట్లు ఎన్నికల సంఘం ప్రగల్భాలు.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, రామగిరి వీధి, నల్గొండజిల్లా

### ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

ప్రతీ నెలా మూడో శుక్రవారం ఆర్టీఐడేగా పరిగణించి, దరఖాస్తులను అప్పీళ్లను సత్వరమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నట్టు ఆంధ్రప్రదేశ్ సమాచారం కమిషనర్ ఇటీవల మీడియాతో చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సమాచార హక్కు చట్టం అమలు అవుతున్నదీ లేనిదీ అలాగే ఆర్టీఐ డే సెక్షన్ 4(1)బి అమలు, మొదలగు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు ఇబ్బడి ముబ్బడిగా ఆకస్మిక తనిఖీలు జరపాలి.

-శీరాపు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా

### పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి

నేటి విద్యార్థిలోకం పుస్తక పఠనంపై నిర్లక్ష్యం వహిస్తోంది. పుస్తక పఠనం వల్ల ఎన్నోతెలియని విషయాలు తెలుస్తాయి. ప్రతీ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ గ్రంథాలయాలు విధిగా ఉండాలి. ఒక పీరియడ్ పుస్తక పఠనపీరియడ్‌గా ఉండాలి. విద్యార్థులు తమకు నచ్చిన పుస్తకాలుచదువుకొనేలా ఉపాధ్యాయులు చూడాలి.

- వి.కనకమ్మ, విశాఖపట్నం

### వాట్సాప్ గ్రూపుల ప్రయోజనం

జాతి, మత విభేదాలు, ప్రాంతీయాభిమానాలు విస్మరించి అందరూ ఒకే మానవజాతికి చెందినవారమని, అందరూ భారతీయులని భావించాలనే ప్రబోధాలు సర్వత్రా వినబడతాయి. నాయకులు వేదికపై ఉపన్యాసాలు ఇస్తూనే ఉంటారు. సంకుచిత భావాలు ఉండరాదని వాట్సాప్ గ్రూపులలో కులమత సంఘాలు, రాజకీయ పార్టీల సంఘాలు పుట్టడం మంచి శుభపరిణామమే! జాతి సమైక్యతను కోరేవారు ఈ గ్రూపులలో ఉన్నారు. అయితే తమ అభివృద్ధికి పాటుపడినట్లే తమ వాట్సాప్ గ్రూపు అభివృద్ధికి కూడా అన్ని విధాలా కృషి చేయాలి. అప్పుడే మంచి ఫలితాలను చూడగలం. సమాజంలో జరిగే అన్ని మంచి విషయాలనుగ్రూపులోని వారందరికీ తెలియచేసి, సభ్యులను చైతన్యపరచాలి. ఈవాట్సాప్ గ్రూపులద్వారా ఇతరులతోవిరోధం పెట్టుకోకుండా స్నేహాన్ని పెంపొందించుకోవడం ఎంతో అవసరం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### కాంగ్రెస్ సత్తా చాటేనా?

ఇప్పుడే కాదు గతంలోనూ కాంగ్రెస్‌పార్టీ అపజయాలను చవిచూసింది. ఎమర్జెన్సీ సమయంలో జరిగిన ఎన్నికలలో అయితే మరింత దారుణ పరాజయాన్ని ఎదుర్కొంది. అయితే ఈ పరాజయం ఉత్తరభారతంలోనే కావటం గమనార్హం. దక్షిణ భారతంలో మాత్రం ఘన విజయం సాధించి అందరిని విస్మయానికి గరి చేసింది. తెలుగు ప్రజల ఆదరాభిమానాలతో 42/42 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది కాంగ్రెస్‌పార్టీ. 1980లో జరిగిన ఎన్నికలలో మరోసారి తెలుగుప్రజల ప్రేమాభిమానాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలిగింది. 1991 తర్వాత ఎన్నికలలో గెలిచిఅధికారాన్ని అందుకోలేకపోయినా అత్యధికలోక్‌సభ స్థానాలను గెలుచుకుని తెలుగునాట తనకు తిరుగులేదని నిరూపించుకుంది. అలానే ఈ మధ్య కర్ణాటక శాసనసభ ఎన్నికలలో అద్భుత విజయాన్ని అందుకుంది. తమకు మంచిచేసినవారిని ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని ఫలితాలు రుజువు చేస్తున్నాయి.

-మిథునం, హైదరాబాద్

### సింహం నవ్వుతుంది

తమ నాయకుడు సింహం అని సింహంలా బతుకుతున్నారని, సింహాన్ని ఎవరూ ఏమీ చేయలేరని, సింహంతో పోలుస్తూ మాట్లాడుతుంటారు. సింహం ఒక జంతువు. అడవిలో ఉండేది. క్రూరమైనది. జాలి, దయ, లేనిది. జింకలు, దుప్పిలు, గుర్రాలను చంపి తినేది. మనుషులని ఒక జంతువులా అదీ క్రూర జంతువుతో పోల్చడమేంటి? అంత కన్నా తమ నాయకుడు హుందాగా, ఎవరికి తలవంచకుండా గొప్పగా బతుకుతున్నారని అంటే బావుంటుంది.

-బి.పెంటయ్య, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ప్రధాన పార్టీలకు గల్ఫ్ గుబులు!

**గల్ఫ్ సంక్షేమంపై ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్‌ఎస్‌కు గల్ఫ్ కార్మికులు దూరమైనారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు ఎటు మళ్లుతుంది. ఎవరిని వరిస్తుందో చూడాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దగా చేసింది ఏమీలేదు. తెలంగాణ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సంక్షేమానికి కృషి చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. గల్ఫ్‌బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. ఆయా నియోజకవర్గాలలో సంబంధిత అభ్యర్థులు సైతం గల్ఫ్ బాధితులకు న్యాయం చేకూరుస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు.**



రామ కిష్టయ్య సంగనభట్ల

గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న 15 లక్షల మంది తెలంగాణ ప్రవాసి కార్మికులు, గత పదేళ్లలో గల్ఫ్ నుంచి తిరిగి వచ్చి గ్రామాలలో నివసిస్తున్న మరో 15 లక్షల మంది గల్ఫ్ రిటనీలు, వారి కుటుంబ సభ్యులు నవంబర్ 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభావం చూపనున్నారు. ఒక ప్రవాసికి తన కుటుంబంలో ముగ్గురు, నలుగురు సభ్యులు ఉంటారనుకుంటే ఒక కోటి గల్ఫ్ ఓటు బ్యాంకు ఉన్నట్లే. ప్రధాన పార్టీల గెలుపు, ఓటములను ప్రభావితం చేయగలిగిన పరిస్థితి. తమ హక్కులు, సంక్షేమం కోసం గల్ఫ్‌కార్మికులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై చేస్తున్న పోరాటం ఇప్పుడు రాజకీయ మార్గాన్ని ఎంచుకున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్, అధికారం కోసం అర్రులు చాస్తూ వేచి ఉన్న కాంగ్రెస్‌పార్టీలకు ఈ ఎన్నికల్లో గల్ఫ్ గండం పొంచి ఉంది. 1980 దశకంలో ఢిల్లీ కేంద్రంగా గల్ఫ్ గురించి తనకు ఎదురైన చేదు అనుభవాలను మరిచిపోలేని కెసిఆర్ గల్ఫ్ కార్మికుల అంశంపై కోపం, పగ పెంచుకున్నట్లు ఆయన సమకాలీకులు చెబుతుంటారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తానని మాట తప్పడం, గల్ఫ్‌బోర్డు, ఎన్నారై పాలసీ అంశాన్ని మూలకు పడేయడం ఉత్తర తెలంగాణలో బిఆర్ ఎస్‌ను ఆత్మరక్షణలోకి నెట్టివేసింది. తమ అభ్యర్థులను ఎలాగైనా గట్టెక్కించేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో ఇటీవల డిచ్‌పల్లి సభలో తెల్లరేషన్ కార్డుదారులకు ఇవ్వనున్న రూ. 5లక్షల బీమా పథకాన్ని గల్ఫ్ కార్మికులకు కూడా వర్తింపచేస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారు. భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తూ, దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న గల్ఫ్ కార్మికులు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా తమ గల్ఫ్ సంఘాల నేతలను ప్రత్యక్ష రాజకీయాల్లోకి దించారు. సిరిసిల్ల నుంచి గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అధ్యక్షులు దొనికెని క్రిష్ణ ఇండిపెండెంట్‌గా టీవీ రిమోట్ గుర్తుతో మంత్రి కెటిఆర్‌తో తలపడుతున్నారు. నేతాజీ స్థాపించిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ టికెట్లపై సింహం




గుర్తుతో నాలుగు నియోజకవర్గాల్లో గల్ఫ్ లీడర్స్ రంగంలో ఉన్నారు. గల్ఫ్ జెఎసి ఛైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ (వేములవాడ) గల్ఫ్ కార్మికులు, చెరుకు రైతులు, బీడీ కార్మికుల ఉమ్మడి అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాస్‌రావు (కోరుట్ల), ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల (నిర్మల్), గల్ఫ్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి బూత్కూరి కాంత (ధర్మపురి) నుంచి పోటీలో ఉన్నారు. ఐదు స్థానాల్లో పోటీలో ఉన్న గల్ఫ్ సంఘాల నాయకులకు ఓటు వేసి గెలిపించాలని సౌదీ అరేబియా, యూఏఈ (దుబాయి), ఒమాన్ (మస్కట్), కువైట్, ఖతార్, బహరేన్, ఆరు అరబ్ దేశాలతో పాటు సింగపూర్, మలేసియా తదితర దేశాల నుంచి గ్రామాలలోని తమ కుటుంబ సభ్యులకు పెద్దఎత్తున వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్, జూమ్, బోటిమ్, ఐఎంఒ లాంటి యాప్‌లతో ఆడియో, వీడియో, కాల్స్ చేస్తున్నారు. రాజకీయ యుద్ధానికి స్మార్ట్‌ఫోన్లు ఆయుధాలుగా మారాయి. గల్ఫ్‌దేశాలలో నివసిస్తున్న వారు, గల్ఫ్ రిటనీలు కలిసి విలేజ్ దయాస్పోరా (గ్రామ ప్రవాసి) వాట్సాప్ గ్రూపుల ద్వారా రాజకీయంగా సంఘటితమవుతున్నారు. వివిధ దేశాలలో నివసిస్తున్న వలస కార్మికులు ప్రత్యక్షంగా ఒకరి నొకరు కలుసుకోవడం వీలు కానందున వాట్సాప్ గ్రూపులను రాజకీయ వేదికలుగా ఉపయోగించుకుంటున్నారు. గల్ఫ్ వలసలు అధికంగా ఉన్న ముథోల్, ఖానాపూర్ (ఎస్టీ) చొప్పదండి (ఎస్సీ) బాల్కొండ, ఆర్మూర్, జగిత్యాల, ఎల్లారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్‌లతోపాటు గల్ఫ్ వలసలు ఒక మోస్తరుగా ఉన్న ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూరు (ఎస్సీ), నిజామాబాద్ అర్బన్, బోధన్, పెద్దపల్లి, దేవరకద్ర, మక్తల్, మెదక్, సిద్ధిపేట, దుబ్బాక, నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, పరిగిలలో గల్ఫ్ ఓటుబ్యాంకు ఎవరి వైపు మొగ్గుచూపుతుంది అనే చర్చ నడుస్తోంది. ఈ నియోజకవర్గాల్లో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో లేనందున గల్ఫ్ సంఘాలు ఎలాంటి పిలుపు ఇస్తారో అని కాంగ్రెస్, బిజెపిలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. గల్ఫ్ సంక్షేమంపై ఇచ్చిన హామీలను నెరవేర్చని బిఆర్‌ఎస్‌కు గల్ఫ్ కార్మికులు దూరమైనారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు ఎటు మళ్లుతుంది. ఎవరిని వరిస్తుందో చూడాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దగా చేసింది ఏమీ లేదు. తెలంగాణ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సంక్షేమానికి కృషి చేస్తామని బిజెపి హామీ ఇచ్చింది. గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. ఆయా నియోజకవర్గాలలో సంబంధిత అభ్యర్థులు సైతం గల్ఫ్ బాధితులకు న్యాయం చేకూరుస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు. ●

# 'సోషల్ ఫార్మసీ'ని అభివృద్ధి చేయాలి..



డాక్టర్ రాపోలు సత్యనారాయణ

చికిత్సా బృందంలో మెడికల్ ప్రాక్టిషనర్‌లకు యోగ్యులైన సహచరులు ఫార్మసిస్టులు. అవసరమైన ఔషధాలు సమకూర్చి, ఔషధాలకు సంబంధించిన సమగ్ర సమాచారం అందించేది ఫార్మసిస్టులు. ముడి ద్రవ్యాలు మొదలుకొని వితరణ వరకు ఉత్పత్తి అన్ని దశలు, నిలువ విధానం, ఔషధాల నాణ్యత, పనితనం, మోతాదు ప్రమాణం, పార్శ్వ ప్రభావాలు, పరస్పర చర్యలు వంటి అనేక విషయాలలో వారు విజ్ఞానం కలిగి ఉంటారు. ఔషధ చికిత్సలో తప్పులు దొర్లితే దుష్పరిణామాలు వాటిల్లి, రోగికి హాని జరగవచ్చు. రోగి భద్రతయే చికిత్స బృందానికి ప్రథమ ప్రాధాన్యత. 50 శాతం రోగులు మందులను ప్రిస్క్రిప్షన్‌లో రాసినట్లు వాడకోరు. 60 శాతం మంది చెప్పిన సూచనలను తప్పుగా అర్థం చేసుకొంటున్నారు. వైద్యశాలలో 50 శాతం ఔషధ చికిత్స తప్పిదాలు రోగులు తాము ఇంతకుముందు వాడుతున్న మందుల వివరాలు తెలుపనందున జరుగుతున్నాయి. ప్రిస్క్రిప్షన్‌ను సమీక్ష చేయడం ద్వారా 66 శాతం చికిత్సాపరమైన దోషాలు తగ్గినట్లు జర్నల్ ఆఫ్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (2003) తెలిపింది. ఔషధ దుష్పరిణామాలు, ఔషధ అంతచర్యలు గణనీయంగా తగ్గినట్లు బ్రిటిష్ జర్నల్ ఆఫ్ క్లినికల్ ఫార్మకాలజీ (201న) రాసింది. ఔషధ చికిత్సను సమన్వయం చేసినందువల్ల వ్యత్యాసాలను 84 శాతం సవరించగలిగినట్లు అమెరికన్ జర్నల్ ఆఫ్ హెల్త్ సిస్టమ్ ఫార్మసీ ( 2007) నివేదించింది. ఔషధ చికిత్స నిర్వహణ వల్ల ఔషధ అనుపాలన, చికిత్సా ఫలితాలు మెరుగుపడినట్లు జర్నల్ ఆఫ్ మానేజ్డ్ కేర్ అండ్ స్పెషాలిటీ (2019) గుర్తించింది. సహయోగిత్వ ఆరోగ్య రక్షణ బృందాల వల్ల ఔషధీయ తప్పిదాలు తగ్గి, చికిత్సా ఫలితాలు మెరుగుపడ్డాయని జర్నల్ ఆఫ్ ఇంటర్ ప్రొఫెషనల్ కేర్ (2013) చెప్పింది. ఇదంతా ఫార్మసిస్ట్ పరిధిలోని వ్యవహారం. రోగి భద్రత దృష్ట్యా అంతర్జాతీయంగా ఫార్మస్యూటికల్ కేర్‌కు ప్రాధాన్యత పెరిగింది. మనదేశంలో ఆరోగ్యరంగ వ్యవస్థలు ఫార్మసిస్టుల విస్తృత పరిజ్ఞానాన్ని వినియోగించుకోకుండా ఔషధాలు సమకూర్చే వరకు పరిమితం చేస్తున్నాయి. విషాదం ఏమిటంటే అది కూడా చాలా వరకు అనర్హుల చేతిలో జరుగుతున్నది. అందువల్ల రోగులకు జరుగుతున్న నష్టం అపారం. అందుకే ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఎ) 62వ జాతీయ ఫార్మసీ సప్తాహం సందర్భంగా ' జాయిన్ ఫార్మసిస్ట్స్ టు ఎన్స్యూర్ పేషంట్ సేఫ్టీ' అనే నినాదాన్ని ఎంపిక చేసింది. ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ దేశంలోని ఫార్మసిస్టులు అందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ. ఐపిఎ 1939లో ఏర్పాటు అయింది. ఫార్మ



సిస్టుల పక్షాన ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నది. సరైన మార్గదర్శనం చేస్తున్నది. వ్యవస్థలకు అవగాహన కల్పిస్తున్నది. ప్రజలను చైతన్యం చేస్తున్నది. ప్రభుత్వం 1940లో డ్రగ్స్ చట్టం, 1948లో ఫార్మసీ చట్టం తెచ్చింది. డ్రగ్స్ చట్టం ప్రకారం డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఫార్మసీ చట్టం ప్రకారం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడ్డాయి. దేశంలో ఫార్మసిస్టుల సంఖ్య చాలినంత లేనందువల్ల వృత్తి చాలా వరకు అన్యాక్రాంతం అయింది. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పిసిఐ) ఫార్మసిస్టుల సంఖ్య పెంచటమే పరిష్కారమని భావించింది. ఆ దిశగా కృషి చేసి సఫలీకృతం అయింది. ఫార్మసీ కళాశాలు నెలకొల్పడానికి అనుమతులు ఇచ్చి ప్రోత్సహించింది. ఇప్పుడు పరిశ్రమకు కావలసిన బి ఫార్మ్, ఎం ఫార్మ్ పట్టభద్రులు లభిస్తున్నారు. కమ్యూనిటీ ఫార్మసీ (మెడికల్ షాప్స్) వైపు ఉన్న విద్యార్హతలు ఉన్నవారు అంతగా ఆసక్తి కనపరచనందున డి ఫార్మ్‌ను కొనసాగిస్తున్నది. హాస్పిటల్ ఫార్మసీ సేవల ప్రమాణాలు పెంచడానికి ఫార్మ్ డి కోర్సు ప్రారంభించింది. ప్రభుత్వ అధినేతలు, ఉన్నత అధికారుల అవగాహన రాహిత్యం, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, నేషనల్ మెడికల్ కౌన్సిల్ అభిజాత్యం వల్ల ప్రజలు ఫార్మసిస్టుల సేవలను సద్వినియోగం చేసుకోలేని దుస్థితి దాపురించింది. కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాల సవరణ, కొన్నింటి రద్దుకు పూనుకొన్నది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం సవరణ వల్ల మరింత సరళీకరణ జరిగి ఫార్మసీ వృత్తి పలుచబడింది. ఫార్మసీ చట్టంచేసి 75ఏళ్లు అయినా సరిగా అమలుకు నోచుకోలేదు. తాజాగా దానిని రద్దు చేయడానికి నేషనల్ ఫార్మసీ కమిషన్ బిల్ తెరమీదికి తెచ్చింది. ఫార్మసీ విద్యావంతులలో నిరుద్యోగం సమస్యగా మారింది. ఈ దశలో ఐపిఎ ఆరోగ్యరంగ నిపుణులు, ప్రభుత్వం, పౌరసమాజం పరిష్కారమార్గాలు వెతుకవలసి ఉన్నది. ముఖ్యంగా ఫార్మసిస్టులు క్రియాశీలకంగా ఉండాలి. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం అన్ని వైద్య కళాశాలలు, వైద్యశాలలో హాస్పిటల్ అండ్ క్లినికల్ ఫార్మసీ డిపార్టమెంట్స్ నెలకొల్పాలి. ఫార్మసీ డైరెక్టరేట్ ఏర్పాటు చేసి ఔషధ వ్యవహారాలు అన్ని దాని పరిధిలో చేర్చాలి. ఔషధాలు ఉన్నా అన్ని చోట్లా ఫార్మసిస్టులను నియమించాలి. స్వయం ఉపాధి కోరుకొనే వారికి సహకరించాలి. వినియోగదారుల సంఘాలు ఔషధ వితరణ విధిగా ఫార్మసిస్ట్‌ద్వారా జరిగేటట్లు దృష్టి సారించాలి. కమ్యూనిటీ ఫార్మసీ యజమానులు అదనపు ఫార్మసిస్టులను నియమించుకొని క్లయింట్‌లకు నాణ్యమైన సేవలు అందించాలి. ఫార్మసిస్టులు స్వయంఉపాధి మార్గాలు అన్వేషించాలి. స్టార్ట్ అప్ పరిశ్రమలు పెట్టాలి. మోడల్ ఫార్మసీలు ప్రారంభించి ప్రజలకు ఔషధాల వినియోగంపై కౌన్సిలింగ్, ఆరోగ్య విద్య, వ్యాధుల గుర్తింపు, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ, వ్యాక్సినేషన్ వంటి సేవలు అందుబాటులోనికి తేవాలి. సోషియల్ ఫార్మసీవైపు ఫార్మసిస్టులు ఇంతవరకు రాలేదు. కెరీర్‌గా ఎన్నుకొనతగిన మంచి భవిష్యత్తు ఉన్నరంగంసోసియల్ ఫార్మసీ. ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించి సోషియల్ ఫార్మసిస్టులు ప్రజలమన్నన పొందగలరు. ●

# ఎన్నికల హామీలకు ఓటర్లు మొగ్గుచూపేనా?

గుర్రం రాంమోహన్ రెడ్డి

ప్రధాన రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలకు భౌతికంగా ఓట్లు పడుతాయా అన్న వేల ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన ఆకర్షణీయమైన వాగ్దానాలకు హామీలకు ఓటర్లు ఎలా మొగ్గ చూపుతారన్న భావన సహంగా అందరిలో కలుగుతోంది. నిర్దిష్టమైన, నిర్ణాయాత్మకమైన కార్యాచరణ లేకుండా ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేసేందుకే ఎన్నికల ప్రణాళికరూపొందించి ప్రచారంనిర్వహిస్తూ ప్రజలముందు ఉంచిన ప్రధాన రాజకీయ పార్టీలు తమవైపు ఓటర్లు మొగ్గ చూపుతారన్న భావనతో ఉన్నాయి. బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి ఇతర రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎన్నికల హామీలు ప్రజలు ఎలా అర్థం చేసుకుంటున్నారు. అమలు అవుతాయా? ఎన్నికల్లో గెలిస్తే ఎప్పటిలాగా అమలు చేస్తారన్న ఆలోచన ప్రజల్లో నెలకొంది. ఆయా పార్టీలు ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలపట్ల ఓటర్లు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికే అమలు చేస్తున్న పథకాలకు వేల కోట్లు ఖర్చు అవుతుంది. కాగా ఈనెల 30వ తేదీ తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, బిఎస్‌బి, సిపియం పార్టీలు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలకు వేలకోట్లు కావల్సివస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన కొత్త పథకాలు అమలు చేయాలంటే ఆర్థిక వనరులు ఎక్కడ నుంచి తెస్తారు? ఎలా నిధులు సమకూర్చుకుంటాయో అన్నఅంశాన్ని రాజకీయ పక్షాలు మచ్చుకైనా వెల్లడించలేదు. ప్రస్తుతం అమలు చేస్తున్న పథకాలకు బిఆర్ యస్, ప్రభుత్వం నెలనెలా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. ఒక్క రైతుబంధు పథకం అమలుకోసం లక్ష కోట్లపైగా వెచ్చించింది. ఆసరా పెన్షన్ కోసం యేడాదికి దాదాపు 10వేల కోట్లుపైగా ఖర్చు చేస్తోంది. నెలనెలకు పెన్షన్ల కోసం 900 కోట్ల రూపాయలు అవసరం అవుతోంది. రైతుబీమా కోసం ప్రభుత్వం దాదాపు 600 కోట్లు ప్రీమియం చెల్లిస్తోంది. షాదీ ముబార్, కళ్యాణలక్ష్మీ, కెసిఆర్ కిట్టు పథకంకింద ఆడశిశువు పుడితేరూ.13వేలు, మగశిశువు పుడితే 12వేల రూపాయలు ప్రభుత్వంచెల్లిస్తోంది. ప్రభుత్వ నిర్వహణ ప్రభుత్వం ఉద్యోగులకు వేతనాలు, పథకాలు అమలు కోసం ప్రతి నెలా20వేల కోట్ల నుంచి 25వేల కోట్లరూపాయలు అవసరం అవుతోంది. ఇప్పటికే రూపాయలు నాలుగు లక్షలకోట్లు అప్పులు అయ్యాయి. కాగా కొత్తగా వికలాంగులకు ఆరువేలు, పెన్షన్లు ఆసరా పెన్షన్లు కింద ఐదువేల రూపాయలు, గ్యాస్ సిలిండర్ రూ.400, రైతుబంధు పథకంకింద ఎకరానికి రూ.16వేలు, ఆరోగ్య పథకానికి రూ.15 లక్షలు ఇలా బిఆర్‌ఎస్ ఎన్నికల ప్రణాళికలో కొత్తగా ఇచ్చిన 11పథకాలు అమలు చేయాలంటే అధిక ఆర్థికభారం పడక తప్పదు. ఇప్పటికే ఎఫ్‌ఆర్‌బిఎం తెలంగాణ ప్రభుత్వం చేస్తుంది. పాత కొత్తపథకాలకు కలిపి వేలకోట్లు రూపాయలు ఖర్చుచేయాల్సి ఉంటుంది. కొత్తపథకాలు అమలు చేస్తుందా? ఓట్ల కోసం అన్ని ఓటర్లు పెదవివిరుస్తున్నారు. బిఆర్‌ఎస్ హామీల వర్షం కురిపించగా తాము ఏమన్నా తక్కువ కాదన్నట్లుగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల




ప్రణాళికల్లో పలు హామీలు వాగ్దానాలు ఇచ్చింది. కొత్తగా ఏ ప్రభుత్వంవచ్చినా పథకాలు అమలు చేయాలంటే తలనొప్పే. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ఓటర్లకు వివరిస్తున్నా ఓట్లు పడతాయా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ప్రతినెల రూ. 2,500, గ్యాస్ సిలిండర్ రూ.500, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల పథకంకింద ఇంటి స్థలం ఉంటే రూ.5 లక్షలు, రైతు భరోసా, కూలీలకు యేడాదికి రూ.12వేలు, వరిపంటకు రూ.500 బోనస్, యువత కోసం కింద ప్రతివిద్యార్థికి రూ.5లక్షలు, చేయూత కింద ప్రతినెలా పెన్షన్ రూ.4000, రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా కావాలంటే వేల కోట్లు అవసరం అవుతోంది. ఇవికాక మైనార్టీల సంక్షేమం కోసం రూ.4000వేల కోట్లు, బి.సి డిక్లరేషన్ ప్రకటించి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు ఇస్తామని అదనంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. భారతీయ జనతాపార్టీ హామీల పరంపరం కురిపించింది. సిపిఐ కూడా అనేక హామీలను ఇచ్చింది. ఆచితూచి ఎన్నికల ప్రణాళికలో హామీలు వాగ్దానాలను ఆపార్టీ ఇచ్చింది. అర్హులైన పేద కుటుంబాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, విద్యవైద్యంఉచితం, కేరళ తరహాలో 13రకాల నిత్యవసర వస్తువులు ఉచితంగా పంపిణీ, పేద కుటుంబాలకు సగం ధరకు గ్యాస్ సిలెండర్లు, సొంత స్థలం ఉన్నవారికి రూ.10 లక్షలు, కనీస వేతనం రూ.26వేలు ఇస్తామని సిపిఐ ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసింది. సిపిఎం సైతం రైతులకు, వ్యవసాయ కూలీలకు అసఘంటిత శ్రామికులకు, ఇళ్ల నిర్మాణం కోసం రైతులకు పరిహారం, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వంటి పలుపథకాలను అమలుచేస్తామని హామీ ఇచ్చింది. ఎన్నికల్లో విజయదుంధుభి మోగించడానికి ఆయా పార్టీలు ఎన్నికల ప్రణాళికల హామీల వర్షం కురిపించాయి. కాని కింది వర్గాలను ఎలా ఆదుకుంటారు. సామాజిక సమన్యాయం ఎలా కల్పిస్తామన్న అంశాలతో భరోసా ఇవ్వలేకపోయాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్నిట్లో వెనుకబడి బతుకుబండి లాగుతున్న సామాజిక వర్గాల ఆర్థికఅభ్యున్నతి సంక్షేమం కోసం ఏంచేస్తారో ఆయా పార్టీలు స్పష్టంగా ప్రకటించలేకపోయాయి. ఎస్సీ జాబితాలోని 50 సామాజిక వర్గాలు, బిసి జాబితాలోని 106 సామాజిక వర్గాలు, ఎస్టీ జాబితాలోని 30సామాజిక వర్గాల సంక్షేమంకోసం, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేకహామీలు ఆయా రాజకీయ పార్టీలు ఇవ్వలేదని కొన్నివర్గాలు బాహాటంగా వ్యక్తంచేస్తున్నాయి. అసంఘటిత శ్రామిక వర్గం, శ్రామిక మహిళలు, గుత్తికోయలు, కోయాలు, గొండులు, ఆదివాసీలు, రెల్లిబెండ్ల, బ్యాగరకీ, కాటికాపరులు, చిందులు, వంటి సామాజిక వర్గాల ఊసేలేదని ఆయా పార్టీలపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిరుద్యోగులకు చేయూత ఉద్యోగాలు, ఉపాధికల్పన ఎప్పటిలాగే ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారు అన్న అంశాలపై ఆయా పార్టీలకు స్పష్టత లోపించిందని ఓటర్లు ముఖ్యంగా యువ ఓటర్లు నిరసనగళం వినిపిస్తున్నారు. ప్రధాన రాజకీయ పార్టీలు ఇచ్చిన హామీలు, వాగ్దానాలకు ఓటర్లు ఎలా ప్రభావితం అవుతారు. ఏ పార్టీకి బాసటగా నిలుస్తారు. ఓటర్ల ఆలోచన మనోగతం ఎలా ఉంటుందో నిజంగా అంతుబట్టని ప్రశ్న. ఉదయం ఒకపార్టీ జెండా, మధ్యాహ్నం మరో పార్టీ జెండా, సాయంత్రం ఇంకొకపార్టీ జెండా మోస్తూ జై కొడుతున్న ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందో అని ఆయా రాజకీయ పార్టీలకు వెలుగునీడలా భయం వెంటాడుతుంది.

# ఆర్కిటెక్చర్ కళాశాల నూతన భవనం ప్రారంభం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు21, ప్రభాతవార్త: వర్సిటీలో నూతనంగా నిర్మించిన ఆర్చిటెక్చర్ అండ్ ప్లానింగ్ కళాశాల భవనాన్ని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఉదయం 11.గం.లకు శాస్త్రోక్తంగా జరిగిన ఈ ప్రారంభకార్యక్రమంలో వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్‌తో కలిసి విజయసాయిరెడ్డి నూతన భవనం రిబ్బన్ కట్‌చేసి నూతన గదులను



ప్రారంభించారు. భవన ప్రాంగణాన్ని పరిశీలించిన ఆయన భవన ఆర్కిటెక్చర్ కళ భవన నిర్మాణంలో కనిపిస్తుందని వీసిని అభినందించారు. ఈ భవనంలో విద్యార్థుల లక్ష్యాలు సాధించి వారి ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య స్వరూపరాణి, ఆచార్య గంగాధరరావు, ఆచార్య సిద్దయ్య, ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఆచార్య ప్రమీళారాణి, ఓఎస్డి ఆచార్య సునీత, కోఆర్డినేటర్లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు, ఇంజనీర్ కుమార్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

## గార్డెన్స్ గ్రంథాలయంలో విద్యార్థులకు బహుమతులు అందజేత

గుంటూరు విద్య,నవంబర్ 21,ప్రభాతవార్త : 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం మహిళా బాలల గ్రంథాలయం,బృందావన్ గార్డెన్స్‌లో బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా నరసం రాష్ట్ర సహాయ కార్యదర్శి వ్యాఖ్యాన సరస్వతి ఎవికె సుజాత.విశ్రాంత గ్రేడ్ 3 లైబ్రేరియన్ మురళీకృష్ణ,న్యాయవాది ఎం.మృత్యుంజయరావు,సచివాలయం సెక్రటరీ శివారెడ్డి,మైనింగ్ డిపార్ట్‌మెంట్ మేనేజర్ డి.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో శివారెడ్డి ఎంసిపిఎస్-16 స్కూల్ టీచర్ షేక్ జిలాని,పిఎంసి స్కూల్ మాస్టర్ గురవారెడ్డి,ఎస్‌కెఎన్‌ఎపి స్కూల్ మాస్టర్ సరిత,పిహెచ్ఎస్ టీచర్



స్వాతి పాల్గొన్నారు.కార్యక్రమంలో వివిధ స్కూల్ స నుండి 80మంది విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమం గ్రంధాలయ అధికారులు శకుంతల,పి.సత్యశిరీష ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో గ్రంధాలయ అధికారులు,సిబ్బంది గ్రంధాలయ వారోత్సవాలకు సహాయ సహకారాలు అందజేసిన పెద్దలకు ముఖ్యఅతిధులందరికీ ధన్యవాదాలు తెలిపి కార్య క్రమాన్ని ముగించారు.

## శేషన్ లాంటి ప్రధాన ఎన్నికల కమీషనర్లుంటేనే సక్రమంగా ఎన్నికలు

గుంటూరు కల్చరల్,నవంబర్ 21,ప్రభాతవార్త : ప్రజాస్వామ్య మనుగడకు ప్రాణమైన ఎన్నికలు నిర్వహించడంలో ప్రధానపాత్ర వహించాల్సిన ఎన్నికల కమీషన్ ఉన్నట్లా లేనట్లా అన్నట్లు ప్రస్తుత పరిస్థితి ఉందని టి.ఎన్.శేషన్ లాంటి ప్రధాన ఎన్నికల కమీషనర్లుంటేనే ఎన్నికలు సక్రమంగా జరుగుతాయని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.అవగాహన సంస్థ కార్యాలయంలో జరుగుతున్న ఎన్నికలు-ఎన్నికల కమీషన్ పనితీరు అంశంపై చర్చ జరిగింది.చర్చలో ప్రముఖ యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ ప్రారంభిస్తూ




ఎన్నికల నిర్వహణలో అత్యంత కీలకపాత్ర వహించి ప్రజాస్వామ్యాని న్ని కాపాడాల్సిన గురుతర బాధ్యత రూపొందించడం నుండి ఎన్నికల నిర్వహణ వరకు ఎన్నికల కమీషన్‌దే బాధ్యత అన్నారు.ప్రధానోపాధ్యాయులు టి.నారపరెడ్డి మాట్లాడుతూ ఒక్కొక్క నియోజకవర్గంలో వందలాది కోట్లు గుమ్మరిస్తున్నారని,నియమావళి,నిబంధనలు ఫైళ్ళకే పరిమితమయ్యాయన్నారు.ఈ పరిస్థితుల్లో శేషన్‌లాంటి నిజాయితీ పరుడైన అధికారి ఉంటే ఇసీ స్వయంప్రతిపత్తి సమగ్రత నిలబడేదన్నారు.

## 25న పైనాపిల్ జామ్ కథలు పుస్తకావిష్కరణ సభ

### --అరసం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ

గుంటూరు కల్చరల్,నవంబర్ 21,ప్రభాతవార్త : ప్రముఖ విద్యావేత్త,రచయిత,సాహితీవేత్త డాక్టర్ విజయ్ కోగంటి కలం నుంచి జాలువారిన మరో ఆణిముత్యం "పైనాపిల్ జామ్" కథలు పుస్తకాన్ని స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఈనెల 25వ తేది సాయంత్రం ఆవిష్కరిస్తున్నట్లు అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ తెలిపారు.అవగాహన సామాజిక సాంస్కృతిక సంస్థ,అభ్యుదయ రచయితల సంఘం సంయుక్తాధ్వర్య ంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పుస్తకాన్ని ఆవిష్కరించి ఆతిధ్య ప్రసంగం చేస్తారన్నారు.ప్రముఖ సాహితీవేత్త కాత్రగడ్డ దయానంద్ పుస్తక సమీక్ష చేస్తారని,రావెల సాంబశివరావు,పెనుమాక నాగేశ్వరరావు లు పుస్తకంలో నాకు నచ్చిన కథలపై విశ్లేషిస్తారని చెప్పారు.నగరంలోని కథా రచయితలు,సాహితీవేత్తలు,సాహిత్యాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా "అరసం" లక్ష్మీనారాయణ తెలిపారు.

## సిజిహెచ్‌ఎస్ పరిధిలోనికి మంగళగిరి ఎయిమ్స్

### --ఉత్తర్వులు జారీ చేసిన హైదరాబాద్ ఏడి కార్యాలయం

గుంటూరు విద్య,నవంబర్ 21,ప్రభాతవార్త : మ ంగళగిరిలోని ఎయిమ్స్‌ని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకంలోనికి తీసుకొస్తూ హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయం సోమవారం ఉత్తర్వులు జారీచేసిందని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ఎక్సైజ్ ఫెన్షనర్స్ అసోసియేషన్ ప్రకటించారు.ఈ మేరకు ఎయిమ్స్ సిజిహెచ్‌ఎస్ మధ్య ఒప్పందం కూడా జరిగిందని ఎక్సైజ్ పెన్షనర్స్ సంఘం నేతలు టి.వివేకానంద,గద్దె తిలక్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇన్‌స్పెక్షన్ నిమిత్తం ఇటీవల



గుంటూరు వచ్చిన సిజిహెచ్‌ఎస్ అడిషనల్ డైరెక్టర్ జి.లక్ష్మణకు తన సంఘం చేసిన విజ్ఞప్తిని పరిగణనలోనికి తీసుకొని మంగళగిరి ఎయిమ్స్‌ను సిజిహెచ్‌ఎస్ ఎంపానల్డ్ హస్పటల్‌గా ప్రకటించడం హర్షణీయమన్నారు.దీనితో సిజిహెచ్‌ఎస్ కార్డు ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్స్ కు స్వతంత్ర సమరయోధులకు మాజీ పార్లమెంట్ సభ్యులకు సిజిహెచ్‌ఎస్ ఉద్యోగులకు లబ్ధిచేకూరనుందని తెలిపారు.కార్డున్న ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతానికి చెందిన వారైనా ఎయిమ్స్ సేవలను వినియోగించుకోవచ్చన్నారు.వర్కింగ్ ఎంప్లాయిస్‌కు రీయింబర్ స్మెంట్ కోసం పెన్షనర్స్‌కు ఉచిత సేవలు ఎయిమ్స్‌లో లభిస్తాయని తెలిపారు.ఆం ధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా సిజిహెచ్‌ఎస్ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయం అవసరమని ఆ కార్యాలయాన్ని విశాఖపట్నం కాకుండా విజయవాడ,మంగళగిరి ప్రాంతాల్లో నెలకొల్పాలని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి లేఖ రాయనున్నట్లు గద్దె తిలక్ తెలిపారు.

# అమరావతి వార్త

## నాయకత్వ లక్షణాలతో పాలకులుగా ఎదగాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు21, ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకుని పాలకులుగా ఎదగాలని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. మంగళవారం వర్సిటీలో ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ కళాశాల నూతన భవనం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చేందుకు ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ కోర్సులకు ఉజ్వల భవిత ఉందన్నారు. ఈ దిశగా యూనివర్సిటీలో టెక్నాలజీ ఎక్స్‌లెన్స్




సెంటర్‌ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు. డిజిటల్ యుగంలో ఆర్కిటెక్చర్, టెక్నాలజీ రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని, నూతన ఆవిష్కరణకు అద్భుత అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు మౌలిక సదుపాయాలు, నూతన కరికులం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం కేంద్రం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం మన విద్యార్థులను ప్రపంచ సవాళ్ళను అధిగమించేవారిగా ఎదగాలన్నారు. దేశం ఆర్థికంగా ఎదుగుతుందని ప్రస్తుతం ఉన్న 5వ స్థానం నుంచి 3వ స్థానానికి ఎగబాకనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం 1.25లక్షల ఉద్యోగాలు ఇచ్చారని, ప్రభుత్వ, ప్రయివేట్ రంగంలో సుమారు 6.10లక్షల ఉద్యోగాలిచ్చినట్లు వివరించారు. వర్సిటీలో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

**రూ.50లక్షల చెక్కు అందజేత**

వర్సిటీకి విజయసాయి రెడ్డి ప్రకటించిన రూ.50లక్షల చెక్కును మంగళవారం వీసి రాజశేఖర్‌కు అందజేశారు. వర్సిటీలో ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ -మిషన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, టెక్నాలజీ ఎక్స్‌లెన్స్ సెంటర్‌కు ఈ నిధులను గతంలో ప్రకటించిన ఆయన మంగళవారం అందజేశారు. కేరళలోని త్రివేంద్రంలో ఉన్న మాదిరిగా విభిన్న ప్రతిభావంతుల సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీని ఏర్పాటుకు నిధులను సమకూర్చే బాధ్యతలను తీసుకుంటానని హామీ ఇచ్చారు. వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో వర్సిటీ దినదినాభివృద్ధి చెందుతుందన్నారు. 2019 నుంచి అన్ని రంగాలలో వర్సిటీని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ముఖ్యంగా నూతన కోర్సులను ఏర్పాటుచేసి విద్యా అవకాశాలను విస్తృతం చేస్తున్నట్లు వివరించారు. త్వరలో నాక్ రిఅక్రిడిడేషన్‌కు వెళ్తున్నామని, ఆంధ్రా యూనివర్సిటీ మాదిరిగానే ఏఎన్‌యు కూడా నాక్ గ్రేడు ఏ డబుల్ ప్లస్ సాధించనుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ఎస్.రమేష్, రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సి.హెచ్.స్వరూపరాణి, ఆచార్య గంగాధరరావు, ఆచార్య సిద్దయ్య, ఆచార్య శ్రీనివాసరెడ్డి, ఆచార్య ప్రమీళారాణి, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యార్డుకు 36వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,నవంబర్ 21, ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 36,117 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 36,667 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 10,812 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.8,000నుంచి 23,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.9,000వరకు, 273 నంబర్ రకం రూ.11,000 నుంచి రూ.19,000 వరకు, 341 నంబర్ రకం రూ.8,000 నుంచి 20,000 వరకు, తేజ రకం రూ.8,000నుంచి రూ.24,000వరకు, బాడిగి రూ.9,000 నుంచి 23,000వరకు,తాలురకం రూ.6,000 నుంచి రూ.12,500 వరకు ధరపలికింది.

## తైక్వాండోలో సత్తాచాటిన 'స్టెమ్' విద్యార్థులు

గుంటూరు విద్య,నవంబర్ 21,ప్రభాతవార్త : నవంబర్ 18,19తేదీల్లో తెనాలి జెఎంజె కళాశాల్లో నిర్వహించిన 41వ సబ్ జూనియర్ 6వ క్యాడెట్ ఇంటర్ జిల్లాస్థాయి క్యోరుగి మరియు పూంసాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2023లో స్టెమ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు పొందారు.సబ్ జూనియర్ బాలికల విభాగంలో ఎస్‌కె సన,సిల్వర్ కాడిట్ బాలికల విభాగంలో సిహెచ్ తనీష,ఎం.అక్షర బ్రాంజ్ పతకాలు సాధించగా కాడిట్ బాలుర విభాగంలో శశినిఖిల్,షేక్




అబ్దుల్ లుక్మన్ బ్రాంజ్ పతకాలు సాధించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఫాదర్ రెవ.భరత్‌రెడ్డి పాఠశాల ప్రార్ధనా కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు విద్య,క్రమశిక్షణ,క్రీడలతోపాటు ఆత్మరక్షణకు సంబంధించిన కరాటే,తైకా ్వండో నేర్చుకుని పోటీల్లో పాల్గొని బహుమతులను సాధించడం ఎంతో అవసరమని తెలిపి విద్యార్థులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జయశీలి,ఉప ప్రధానోపాధ్యాయులు రమాదేవి,మోనికా పాల్గొని విజేతలను అభినందించారు.

## 'గ్రామాల్లో ఫ్లెక్సీల ఏర్పాటుకు పంచాయతీల అనుమతి తప్పనిసరి చేయాలి'

ఎ కొండూరు, నవంబరు 21, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇటీవల తిరువూరులో అన్న క్యాంటిన్ ప్రారంభం సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొందరు చించివేయడంతో మండలంలో పోలీసు అధికారులకు ముచ్చెమటలు పట్టించింది. ఈ ఫ్లెక్సీల ఏర్పాటు సమయంలో ఆయా పార్టీల నాయకులు గ్రామ పంచాయతీల అనుమతి తీసుకొని ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా పార్టీల నాయకులు అనుమతి లేకుండా ఏర్పాటు చేసే ఫ్లెక్సీల వల్ల గ్రామాల్లో కొందరు ఆకతాయిలు రాత్రిపూట చేస్తున్న దుశ్చర్యలకు గ్రామాల్లో ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఫ్లెక్సీల ఏర్పాటు వల్ల ఆకతాయిల చేష్టల వల్ల ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో అశాంతి అలజడులకు కారణమవడం పోలీస్ శాఖకు సవాల్‌గా ఈ ఫ్లెక్సీలాకతాయిల చేష్టలు మారుతుండడంతో ఆ శాఖకు తలనొప్పిగా మారుతుంది. అందువల్ల గ్రామాల్లో ఆయా పార్టీల నాయకులు ఏర్పాటు చేసే ఫ్లెక్సీలకు గ్రామ పంచాయతీ అధికారుల అనుమతి పొందిన తర్వాతే ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, తద్వారా గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉండదని పలువురు సీనియర్ సిటీజన్లు పేర్కొంటున్నారు.

## సెక్రెడ్‌హార్ట్ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక



దుర్గి, నవంబర్ 21, ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి పోటీలకు దుర్గి సెక్రెడ్‌హార్ట్ విద్యార్థిని ఎంపికైంది. ఈ నెల 18,19,20 తేదీలలో గుంటూరు జిల్లా వెనిగల గ్రామంలో యస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ పోటీలలో దుర్గి సెక్రెడ్‌హార్ట్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థిని బి.హర్షిత ద్వితీయ స్థానాన్ని సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. తమ పాఠశాలను రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చిన హర్షితను, పిఈటి బాలకృష్ణను పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ టి.జాన్, ప్రిన్సిపాల్ సిస్టర్ శశి, బ్రదర్ వింటమ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## హరిహర పుత్ర అయ్యప్పకు వెండి కిరీటం బహూకరణ



కారంపూడి, నవంబరు 21 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని అంకాళమ్మ గుడిలో ఉన్న నగరేశ్వర స్వామి దేవాలయంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామికి వెండి కిరీటాన్ని పట్టణానికి చెందిన చలువాది మాధవరావు స్వామి మంగళవారం బహూకరించారు. వేదమంత్రాలతో, ఆశీర్వచనాలతో గురుస్వాములు స్వామికి అలంకరణ చేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ, గురుస్వామి, ఆర్‌కే స్వామి, వలివేటి వాసు, పలువురు స్వాములు పాల్గొన్నారు.

## అభివృద్ధి చూసే వైకాపాలో చేరికలు:పిఆర్కే

కారంపూడి, నవంబరు 21 ప్రభాతవార్త: అభివృద్ధి చూసే వైసీపీలోకి చేరికలు పెరుగుతున్నాయని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలో చేరారు. పంగులూరి అంజయ్య,



రామయ్య, శ్రీను, చిరుమామిళ్ల శివరామకృష్ణ, షేక్ అల్లి సాహెబ్, బంకా మరియదాసు, గడిమి నాగేశ్వరరావు, శియ్య, గంటా వీరయ్య తదితరులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా వైసీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి చేస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో కూడా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తూ ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలన్నదే తమ ఉద్దేశమని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంగులూరి రామకిష్టయ్య, చిరుమామిళ్ల బుచ్చయ్య, అమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'వైకాపాతోనే ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు'

మాచర్ల, నవంబర్ 21 ప్రభాతవార్తః వైసీపీతోనే రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని వైసీపీ నేత బూడిద శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని చింతలతండాలో మంగళవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పలు పథకాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న లబ్ధి పక్కదారి పట్టకుండా నేరుగా



లబ్ధిదారులకు అందేందుకు నగదును బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. దీని ద్వారా ప్రజలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరగాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం సంక్షేమ పథకాల కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లుస్వామి, సర్పంచ్ శ్రీనునాయక్, ఎంపీటీసీ సీతనాయక్, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకం దారుల యూనియన్ చైర్మన్ బూడిద సైదులు, జగనన్న సురక్ష కన్వీనర్ వీరారెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ జయప్రకాష్‌రెడ్డి, ఆరికట్ల చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సత్తాచాటిన 'సెయింట్ ఆన్స్' విద్యార్థి

మాచర్ల, నవంబర్ 21 ప్రభాతవార్తః పట్టణంలోని సెయింట్ ఆన్స్ హైస్కూల్ విద్యార్థి భూపేంద్రకుమార్ ఈనెల 18, 19, 20 తేదీల్లో పెదకాకాని మండలం వెనిగండ్లలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీల్లో సత్తాచాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. చత్తీస్‌ఘడ్‌లో జరిగే జాతీయసాయిలో పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సిస్టర్ రాయల్ మేరి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం హైస్కూల్‌లో విద్యార్థి భూపేంద్రకుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యయామ ఉపాధ్యాయుడు కుమార్, ప్రతాప్, సంతోష్, వెంకట్, వినేష్, రత్నప్రకాష్, వరప్రసాద్, చైతన్య, మణికంఠ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## 'ఎన్‌హెచ్-30పై ఆక్రమణలను తొలగించండి సారూ'

ఎ కొండూరు, నవంబరు 21, ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం జగదల్‌పూర్ జాతీయ రహదారి-30పై ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో రహదారి విస్తరణ పనులు ఆగిపోయి సుమారు 10 సంవత్సరాల తర్వాత ఎన్‌హెచ్-30 అధికారులకు ఎట్టకేలకు గత పక్షం రోజుల క్రితం తిరిగి ఆక్రమణల తొలగింపు పర్వాన్ని చేపట్టారు. ఈ గ్రామంలో మొత్తం 27మంది నిర్వాసితులు ఉండగా అందులో 8మంది నిర్వాసితులకు అధికారులు నష్టపరిహారం చెల్లించాల్సి ఉంది. 5గురు ఇంకా అంగీకార పత్రాలు ఇవ్వలేదు. తిరిగి ఈ ఆక్రమణల పర్వం అధికారులు 10 ఏళ్ల తర్వాత తిరిగి ప్రారంభించినా పూర్తి అవడానికి మరో 10 సంవత్సరాలు పడుతుందదేమోనని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు మిగతావారికి వెంటనే నష్టపరిహారం న్యాయబద్దంగా చెల్లించి, మిగతా 5గురి వద్ద అంగీకారపత్రాలు తీసుకొని రహదారి ఆక్రమణ పూర్తి చేసి వెంటనే జాతీయ రహదారి విస్తరణకు అడ్డంగా ఉన్న ప్రమాదకర మలుపును వెంటనే తొలగించి రహదారి నిర్మాణం పూర్తి చేసి ప్రమాదాల నివారణకు, ప్రయాణం సుఖవంతంగా సకాలంలో గమ్యానికి చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఈ రహదారి విస్తరణ ఆక్రమణల తొలగింపులో మండల తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, ఎన్‌హెచ్-30 అధికారులు, పోలీస్‌స్టేషన్ ఎస్సై ఆర్ అంకారావు సిబ్బంది, విఆర్‌వోలు లక్ష్మయ్య, రవికుమార్, గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావులు రాత్రింబవళ్లు పాల్గొని తొలగింపును ప్రాంత వాతావరనంలో పూర్తిచేయడం పట్ల గ్రామ ప్రజలు అధికారుల తీరును ప్రశంసించారు.



## హేలియన్ నుంచి నూతనశ్రేణి

గుంటూరు, నవంబర్ 21, ప్రభాతవార్త : హేలియన్ సంస్థకు చెందిన ప్రముఖ డైజెస్టివ్ బ్రాండ్ ఈనో ఇపుడు అనువైన యాంటాసిడ్ చూవబుల్ బైట్స్‌ను ఈనో టాంగీలెమన్, జెస్టీ ఆరెంజ్ రెండు రుచుల్లో విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. కొత్త ఈనో చూవబుల్ బైట్స్ అనేది ఆధునిక జీవనశైలిలో బయట తినే అలవాట్లకు అనుగుణంగా రూపొందించిన ఆవిష్కరణలో సహజ పదార్ధాలను కలిగి 1000 మి.గ్రా ఖటికా చూర్ణశక్తిని కలిగి ఉండగా, ఇది ఒక నిముషంలోపు ఎసిడిటిపై పనిచేస్తుందని సంస్థ పేర్కొంది

--------

## '18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి'

చిలకలూరిపేట,నవంబర్21,ప్రభాతవార్త: 18 సంవత్సరాలు నిండిన స్త్రీ,పురుషులు ఎవరైనా ఓటు నమోదు చేసుకోవాలని ఓటరు నమోదు అధికారి జి వసంతబాబు తెలిపారు. మంగళవారం పట్టణంలోని బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించిన సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఓటు యొక్క హక్కు ప్రాముఖ్యతను సమావేశంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు, డిప్యూటి తహసిల్దార్ యన్ రవికుమార్, మోడరన్ కళాశాల ప్రిన్సిపల్, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ కె సునీత, పట్టణ ఎన్నికల సూపర్‌వైజర్లు, మోడరన్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పేదల ఆకలి తీరుస్తోన్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నా క్యాంటిన్

చిలకలూరిపేట,నవంబర్21,ప్రభాతవార్త: ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నక్యాంటిన్ సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. అన్నక్యాంటిన్ ద్వారా నిత్యం ఎంతోమంది నిరుపేదలు, యాచకులు, కార్మికులు, ఆకలి తీర్చుకుంటున్నారు. మంగళవారం అడ్డరోడ్డు సెంటర్లో ఏర్పాటుచేసిన అన్నక్యాంటిన్ ద్వారా 640 మందికి భోజన సదుపాయం కల్పించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటిన్ వద్ద టిడిపి నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, ఉదయ్‌శంకర్‌సింగ్ తదితరులు సేవలు అందించారు.

## మృతుని కుటుబానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆర్ధికసాయం



చిలకలూరిపేట,నవంబర్21,ప్రభాతవార్త: మండలంలోని మురికిపూడి గ్రామానికి చెందిన జంగ్రాజుపల్లి మోజెష్ ప్రమాదవశాత్తు మరణించాడు. కాగా విషయం తెలుసుకున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా మంగళవారం గ్రామంలోని మోజెష్ నివాసానికి వెళ్లి మోజెష్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసి, వారి కుటుంబానికి రూ10వేలు ఆర్ధిక సహాయాన్ని అందించారు. ఆదిబాబు, బుజ్జి, రమేష్, వినోద్, మహేష్, మరియు మురికిపూడి గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ సమావేశం

చిలకలూరిపేట,నవంబర్21,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమసంఘం నియోజకవర్గస్థాయి సమావేశం పట్టణంలో నిర్వహించారు. ఈ సమావేశానికి నియోజకవర్గ అధ్యక్షుడు కాకుమాను రమేష్ అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షుడు యామా మురళి, రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాసరావు పాల్గొని జిల్లా కమిటిలో భర్తీ చేయవలసిన పదవులకు ఎన్నిక నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా కూరపాటి శివశంకర్, జిల్లా కార్యదర్శిగా దన్నవరపు



వెంకట్రావులను ఎన్నుకున్నారు. అనంతరం వారికి నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు దామర్ల మనోహర్, తెప్పలి కాసులు, రూపేష్, కె ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, రజక సంఘం అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## 'జగనే ఎపికి సిఎం ఎందుకు కావాలి' కార్యక్రమం

నాదెండ్ల,నవంబర్21,ప్రభాతవార్త: నాదెండ్ల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపిపి తలతోటి రాణి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జడ్‌పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు



పాల్గొని వివిధ సంక్షేమపథకాల ద్వారా లబ్దిదారులకు డిపిటి పద్దతి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమఫలాల మొత్తం ఏ పథకం ద్వారా ఎంతమంది లబ్దిదారులకు లబ్ది చేకూరిందో తెలియచేసే డిస్‌ప్లే బోర్డును అవిష్కరించారు. అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తోట రాజారమేష్‌ను అభినందించిన కాపు జెఎసి నాయకులు



చిలకలూరిపేట,నవంబర్21,ప్రభాతవార్త: జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్‌ను మంగళవారం కాపు జెఎసి నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, తోటశ్రీనివాసరావు, ఆముదాల లీలాకిషోర్ తదితరులు సత్కరించి అభినందనలు తెలియచేశారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సులు

చిలకలూరిపేటటౌన్,నవంబర్21,ప్రభాతవార్త: ఆహార పౌరసరఫరాల శాఖ కమీషనర్ ఉత్తర్వుల మేరకు 22వతేదీనుండి డిసెంబర్ 8వ తేదీవరకు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని వినియోగదారుల క్లబ్‌లలో వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు అవగాహన సదస్సులు, వ్యాసరచన, వృకృత్వపు పోటీలు,డ్రాయింగ్‌పోటీలు నిర్వహించనున్నట్లు పల్నాడు జిల్లా వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం ఆర్గనైజింగ్ కార్యదర్శి మురికిపూడి ప్రసాద్ తెలిపారు. కావున ఈ అవకాశాన్నిఅన్ని ప్రభుత్వ పాఠశాలలు వినియోగించుకోవాలని తెలిపారు. పూర్తి వివరములకు సెల్‌నెంబర్ 9701741748ను సంప్రదించాలని ఆయన కోరారు.

## 'కులగణన విజయవంతానికి సహకరించాలి'

నరసరావుపేట టౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త : కులగణన విజయవంతం అయ్యే విధంగా జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కోరారు. నవంబర్ 27వతేదీ నుండి డిసెంబర్ 3వతేదీ వరకు కులగణన జరుగుతుందని తెలిపారు. కుల సంఘాల నాయకులు ఈ కార్యక్రమ నిర్వహణకు తమవంతు సహకారం అందించాలన్నారు. కులగణనను షిఫ్ట్ డ్యూటీలలో నిర్వహించేలా చూడాలన్నారు. జిల్లాలో ఏఏ కులాలు ఎంత మంది ఉన్నారో పక్కాగా సమాచారం, వివరాలు ఉండాలన్నారు. దీని వలన రాజకీయ, సామాజిక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. బీహార్ రాష్ట్రంలో కులగణన జరిగిందని తెలిపారు. గతంలో ప్రణాళికా సంఘం ఉండేదని ఇప్పుడు దాని స్థానంలో నీతిఅయోగ్ వచ్చిందని తెలియజేశారు. అదే విధంగా ఆయా కుల సంఘాల నాయకులు లేవనెత్తిన సందేహాలకు వారు సమాధానాలిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, డిఆర్ఓ వినాయకం, అధికారులు వరలక్ష్మి, ఓబుల్‌నాయుడు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు

వినుకొండ,నవంబర్21,ప్రభాతవార్త: అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు కార్యక్రమం మండలంలోని పెద్ద కంచర్ల గ్రామం జెడ్పి స్కూల్ నందు ఘనంగా జరిగింది. గ్రేడ్ 1 సూపర్‌వైజర్ శ్రీలత హాజరై ప్రసంగించారు. బాలలు జాతీయ సంపద వారి హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాలు నిరోధించి బాలలు సర్వతోముఖాభివృద్ధి చెందాలన్నారు. ప్రస్తుత సాంకేతిక రోజుల్లో బాలలు తప ్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో రాధిక, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



## న్యాయం చంద్రబాబు వైపే నిలిచింది : 'నాగోతు'



నకరికల్లు, నవంబర్ 21 ప్రభాతవార్త : న్యాయం చంద్రబాబు వైపే నిలిచిందని టిడిపి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. చంద్రబాబుకు ఏపి హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఏ తప్పు లేకుండానే మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర అభివృద్ధి ప్రధాత చంద్రబాబును అన్యాయంగా పోలీసులను అడ్డు పెట్టుకొని జైల్లో పెట్టడం జరిగిందన్నారు. న్యాయస్థానాలలో తమకు న్యాయం జరుగుతుందని మొదటి నుండి ఏ మాత్రం చెప్తున్నామో అదే నిజమైందని ఆయన తెలియజేశారు. రాబోయే ఎన్నికలు ఈ ప్రభుత్వానికి ఆఖరి ఎన్నికలు అని ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధ్యక్షులు నాగోతు శౌరయ్య తెలిపారు.

## సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం: ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త : నరసరావుపేటలో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్ర 25 వేల మందికి పైగా ప్రజానీకంతో సూపర్ సక్సెస్ అయ్యిందని, ఇందుకు పార్టీ శ్రేణులు చేసిన కృషిని అభినందిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీలో ఏదో




జరిగిపోతుందంటూ చేసిన ప్రచారాలు పూర్తిగా తేలిపోయాయని, నాయకులు, కార్యకర్తలు మరోసారి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపైన, పార్టీపై, వ్యక్తిగతంగా తనపై ఉన్న అభిమానాన్ని చాటిచెప్పారని తెలిపారు. అంచనాలకు మించి ప్రజలు సభను, ర్యాలీని సక్సెస్ చేశారని పేర్కొన్నారు. గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో రూ.810 కోట్లను వివిధ రూపాలలో నియోజకవర్గంలోని కుటుంబాలకు అందజేయడం జరిగిందన్నారు. దీనిలో రూ.560 కోట్లు నేరుగా వారి ఖాతాలలో జమ చేశామని, పరోక్షంగా మరో రూ.260 కోట్లు వారి ఖాతాలకు వెళ్ళాయని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నరసరావుపేటకు వస్తే ఏ విధంగా జనం వస్తారో అదే స్థాయిలో సాధికార బస్సుయాత్రకు తరలివచ్చారని తెలిపారు. తమ పార్టీలో ఉండే చిన్నచిన్న అభిప్రాయభేదాలు టీ కప్పులో తుఫాన్ వంటివని, అందరూ ఒక్కటేనని జనం అంటే జగన్...జగన్ అంటే జనం అని తెలిపారు. ఖచ్చితంగా హ్యాట్రిక్ కొట్టబోతున్నామని, బంపర్ మెజార్టీతో నరసరావుపేట నియోజకవర్గం గెలిచి తీరుతామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## లబ్దిదారులకు వాహన పత్రాలు అందజేత

నరసరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలోని మత్స్యకార సోదరులకు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు నూతన వాహన పత్రాలను అందజేశారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సబ్సిడీపై పలు వాహనాలను వారు లబ్దిదారులకు అందించారు. మత్స్యకారులు పట్ల సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గొప్ప మనస్సుతో ఉదారంగా వ్యవహరిస్తుందన్నారు. ఐదు టూ వీలర్ వాహనాలు, ఒక ఐచర్ వాహనాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు. ఒక వైపు సంక్షేమ పథకాలు, మరో వైపు ఇటువంటి సబ్సిడీపై అందించే వాహనాలతో మత్స్యకారుల కుటుంబాల్లో కొత్త వెలుగులు సిఎం వై.ఎస్.జగన్ నింపుతున్నారని తెలిపారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా



చేతులలో పేద ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలను ప్రభుత్వం నిర్ణయించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## తెదేపా పాలనతోనే బిసిల భవిష్యత్తు : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త : బిసిల భవిష్యత్తు తెలుగుదేశంతోనే బాగుంటుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం స్థానికంగా జరిగిన బిసిలకు ప్రభుత్వ అన్యాయంపై ఐక్య పోరాటం – రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వైకాపా పాలనలో బిసిలపై జరుగుతున్న దాడులు బ్రిటీష్ పాలనలో కూడా



జరగలేదన్నారు. నాలుగున్నరేళ్ళ అరాచకపాలనకు స్వస్తి పలకాలన్నారు. ప్రజా పాలనను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బిసిలకు ద్రోహం చేసి పథకాల రద్దు, నిధుల దారి మళ్ళింపు చేశారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఈ సందర్భంగా తెలియజేశారు. రౌండ్‌టేబుల్ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా బిసి నాయకులు పెద్ద ఎత్తున తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వంపై ఐక్యపోరాటమే మార్గమన్నారు. తెలుగుదేశం బిసిలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. కార్పోరేషన్‌లు ఏర్పాటు చేసినా నిధులు లేవన్నారు. ఎన్నికలు సమీపించే కొద్ది వైకాపా ప్రభుత్వం భయపడుతుందని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిసి నాయకులు నూకసాని బాలాజీ, వీరంకి గురుమూర్తి, మున్నా రాంబాబు, గుంటుపల్లి నాగేశ్వరరావు, వేల్పుల సింహాద్రియాదవ్, గోదా రమేష్, జయప్రకాష్ నారాయణ, బాదుగున్నల శ్రీను, యామా మురళి, కడియం కోటి సుబ్బారావు, ఖాశిం సైదా, ఉదయగిరి వెంకటస్వామి, సంజీవరావు, ఏడుకొండలు, వల్లెపు నాగేశ్వరరావు, జనసేన నాయకులు షేక్.అద్రూఫ్, వెంకటసుబ్బమ్మ, ఎంఐఎం నాయకులు కరిముల్లా తదితరులు పాల్గొని ప్రభుత్వంపై విమర్శలు చేశారు.

## 'ఆలయాల వద్ద మద్యం దుకాణం తొలగించాలి'

నరసరావుపేట టౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త : పవిత్ర అభియాంజనేయస్వామి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన ప్రభుత్వ మద్యం దుకాణాన్ని వెంటనే తొలగించాలని ఎంఐఎం నాయకులు మస్తాన్‌వలి తదితరులు మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలకలూరిపేటరోడ్డులోని ఆంజనేయస్వామికి దగ్గరలో ప్రభుత్వ మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేయడం తగదన్నారు. హిందూ సోదరులు నిత్యం అక్కడ పూజలు నిర్వహిస్తూ ఉంటారని తెలిపారు. అదే విధంగా కూతవేటు దూరంలో ముస్లిం కబరస్తాన్ కూడా ఉందన్నారు. నిత్యం వివాదాలుగా ఉండే ఎస్ఆర్‌కెటి కాలనీ కూడా అక్కడే ఉందన్నారు. వెంటనే మద్యం దుకాణాన్ని తొలగించాలని ఈ సందర్భంగా ఎంఐఎం నాయకులు మస్తాన్‌వలి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## క్షతగాత్రులకు మాజీమంత్రి 'కన్నా' పరామర్శ



సత్తెనపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త : గుంటూరు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న వారిని మంగళవారం మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు. సత్తెనపల్లి మండలం కట్టమూరు గ్రామానికి చెందిన మాగంటి ఆంజనేయులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆయన గుంటూరులో చికిత్స పొందుతుండగా కన్నా లక్ష్మీనారాయణకు సమాచారం అందడంతో వారిని పరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. అదే విధంగా రాజుపాలెం మండలం కోటనెమలిపురి గ్రామానికి ముప్పూరి మల్లయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా జనరల్ హాస్పటల్‌లో ఆయనను కన్నా పరామర్శించారు. కన్నా వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు



సత్తెనపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త : సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, న్యాయమూర్తి డి.నాగ వెంకటలక్ష్మి ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సు మంగళవారం నిర్వహించారు. కార్మికశాఖ, న్యాయ సేవాధికార కమిటీ సంయుక్తంగా పాల్గొని బాలల హక్కుల గురించి తెలిపారు. బాలల ఉజ్వల భవిష్యత్తు గురించి తెలియజేశారు. 5,6 వార్డుల సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం జరిగింది. న్యాయవాది బి.ఎల్.కోటేశ్వరరావు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బి.అన్నపూర్ణ, షేక్.సుభాని, ఖాజావలి, ముబారక్, శ్రీనివాసరెడ్డి, షేక్.మస్తాన్‌బి పాల్గొన్నారు.

## తహాశీల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఓల సమావేశం



సత్తెనపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త : తహాశీల్దార్ కార్యాలయ ఆవరణలో బిఎల్‌ఓల సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశంలో జీరో డోర్ నెంబర్ల క్లైమ్స్, 10 కన్నా ఎక్కువ ఓటర్లు గల డోర్ నెంబర్లపై జాగ్రత్తగా ఉండాలన్నారు. బిఎల్‌ఓ డైరీ ఇపిరేషియో జండర్ రేషియో, పెండింగ్ క్లైమ్స్, ఓటర్ల జాబితా ప్యూరిఫికేషన్ తదితర అంశాలపై మాట్లాడారు. తహాశీల్దార్ సురేష్‌తో పాటు డిప్యూటీ తహాశీల్దార్, ఎన్నికల సిబ్బంది, సూపర్‌వైజర్లు, బూత్‌స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సివి రామన్‌కు ఘన నివాళి

పెదకూరపాడు, నవంబర్ 21 ప్రభాతవార్త : సర్ సివి రామన్ వర్ధంతి సందర్భంగా జెడ్పీహైస్కూల్ పెదకూరపాడు నందు ఘన నివాళిని అర్పించారు. రామన్ ఎఫెక్ట్స్ కనుగొన్నందుకు ఆయన 1930లో నోబుల్ బహుమతి లభించిందని హెచ్‌ఎం కె.వి.రమణ తెలిపారు. భౌతికశాస్త్రంలో నోబుల్ సాధించిన



తొలి భారతీయుడు, ఆసియాఖండంలో ప్రథముడు అని తెలిపారు. రూ.300లు కూడా ఖర్చుపెట్టకుండా నోబుల్ బహుమతిని సాధించాడని తెలిపారు. కాంతివిక్షేపణంపై విశేష పరిశోధన చేశారన్నారు. వర్ణపట అధ్యయనశాస్త్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీధరరావు, నరేష్, రాధాకృష్ణ, కాత్యాయిని పాల్గొన్నారు.

## 'ఇంటింటికీ సంక్షేమం వైకాపాతోనే సాధ్యం'

పెదకూరపాడు, నవంబర్ 21 ప్రభాతవార్త : ఇంటింటికి సంక్షేమం వైకాపాతోనే సాధ్యమని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఎంపిపి బెల్లంకొండ మీరయ్య మంగళవారం మండల పరిధిలోని బలుసుపాడు గ్రామంలో పర్యటించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో నవరత్నాల పేరుతో అభివృద్ధి, సంక్షేమం ఇంటింటికి అందుతుందన్నారు. గ్రామాల వారీగా అభివృద్ధి పనులను ఈ సందర్భంగా డిస్‌ప్లే చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ షరీఫ్, బి.హనుమంతరావు, అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



పెదకూరపాడు, నవంబర్ 21 ప్రభాతవార్త : అక్రమంగా తరలివెళ్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక బుచ్చిపాలెం రహదారి మార్గంలో పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. ఎస్.ఐ. వెంకట్రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మల్లాది అమరావతి ఇసుక రీచ్ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని తెలిపారు. ఇసుక ట్రాక్టర్లను స్థానికుల సమాచారం మేరకు అదుపులోకి తీసుకున్నా ఎన్నారు. ఇసుక ట్రాక్టర్ సమాచా రాన్ని తహాశీల్దార్ దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఫోటో
3పెదకూరపాడు21జెపిజి : కార్యక్రమ దృశ్యం

## 'ఆడుదాం ఆంధ్రా పోటీలను విజయవంతం చేద్దాం'

పెదకూరపాడు, నవంబర్ 21 ప్రభాతవార్త : ఆడుదాం ఆంధ్రా పోటీలు విజయవంతం చేద్దామని ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. అన్ని గ్రామ సచివాలయాలలో ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పోటీల నిర్వహణపై సమీక్ష చేశారు. డిసెంబర్ 15 నుండి 20వ తేదీ వరకు పోటీలు జరుగుతాయన్నారు. 4వ తేదీ వరకు మండల స్థాయిలో, జనవరి 5 నుండి 10 వరకు నియోజకవర్గ స్థాయిలో, జనవరి 11 నుండి 26 వరకు రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయన్నారు. ఈ నెల 27లోపు సచివాలయాల కార్యాలయాలలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కె.వి.రమణ, నాగేశ్వరరావు, నాగరాజు, శ్రీనివాసరెడ్డి, పద్మశ్రీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనుల గుర్తింపుపై సమీక్ష

నూజెండ్ల,నవంబర్21,ప్రభాతవార్త: 20124-25 ఏడాదికి గాను మండలంలో చేపట్టబోయే ఉపాధి హామీ పనులు గుర్తింపుపై మండలకేంద్రమైన నూజెండ్ల ఎంపిడివో కార్యాలయంలో సిబ్బంది, అధికారులతో సమీక్ష, సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు డైరెక్టర్ గంగవరపు జోసఫ్ కుమార్ పాల్గొ న్నారు. 100 రోజులు కుటుంబాలు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు పని కల్పిం చడం, ఆధార్, రిజెక్టెడ్ ట్రాన్సాక్షన్‌పై, హౌసింగ్ 90 రోజుల పని దినాలపై సమావేశంలో ఆయన చర్చించారు. కార్యక్రమంలో ఎంపిడివో, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆలయానికి మున్సిపల్ ఛైర్మన్ రూ. 3.50 లక్షల విరాళం

వినుకొండ,నవంబర్21,ప్రభాతవార్త: పట్టణ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కొండమీద గంగాపార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయం పునర్నిర్మాణంకు మున్సిపల్ ఛైర్మన్ షకీలా దస్తగిరి దంపతులు రూ. 3.50 లక్షలు విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దస్తగిరి దంపతులకు శాలువా, పూలమా .లలతో ఘనంగా సత్కరించి, సన్మానించారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు పెండ్యాల పుల్లారావు, ఛైర్‌పర్సన్ పులిపాటి రామారావు, వైస్ ఛైర్మన్ చందోలు మల్లికార్జునరావు, గంధం బాలిరెడ్డి, జాగర్లమూడి సుబ్బారావు, మాల్యాద్రి, దండు చెన్నయ్య, రెడ్డి నగేష్, తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గణేష్‌యూత్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

తెనాలి, నవంబర్ 21, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు రెగ్యూలర్ బెయిల్ మంజూరైన క్రమంలో గణేష్‌యూత్ ఆధ్వర్యంలో మంగళవారం జెఎంజె నిర్వహణలోని స్వదార్‌లో నిరాదారులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో పాలకులు ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రశ్నించిన ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించి వారిని ఇబ్బందులకు గురి చేయడం ఆనవాయితీగా మారుతుందని



ఈ క్రమంలోనే చంద్రబాబునాయుడు బెయిల్ మంజూరు కాకుండా అనేక అడ్డంకులు కల్పించారని అయినా న్యాయం గెలిచిందని, ఆ ఆనందాన్ని నిదారులకు దుప్పట్లు పంపిణీ చేసే సేవ ద్వారా పంచుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనగాల పిచ్చయ్య, ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, బొద్దులూరి వేణు, ఖాదర్, సలామ్, విష్ణు, సాయిగిరి, సుబ్బయ్య, స్వదార్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఎన్ కళాశాలకు అరుదైన గౌరవం
### సౌత్ ఇండియాలో ప్రథమ ర్యాంకు

తెనాలి, నవంబర్ 21, ప్రభాత వార్త : గోవా రాష్ట్రంలో ఈనెల 17నుండి 20వరకు ఆల్ ఇండియా కౌనిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఈడిము స్కిల్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో తెనాలి పట్టణంలోని ప్రకాశం రోడ్డులోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కాలేజీకి అరుదైన గుర్తింపు లభించింది. విద్యా రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విశేష ప్రతిభ కనబరచిన కళాశాలలో దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యా సంస్థల విభాగంలో 34వ ర్యాంకును, సౌత్ ఇండియా స్థాయిలో ప్రథమ ర్యాంకును ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను కళాశాల సాధించడం పట్ల మంగళవారం మీడియా



సమావేశంలో ఎస్ఎస్ఎన్ విద్యా సంస్థల ఛైర్మన్, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ హర్షం వెలిబుచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ కొలసాని రామ్‌చంద్ ఈ సెమినార్‌లో పాల్గొని అవార్డులు అందుకున్నట్లు తెలిపారు.

## ఆరోగ్య సూత్రాలు పాటించండి: డాక్టర్ పవని ప్రియాంక

తెనాలి, నవంబర్ 21, ప్రభాత వార్త : వాతావరణ పరిస్థితుల వల్ల వచ్చే సమస్యలతో అనారోగ్యం బారీన పడకుండా ఆరోగ్య సూత్రాలు పాటించడం ఎంతైనా అవసరమని హ్యాపీ హెల్త్ కేర్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకురాలు డాక్టర్ పవని ప్రియాంక అన్నారు. జెఎంజె కళాశాల నిర్వహణలో నడుస్తున్న స్వదార్ హోమ్‌లో మంగళవారం యాంటి బయోటిక్ డే సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హ్యాపీ హెల్త్‌కేర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో, నిరాదారులైన వారికి డాక్టర్ పవని ప్రియాంక వైద్య




పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి ముమ్మనేని భానుమతి మాట్లాడుతూ స్వదార్ కేంద్రంలో ఉన్న నిరాదారులకు అవసరమైన సేవల కోసం సంస్థను సంప్రదించాలన్నారు. డాక్టర్ పవని ప్రియాంక మాట్లాడుతూ హోమ్‌లో ఉన్న నిరాదారులు అనారోగ్యం బారీన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అవసరమైన సేవల కోసం తమ హాస్పటల్‌ను సందర్శించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని కాలేజీ హెచ్ఓడి లావణ్య, హ్యాపీ హాస్పటల్ సిబ్బంది సాంబయ్య, విద్యార్థులు అఖిల్, రాజునాయక్, చందన ప్రియ, కళ్యాణి, స్వదార్ నిర్వాహకులు, రెడ్‌క్రాస్ కోశాధికారి నాళం శ్రీమన్నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు అవసరం: ఆనంద్ బాబు

తెనాలి, నవంబర్ 21, ప్రభాత వార్త : మెరుగైన రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఉమ్మడి నాయకత్వంలోని పరిపాలన అవసరమని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. మంగళవారం చుండూరు మండలం ఆలపాడు గ్రామంలో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ, ప్రజావేదిక కార్యక్రమంలో నక్కా ఆనందబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఓటరు వెరిఫికేషన్ రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ విజయం దిశగా మండలంలోని క్లస్టర్ ఇన్‌చార్జి, యూనిట్ ఇన్‌చార్జి, బూత్ ఇన్‌చార్జులకు ఆనందబాబు దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు



బాధతా యుతంగా విజయ వంతం చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హౌస్ మాపింగ్, ఓటరు వెరిఫికేషన్, నిర్ధిష్టమైన సమయంలో పూర్తి చేయాలన్నారు. క్లస్టర్, బూత్, యూనిట్, యూనిట్ ఇన్‌చార్జులు బాధ్యత తీసుకుని వెంటనే పూర్తి చేయాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ప్రతి ఒక్కరి భవిష్యత్‌కు నమ్మకైమన గ్యారెంటీ బాబు ఉంటుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి మహిళలు, యువతలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. సంక్షేమ పథకాలు మహాశక్తి, యువగళం, అన్నదాన, ఇంటింటికి నీరు, పూరట్ రిచ్, బిసి రక్షణ చట్టం అంశాలను వివరించారు. ఈ సమావేశంలో చుండూరు మండల నాయకులు, ఆలపాడు గ్రామస్థాయి నాయకులు, క్లస్టర్ యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కార్యాచరణతో విస్తృత పర్యటన

తెనాలి, నవంబర్ 21, ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి కార్యచరణ అమలు నేపధ్యంలో తెనాలి నియోజకవర్గంలో మండల గ్రామాల్లో పట్టణ వార్డుల్లో ఇరుపార్టీల నాయకులు విస్తృతంగా పర్యటిస్తూ తమ అజెండా అంశాలను ప్రజల్లోకి తీసుకువెళుతూ ప్రస్తుత రాష్ట్ర పాలకులు అందిస్తున్న ప్రజావ్యతిరేక పాలన పట్ల ప్రజలను చైతన్య వంతులను చేసే క్రమంలో మంగళవారం మండలంలోని బుర్రిపాలెం గ్రామంలో నిర్వహించిన బాబు షూరిటీ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి భవిష్యత్ గ్యారెంటీ బాండ్లను అందజేశారు. మినీ మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. పేదలకు ఏ రకంగా మినీ మ్యానిఫెస్టో అంశాలు ఉపయోగపడతాయో ప్రతి అంశం గురించి వివరించారు. అదే విధంగా పట్టణంలోని 11,16,12,3,28వార్డుల్లో తెలుగుదేశం శ్రేణులు, జనసేన శ్రేణులు ఇంటింటికి వెళ్ళి ఉమ్మడి అజెండా అంశాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే దిశగా నిర్ధేశించిన కార్యచరణను బలంగా ప్రజల్లోకి తీసుకువెళుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, రమ్య, మల్లవరపు విజయ్, కావూరి చంద్రమోహన్, మహేష్‌బాబు, కామేశ్వరి, దివి అనిత, సత్యం, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 27 నుండి 'కులగణన సర్వే'

కొల్లిపర, నవంబరు 21 ప్రభాతవార్త: కులగణన సర్వే ఈ నెల 27 వ తేదీ నుంచి ప్రారంభించి వారం రోజుల్లో పూర్తి చేయాలని అసిస్టెంట్ సోషల్‌వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ అన్నారు. మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో కులగణనపై మండల స్థాయిలో వలంటీర్లకు..సచివాలయం సిబ్బందికి ఆమె సమీక్షా సమావేశం నిర్వహించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ భావితరాలకు కులగణన వలన మరింత ఉపయోగం ఉందన్నారు. వెనుకబడిన వర్గాల వారికి కులగణన వలన సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూధనరెడ్డి



మాట్లాడుతూ సమాజంలోని అన్నివర్గాలకు ఈ కులగణనతో సంక్షేమ పథకాలు అందించటానికి అవకాశముందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మీ, ఎస్ఓ మనోహర్‌రెడ్డి, ఈవోపిఆర్‌డి పూర్ణశంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## 'తూనికలు, కొలతల్లో తేడాలుంటే కఠినచర్యలు'

బాపట్ల, నవంబర్21, ప్రభాతవార్త : తూనికలు ,కొలతల్లో ఎటువంటి వ్యత్యాసాలు ఉన్నా, ముద్రలు సక్రమంగా లేకపోయినా శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నెల్లూరు డిసి ఐజాక్ తెలిపారు. పట్టణంలోని పలు దుకాణాలు, మార్కెట్‌లో పలు దుకాణాలను తూనికలు, కొలతల శాఖ అధ్వర్యంలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



బాపట్లపట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో నిర్వహించిన తనిఖీలో ముద్రలు లేని నాల్గు కాటాలను గుర్తించామన్నారు. వారికి అపరాధ రుసుము విధించామన్నారు. అనంతరం అ కాటాలకు నూతనంగా ముద్రలు వేయడం జరిగిందన్నారు. కొలతల్లో ఎటువంటి వ్యత్యాసాలు ఉన్నా, ముద్రలు సరిగా లేకపోయిన అపరాద రుసుము విదించటం జరుగుతుందన్నారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో రాన్నున రోజుల్లో విరివిరిగా, తరుచుగా తనిఖీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలలో చీరాల, బాపట్ల ఇన్స్‌పెక్టర్‌లు నాగేశ్వరరావు, రాందాస్, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## 'అధికారులు నిబద్ధతతో పనిచేయాలి'

బాపట్ల, నవంబర్21, ప్రభాతవార్త : సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితారూపొందించడంలో అధికారులు నిబద్దతతో, సంతృప్తికరంగా పనిచేయాలని ఎలక్టోరల్‌రోల్ అబ్జర్వర్ డాక్టర్ పోల భాస్కర్ తెలిపారు. స్థానిక జిల్లా కలెక్టర కార్యాలయంలో మంగళవారం సంక్షిప్త సవరణ ఓటర్లజాబితా తయారిపై ఎన్నికల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల నుంచి వచ్చే దరఖాస్తులను చట్టబద్దంగా నాణ్యతతో పరిష్కరిస్తే సమస్యలు ,పిర్యాదులు ఉండవన్నారు. అధికారులు అత్యంత భాద్యతతో పనిచేయాలన్నారు. ఎన్నికల కమీషన్ స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేసిందన్నారు. బిఎల్ఒలకు క్షేత్రస్థాయిలో అవగాహన



లేకపోవడం, ప్రజలను చైతన్య పరచకపోవడంతో దరఖాస్తులు, పిర్యాదులు వస్తున్నాయన్నారు. పదిమంది ఓటర్లకు మించి ఒకే ఇంటి నెంబర్ పై ఓట్లు ఉండకూడదన్నారు. బాపట్ల జిల్లాలో అటువంటివి 773 ఓట్లు విచారణ చేయకుండా పెడ్డింగ్‌లో ఉండటం పై ఆయన ఆరా తీసారు. ఓటర్ల జాబితా తయారిలో లోపాల సవరణకు అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఉల్లంఘన జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఓట్లు తొలగింపు దరఖాస్తులు రెండుశాతానికి మించి వస్తే ఏఈఆర్ఒలు స్వయంగా క్షేత్రస్థాయిలో విచారించాలన్నారు. సవరణ ఓటర్ల జాబితా తయారిలో రాజకీయ పార్టీల భాగస్వామ్యం కీలకమన్నారు. అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఓటర్ల జాబితాలోని పొరపాట్లు తుప్పులు, సరిస్తున్నామన్నారు. ఓటర్ల జాబితా తయారిలో లింగ నిష్పత్తి ఖచ్చితంగా ఉందన్నారు. ప్రతి పోలింగ్ బూత్ పరిదిలో బిఎల్ఒలు సమన్వయ కమిటి సమావేశాలు విధిగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా రూపొందించడం చాల ముఖ్యమన్నారు. అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు అందరూకలిసికట్టుగా పనిచేస్తేనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఓటర్ల కోరకు ప్రతిరోజూ డిఆర్ఒ అధ్వర్యంలో గ్రివెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించాలన్నారు. డిసెంబర్ 7వ తేది నుంచి తుది ఓటర్ల జాబితా తయారికి అదికారులు సమాయత్తం కావాలన్నారు. జిల్లాలోని 862కుటుంబాలలో అర్హులైన ఓటర్ల పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండినవారందరికి ఓటు లేకపోతే అధికారులే తమ విధి నిర్వహాణ వైఫల్యంగా బావించాలన్నారు. ప్రభుత్వ ప్రవేటు డీగ్రీ కళాశాలలో అర్హులైన విద్యార్థులందరికి ఓటు హాక్కు కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ పి. రంజిత్‌బాష మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ అత్యంత పారదర్శకతతో సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారికి యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. 2011 జన గణన అధారంగాబాపట్ల జిల్లాలో 15లక్షల 86వేల938 మంది ప్రజలు ఉన్నారన్నారు. 69312మంది పురుష ఓటర్లుఉండగా 6,40,482 మంది మహిళా ఓటర్లు ,ఇతరులు 88 మంది ఉన్నారన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం 12.51.489 మంది ఓటర్లు జిల్లాలో ఉన్నారన్నారు. ఓటర్ల జాబితా తయారి కొసం 4లక్షల 357 గృహాలను బిఎల్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించారన్నారు. 1510 పోలింగ్ కేంద్రాలు ఉంటే ప్రతి కేంద్రానికి ఒక బిఎల్ఒను నియమించామన్నారు. ప్రతి మంగళవారం నియోజకవర్గ, మండల స్థాయిలో ,ప్రతి బుధవారం జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. జనవరి నెల నుంచి ఇప్పటి వరకు 134502 దరఖాస్తులు రాగా, 103537 విచారణ పూర్తి చేసి అన్‌లైన్‌లో నిక్షిప్తం చేయగా 13.769 దరఖాస్తులు అన్‌లైన్‌లో పొందుపరిచాల్సి ఉందన్నారు. మిగిలిన దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయన్నారు. జిల్లా జనాభాతో ఓటర్ల లింగ నిష్పత్తి 1.047 గా ఉందన్నారు. ఓట్ల తొలగింపు కొరకు పదికి మించి 162 మది ఎనిమిది వేల దరఖాస్తులు అన్‌లైన్‌లో నమోదు చేసినట్లు గుర్తించామన్నారు. మార్టూరు మండలంలో 59మంది 3000 దరఖాస్తులు చేసినట్లు గుర్తించామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన నలుగురి పై కేసులు నమోదు చేశామన్నారు. సమగ్ర విచారణ జరుగుతుందన్నారు. ఓటర్ల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టాలని రాజకీయ పార్టీల నాయకులు కోరారు. పలు అంశాలను రోల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకువెల్లారు. జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, డిఆర్‌వో పి. వెంకటరమణ, ఆర్‌డివోలు , ఈఆర్వోలు, ఏఈఆర్ఓలు, రాజకీయ పార్టీలనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 'విరాళాలు ఇచ్చిన దాతలు తప్పక రశీదు పొందాలి'

మంగళగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త : మంగళగిరి శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి శివాలయానికి దాతలు విరాళం ఇచ్చిన యెడల తగిన రశీదు పొందాలని ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నపరెడ్డి రామకోటిరెడ్డి తెలిపారు. విరాళాలు ఇచ్చి రశీదు పొందని వారికి స్వామివారి ఆలయానికి ఎటువంటి సంబంధం ఉండదని స్పష్టంచేశారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాని ఆయన కోరారు. మంగళగిరి శివాలయంలో ఎండోమెంట్ అధికారులు, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆలయంలో సుమారు రెండున్నర కోట్ల రూపాయల వ్యయంతో వివిధ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో ఆలయ ఛైర్మన్, కొందరు పాలకమండలి సభ్యులు రశీదులు లేకుండా భక్తులు, ప్రజలు, ప్రముఖులు వద్ద, దాతల వద్ద రశీదులు ఇవ్వకుండా వేలల్లో, లక్షల్లో వసూలు చేస్తున్నారని వార్తలు వచ్చాయి. ఆలయంలో చింతామణి ఫ్లోరింగ్ నిమిత్తం ఒకదాత ఐదు లక్షల రూపాయలు ఆలయ పాలకమండలి ఛైర్మన్‌కు విరాళం అందజేశారు. ఎండోమెంట్ అధికారుల అనుమతి లేకుండా దాతల వద్ద విరాళాలు వసూలు చేయడం దేవాదాయ శాఖ చట్టం ప్రకారం చట్ట విరుద్దం, నేరమని, దాత వద్ద వసూలు చేసిన ఐదు లక్షల రూపాయలు ఆలయానికి అందజేయాలని ఆలయ కార్యనిర్వాహణాదికారి ఆలయ ఛైర్మన్‌కు లేఖ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. దీనితో ఆలయ పాలకమండలి ఛైర్మన్ దాత వద్ద వసూలుచేసిన ఐదు లక్షల రూపాయాలు ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు. అయితే ఆలయంలో వివిధ నిర్మాణాలను నిమిత్తం పట్టణంలోని ప్రముఖులు వివిధ వ్యక్తుల వద్ద దాతలవద్ధ రశీదులు లేకుండా కొందరు విరాళాలు సేకరిస్తున్నారన్న సమాచారం అందడంతో ఈవో స్పందించారు. ఇకపై శివాలయానికి సంబంధించి ఎవరైనా దాతలు విరాళాలు అందజేయదలిస్తే శివాలయానికి అందజేసి రశీదు పొందాలని ఈవో రామకోటిరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం విలేకరులకు ఇచ్చిన ప్రెస్‌నోట్‌లో ఆలయ ఈవో పేర్కొన్నారు.

## కుల గణన నూరుశాతం పూర్తి చేయాలి

పొన్నూరు, నవంబరు 21, ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాలను అత్యల్ప వర్గాలకు కూడా పూర్తిస్థాయిలో చేరవేసేందుకు నిర్వహించే కుల గణనను నూరుశాతం పూర్తి చేసే విధంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు శ్రద్ధ కనబరచాలని కుల గణన మాస్టర్ ట్రైని, చేబ్రోలు తహశీల్దార్ కోటంరాజు వెంకట గోపాలకృష్ణ ఆదేశించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం పట్టణ, మండల పరిధిలోని వాలంటీర్లకు విడివిడిగా జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ నెల 27వ తేదీ నుంచి వారం రోజుల పాటు మాత్రమే ఈ సర్వే జరుగుతుందన్నారు. సర్వే సిబ్బంది ముందుగా ఏ ప్రాంతంలో ఏ రోజు సర్వే నిర్వహిస్తున్నారో వారికి ముందుగా సమాచారం ఇవ్వాలన్నారు.



సర్వేచేసే సమయంలో గ్రామంలో లేనివారు, వేరే పనులకు ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారుంటే వారికి కూడా ఫోన్ ద్వారా తెలియజేసి డిసెంబర్ పదవ తేదీ వరకు వివరాలను సేకరించే విధంగా చూడాలన్నారు. ఈ సర్వే పూర్తిగా ప్రభుత్వ పథకాలకు అర్హులై ఉండి వారికి అందకపోతే అలాంటి వారికి కూడా అందే విధంగా చూసేందుకేనన్నారు. సర్వేపై ఎలాంటి అపోహలు వద్దని సూచించారు. సర్వే సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి కుల గణన ప్రత్యేక యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. సర్వే సిబ్బందికి ఎలాంటి ఆధారాలు చూపాల్సిన అవసరం లేదన్నారు. కుటుంబాలో ప్రతి ఒక్కరి వివరాలను నమోదు చేయడంతో పాటు వారి సంతకాలను కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వద్ద ఇప్పటికే 90శాతం సర్వేకు సంబంధించిన పూర్తి వివరాలు ఉన్నట్లు చెప్పారు. ఇకవేళ సర్వే సమయంలో ఇంట్లో ఎవరైనా లేకపోయినట్లయితే వారి బయోమెట్రిక్, ఓటిపి ఆధారంగా కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే కేవలం ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు మాత్రమేనన్నారు. ఈ సర్వే వల్ల ప్రభుత్వ పథకాలకు ఎలాంటి నష్టం వాటిల్లదన్నారు. శిక్షణా కార్యక్రమంలో ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు, ఎస్ఓ నల్లాని ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్, పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 8నుంచి నిరవధిక సమ్మె

పొన్నూరు, నవంబరు 21, ప్రభాతవార్త: దీర్ఘకాలంగా, అపరిష్కృతంగా వున్న అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి వచ్చే నెల 8వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు పిడి విజయలక్ష్మి చెప్పారు. అందుకు సంబంధించిన సమ్మె నోటీసును సిడిపిఓ ఎస్. వెంకటరమణకు



అందజేశామన్నారు. అంగన్వవాడీలో వేతనాలను పెంచాలని, గ్రాడ్యూటీ అమలు చేయాలని, తెలంగాణా రాష్ట్రం కన్నా అదనంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ. 5లక్షలకు పెంచాలని, ఆఖరి వేతనంలో 50శాతం పెన్షన్ ఇవ్వాలని పలు డిమాండ్లు చేశారు. ప్రభుత్వం తమ హామీలను ఒప్పుకొంటే సమ్మె విరమిస్తామని, లేని పక్షంలో నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షురాలు సుకన్య, కార్యదర్శి మంజుల, చేబ్రోలు నాయకురాలు రాధా, పెదకాకాని నాయకురాలు కనకవల్లి, కృష్ణకుమారి, ఎ. అనూరాధ, డి. పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ విప్లవం జగన్‌తోనే సాధ్యం

పొన్నూరు, నవంబరు 21, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంక్షేమ విప్లవం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితోనే సాధ్యమైందని ఎంపిపి భవనం పద్మలీల అన్నారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలో మంగళవారం ఏపికి జగనే ఎందకు కావాలంటే...కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి పద్మలీల మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన అన్ని హామీలను తు.చ తప్పకుండా నెరవేర్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. జడ్పీటీసి కర్లపూడి రమేష్ మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ప్రజల బాధలను, సమస్యలను నేరుగా స్వయంగా తెలుసుకొన్న జగన్ వారి అభ్యున్నతికి నవరత్నాలను తెచ్చారన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా జగన్ పనిచేస్తున్నారన్నారు. గత పాలకులు ఎన్నికలప్పుడు మాత్రమే పేదరిక నిర్మూలన పేరు ఎత్తేవారే తప్ప, అధికారంలోకి వచ్చాక వారిని పట్టించుకోలేదన్నారు. అన్ని వర్గాలకు, అగ్రవర్ణ పేదలకు కూడా న్యాయం జరిగిందంటే అది ఒక్క జగన్ ప్రభుత్వంలోనేనన్నారు. ఎంపిడిఓ అడిగోపుల శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొన్నారని చెప్పారు. అందుకు సంబంధించిన బోర్డును నాయకులు, అధికారుల చేతుల మీదుగా ఆవిష్కరంచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు, సర్పంచి కర్రి మోషె, దాసరి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


## 'సంగం అస్థిరతకు వైకాపా కుట్ర'

పొన్నూరు, నవంబరు 21, ప్రభాతవార్త: రైతులకు మేలు చేస్తూ, రైతు ప్రయోజనాలను కాపాడుతూ లాభాల బాటలో పయనిస్తున్న సంగం డెయిరీని అస్థిరపరిచేందుకు కుట్రలో భాగంగానే ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌పై కేసు నమోదు చేశారని టిడిపి నాయకులు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఎస్సీ, బీసి యువకులే లక్ష్యంగా పోలీసులు వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. వైసిపి కుట్రలో భాగంగానే దాడిని సృష్టించి నరేంద్రకుమార్, మరో 15మందిపై అక్రమంగా కేసులు బనాయించారన్నారు. సంగం డెయిరీ పది రోజులకు ఒకసారి పాత బిల్లులన్నీ చెల్లిస్తుందన్నారు. అదేవిధంగా ప్రతి ఏడాది ఆర్జించిన లాభాలను నిష్పత్తి ప్రకారం పాల ఉత్పత్తిదారులకు బోనస్‌గా అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుట్రలను తిప్పికొడుతూ, అక్రమ కేసులను ఎదుర్కొంటూ ఛైర్మన్ నరేంద్రకుమార్ డెయిరీని అభివృద్ధి చేశారన్నారు. ప్రభుత్వం పెంచి పోసిస్తున్న అమూల్‌కు మేలు చేసేందుకే సంగం డెయిరీని అప్రదిష్టపాలు చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. వైకాపా కుట్రలో భాగంగానే ఏలూరుకు చెందిన 40మంది సంగం డెయిరీపై దాడికి యత్నించడమే కాకుండా అమాయకులపై ముందే నిర్ధేశించుకున్న పథకం ప్రకారం ఎస్సీ, బీసీ యువకులను లక్ష్యంగా చేసుకొని తమపై దాడి చేశారంటూ ఆరోపిస్తూ కేసులు నమోదు చేశారన్నారు. ఏలూరు వాసులకు వడ్లమూడి గ్రామంలోని దళిత, బీసి సమాజికవర్గానికి చెందినవారి పేర్లు ఎలా తెలిశాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కుట్ర కోణంలో భాగంగా అక్రమకేసులు పెట్టారని అనడానికి నిదర్శనమన్నారు. మొదటి రోజు ఎఫ్ఐఆర్‌లో 13మంది పేర్లు ఉంటే రెండోరోజు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను లక్ష్యంగా చేసుకొని మరో రెండు పేర్లు చేర్చడం వెనుక వైకాపా నాయకుల ప్రమేయం ఉందన్నారు. నరేంద్రకుమార్ పారిపోయారని సోషల్ మీడియాలో వస్తున్న వదంతుల్లో వాస్తవం లేదన్నారు. కేసు నమోదైన తర్వాత కూడా ఛైర్మన్ నరేంద్రకుమార్ రోడ్ల విస్తరణలో సర్వం కోల్పోయినవారికి మద్దతుగా నిరసన దీక్ష కూడా చేశారన్నారు. ఈ విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. నరేంద్రకుమార్‌ను తక్కువ చేసేందుకే సోషల్ మీడియాలో నరేంద్రకుమార్ పరారీలో ఉన్నారని పోస్టులు పెట్టారన్నారు. ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన నరేంద్రకుమార్ ఎదుర్కొంటారేకాని, పారిపోయే మనస్తత్వం కాదన్నారు. సమావేశంలో టిడిపి మండల, పట్టణాధ్యక్షులు బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, చేబ్రోలు మండల పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు పాల్గొన్నారు.

నోట్ :ఈ వార్తకు 5పిని వాడగలరు. రైటప్:5) సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరిస్తున్న మునిసిపల్ అధికారులు, నాయకులు

## అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు

పొన్నూరు, నవంబరు 21, ప్రభాతవార్త: అభివృద్ధి-సంక్షేమం వైకాపా ప్రభుత్వానికి రెండు కళ్ళని, అందుకోసమే నవరత్నాలతో పేదల జీవన ప్రమాణాలను పెంచడం జరిగిందని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని 20,22వార్డుల పరిధిలోని సచివాలయంలో మంగళవారం ఏపికి జగన్ ఎందుకు కావాలంటే....కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాడు దివంగత ముఖ్యమంత్రి ఒంటి చేత్తో అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్ళలో అందిస్తే, ఆయన తనయుడిగా సీఎం జగన్మోహనరెడ్డి మరో రెండడుగులు ముందుకేసి పేద, బడుగు, బలహీన వర్గాల్లో భరోసాను



నింపారన్నారు. రాజకీయ పరంగాను, సామాజిక పరంగాను, ఇతర అన్ని అంశాల్లో కూడా ప్రయోజనం చేసే విధంగా చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొన్న జగన్ అంబేద్కర్ మార్గాన్ని అనుసరిస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఎస్సీ, ఎస్టీ. బీసి. మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదలకు కూడా ప్రత్యేకంగా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇప్పటికే గడప గడపకు కార్యక్రమం, జగనన్న సురక్ష కార్యక్రమం, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలతో ప్రజలకు చేరువయ్యారన్నారు. అనంతరం ఆయా రెండు వార్డులో నాలుగున్నరేళ్ళలో జరిగిన అభివృద్ధికి సంబంధించిన బోర్డులను ఆవిష్కరించారు. మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్, పట్టణ పార్టీ అద్య క్షుడు ఎంఏ అహ్మద్, జెసిఎస్ కన్వీనర్ అమిరినేని సాంబశివరావు, వ్యవసాయ మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, మాజీ కౌన్సిలర్ గేరా కుమారి, పీర్‌సాహెబ్, షేక్ గౌస్ తదితరులున్నారు.


# వ్యక్తుల్ని ఉద్దేశించి కాదు.. వ్యవస్థను ఖండిస్తూ తీసిన సినిమా: అల్లు అరవింద్

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్‌రోల్స్‌లో తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోట బొమ్మాళి పిఎస్.. శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటించారు.. ఈచిత్రాన్ని గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు.. ఈనెల 24న ఈచిత్రం విడుదల కానుంది. ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా ఘనంగా నిర్వహించారు.. మీడియాను స్టేజీపై కూర్చొబెట్టి సినిమా వారు ప్రశ్నలుఅడిగారు.. ఈకార్యక్రమం అందరినీ అలరించింది.. అనంతరం మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడారు. ఈసినిమా తీయటానికి ముఖ్యఉద్దేశ్యం చెబుతూ, ఎవరూ చెప్పని ఒక చిన్న కథ చెబుదామనే అన్నారు. పోలీసులు క్రిమినల్స్‌ని, క్రిమినల్స్ వాళ్లకీ లొంగేవారిని లొంగ



దీసుకోవటం వంటిది జరుగుతుందన్నారు.. ఈ కథలో ప్రత్యేకం సింపుల్, పోలీసు చేజేస్ పోలీస్ అన్నారు. పోలీసులని పోలీసులు పట్టుకోవలనే ఒక విచిత్రమైన కథ అన్నారు. ఎవరూ హీరోలు లేరని, కథే హీరోగా వెళ్తుందన్నారు. తప్పకుండా ఈ వెరైటీని ఆదరిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. బోయపాటిగారు ఈ వేడుకకు వచ్చినందుకు ధన్యవాదాలు అని తెలిపారు. పోలీసులను రాజకీయ నాయకులు ఎలా వాడుకుంటారు? అనేది చెప్పటం కోసం కోటబొమ్మాళి అనేది తీసుకున్నా మన్నారు. ఇది ఏ రాజకీయ నాయకుడిని, పోలీసు ఆఫీసర్‌ను ఉద్దేశించి మేం తీయలేదన్నారు. అలాగే ఇండియాలో ఉన్న ఓ వ్యవస్థనుఖండిస్తూ తీసినసినిమా అన్నారు. పోలీసులను న్యాయం చేయ నీయరు అనేది చెప్పటం జరిగిందన్నారు.. ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను మాట్లాడుతూ, టీంకుఆల్ ది బెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో హీరో శ్రీకాంత్, చిత్ర నిర్మాత బన్నీవాస్, బేబి చిత్ర నిర్మాత ఎస్‌కెఎన్, ప్రముఖ దర్శకుడు సాయి రాజేష్, హీరో రాహుల్ విజయ్, హీరోయిన్ శివాని రాజశేఖర్, చిత్ర దర్శకుడు తేజ మార్ని, డైలాగ్‌రైటర్ నాగేంద్రకాశీ, సంగీత దర్శకుడు రంజిన్ రాజ్, డిఒపి జగదీష్,కొరియోగ్రాఫర్ విజయ్ తదితరులు మాట్లాడారు.

# విష్ణు మంచు బర్త్‌డే సందర్భంగా కన్నప్ప క్రేజీ అప్‌డేట్



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప... ఈచిత్రంలో ప్రతి ఇండస్ట్రీ నుంచి ఓస్టార్ పాల్పంచు కున్నారు. ప్రభాస్, మోహన్ లాల్, శివరాజ్ కుమార్ ఈ చిత్రంలో నటిస్తున్నారు. మోహన్‌బాబు కీ రోల్‌లో నటిస్తున్నారు.. టైటిల్ పాత్రలో మంచు విష్ణు కన్పించనున్నారు. ప్రస్తుతం యూనిట్ న్యూజిలాండ్‌లో షూటింగ్ చేస్తోంది.. దాదా పు 80శాతం చిత్రీకరణ పూర్త యింది.. విష్ణు బర్త్‌డే సందర్భంగా నవంబర్ 23న ఈ చిత్రం నుంచి క్రేజీ అప్‌డేట్ రానుందని మేకర్స్ తెలిపారు. శివభక్తుడైన కన్నప్ప జీవిత చరిత్ర చుట్టూ ఈచిత్రం కథ సాగుతుంది.. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్లపై ప్రతిష్టా త్మకంగా తెరకెక్కిస్తున్నారు.

# ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్‌గా 'ఉషా పరిణయం'



క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు కె.విజయ్ భాస్కర్ దర్శకత్వంలో తాజాగా మరో లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రూపొందనుంది.. ఉషా పరిణయం .. అనే బ్యూటిఫుల్ టైటిల్‌తో రూపొందనున్న ఈచిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు.. క్రాఫ్ట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై కె.విజయ్‌భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనుంది.. శ్రీకమల్, తాన్వీ ఆకాంక్ష, సూర్య నటిస్తున్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ లవ్‌ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈసినిమాకు ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందించబోతున్నారు.

# ఎమోషనల్ మూవీగా 'దళారి'

రాజీవ్ కనకాల, షకలక శంకర్, శ్రీతేజ్, ఆక్సా ఖాన్, రూపిక ప్రధాన పాత్రధారులుగా కాచిడి గోపల్‌రెడ్డి రచన, దర్శకత్వంలో ఎడవెల్లి వెంకట్‌రెడ్డి నిర్మించిన చిత్రం దళారి.. ఈచిత్రంలో అన్నదమ్ముల మధ్య మంచి ఎమోషనల్ సన్నివేశాలతోపాటు, రాజకీయ నాయకులు, దళారీలు, బినామీల మధ్యలో జరుగుతున్న కొత్త అంశాలను జోడిస్తూ సెన్సార్ పూర్తిచేసుకని అతి త్వరలో



విడుదల కానుందని మేకర్స్ తెలిపారు. కార్యక్రమంలో పొలిమేర2 ఫేమ్ సత్యం రాజేష్, రచయిత, దర్శకుడు , ప్రొడ్యూసర్ కోన వెంకట్, హీరో సునీల్ తదితరులు లిరికల్ వీడియోను విడుదల చేశారు. దర్శకుడు గోపాల్‌రెడ్డి, నిర్మాత వెంకట్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.




లేటెస్ట్ ఫొటో షూట్ నభానటేష్

# 'హాయ్ నాన్న' ట్రైలర్ రిలీజ్ డేట్



నాచురల్‌స్టార్ నాని తాజా చిత్రం హాయ్ నాన్న.. .వైర ఎంటర్‌టైన్‌మెంట్ తొలి ప్రొడక్షన్‌గా రూపొందింది.. ఈ చిత్రం ద్వారా శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పాన్ ఇండియాస్థాయిలో తెరకెక్కిన ఈసినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బేబీకియారా ఖన్నా కీలక పాత్రలోన నటించింది.. ట్రైలర్‌ను ఈనెల 24న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలియజేస్తూ ట్రైలర్ పోస్టర్‌ను విడుదల చేశారు.. లీడ్‌పెయిర్ నాని, మృణాల్ ఠాకూర్ అద్భుతమైన కెమిస్ట్రీతో ఆకట్టుకున్నారు.. టీజర్, పాటలు ప్రామిస్ చేసినట్టుగా హాయ్ నాన్న ఎమోషన్స్‌తో కూడిన రోలర్ కోస్టర్ రైడ్‌గా ఉండబోతోంది.. మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల భారీఎత్తున నిర్మించారు.. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు.. డిసెంబర్ 7న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'ఇలాంటి సినిమా మీరెపుడు చూసుండరు'

రాజా కృష్ణ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెలుగు సినిమా చరిత్రలో ఇప్పటి వరకు ఎవరూ చూయని సినిమా. ఎవరు ఇవ్వని పెర్ఫామెన్స్‌తో 'ఇలాంటి సినిమా మీరెపుడు చూసుండరు'. అనే సినిమా రూపొందుతుందని హీరో, రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్ సూపర్ రాజా పేర్కొన్నారు. ఒకే షాట్‌లో తెరకెక్కిన రెండు గంటల సినిమాలో దాదాపు 1500 డైలాగులు బ్రేక్ లేకుండా చెప్పమని



దాని కోసం హీరో సూపర్‌రాజా , వంశీ గొన ఇద్దరు కలిసి 7నెలలు విరామం లేకుండా రిహార్సల్స్ చేశామని తెలిపారు.. ఒకే షాట్‌లో ఆక్ట్ చేస్తూ అలాగే డైరెక్ట్ కూడ చేయటం చాలా కష్టమైనా ఇష్టపడి అన్ని అడ్డంకులను ఎదుర్కొని సినిమాను పూర్తిచేశామని తెలిపారు. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో ట్రైలర్ లాంచ్‌ను విడుదల చేశారు.. కార్యక్రమంలో నటి రమ్య ప్రియ, వంశీ గొన తదితరులు మాట్లాడారు.

# నా బర్త్‌డే ఇలా...



అందాల భామ నేహాశర్మ... రామ్‌చరణ్ మూవీ 'చిరుత'తో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది.. నటనలో మెప్పించింది..ఆపై హిందీ, ఇతర భాషల్లో సినిమాలుచేసింది.. ఇక సోషల్ మీడియాలో అమ్మడు షేర్ చేసే ఫొటోలు రెగ్యులర్‌గా ఈ భామను వార్తల్లో ఉంచుతున్నాయి..హాట్ ఫొటో షూట్స్ కారణంగా చాలా గుర్తింపు దక్కించుకుంది..తాజాగా తనబర్త్‌డే సందర్భంగా నా బర్త్‌డే ఇలా అంటూ చిలౌట్ అవుతున్న ఫొటోలును షేర్‌చేసి ఫ్యాన్స్‌కు, ఫాలోవర్స్‌కు కనువిందుచేసింది.ఆమె అందాల విందుతోనే ఆఫర్లు దక్కించు కుంటోందని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు.

# 'మా'-ఎపి కార్యవర్గం రద్దు: ఎన్నికలకు సమాయత్తం

మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ ప్రస్తుత కార్యవర్గాన్ని రద్దుచేసినట్టుగా సంస్థ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. గత కార్యవర్గ పదవీకాలం ముగియటంతో ఎన్నికలకు సమాయత్తం అయినట్టు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతోమాట్లాడుతూ, వివిధ రాష్ట్రాలకు చెందిన 'మా-ఎపి' సభ్యులతోనవంబర్ 26న ఆదివారం ఉదయం 10.30 కు హైదరాబాదన మియాపూర్‌లో సర్వసభ్య సమావేశం జరుగుతుందనితెలిపారు. మా-ఎపి సభ్యుల్లోని కొందరు టెక్నీషియన్లు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ఉండటం వలన ముందగస్తుగానే సమాచారం అందిస్తున్నట్టు తెలిపారు. యూనియన్‌లోని సభ్యులైన



80శాతం సాంకేతిక నిపుణులు నవంబర్ 26న షూటింగ్‌లకు వెళ్లకుండా ప్రత్యామ్నా య ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా కోరారు. సమావేశంలోప్రధాన ఎజెండా ఎన్నికల నిర్వహణ మాత్రమే అన్నారు. సభ్యుల అభిప్రాయాలు, సూచనలు పరిగణలోకి తీసుకోవటం జరుగుతుందన్నారు. తాజా మాజీ కార్యవర్గం అధ్యక్షురాలు నటి కవిత, ఉపాధ్యక్షుడు నరసింహరాజు, కార్యదర్శి అన్నపూర్ణమ్మ సేవలకు కృతజ్ఞతలు అనితెలిపారు. హైదరాబాద్‌లోని 'మా'కు ఎంతమాత్రం వ్యతిరేకం కాదని అన్నారు. మిలటరీ ప్రసాద్ తదితరులుమాట్లాడారు.

మెగా హీరో వైష్ణవ్ పంజా, యువ సంచలనం శ్రీలీల జంటగా నటించిన యాక్షన్ చిత్రం ఆదికేశవ. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. నవంబర్ 24న విడుదల కానుంది.. ఈనేపథ్యంలోమంగళవారం వైష్ణవ్ పంజా మీడియాతో మాట్లాడారు.

# కొత్తదనం మాస్ మూవీ:



**ఆదికేశవ ప్రయాణం ఎలా మొదలైంది?**

రంగ రంగ వైభవంగా చిత్రీకరణ దశలో ఉన్నపుడు నిర్మాత నాగవంశీగారు ఈ కథ వినమని చెప్పారు.. వినగానే ఎంతో నచ్చింది.. ఆ తర్వాత తకత ఇంకా ఎన్నో మెరుగులు దిద్దుకుని అద్భుతంగా వచ్చింది.

**మాస్ హీరోగా పేరు తెచ్చుకోవటం కోసం ఈసినిమా చేశారా?**

అలాంటి ఉద్దేశ్యం లేదు.. కథ నచ్చి చేశాను నాకు తెలిసిందల్లా కష్టపడి నిజాయితీగా పనిచేయటమ.. ఫలితం గురించి ఆలోచించి ఏదీ చేయను.. నా మొదటి సినిమా ఉప్పెన కూడ అలాగే చేశాను.. నాకుముందు కథ నచ్చాలి.. ఎవరైనా అడిగినా కూడ నేను హీరోని కాదు.. నటుడిని అనే చెబుతాను.. పవన్‌కల్యాణ్‌గారు కూడ నాతో నటుడు అన్పించుకుంటే విభిన్న పాత్రలు చేసే అవకాశం ఉంటుందనిచెప్పారు.

**కథలో మీకు నచ్చిన అంశం ఏంటి?**

ఇది పూర్తిస్థాయి మాస్ సినిమా.. అయినప్పటికీ కథలోకొత్తదనం ఉంటుంది.. ఇలాంటి పాయింట్ ఎవరూ టచ్ చేయలేదని అన్పించింది. ఇందులో కామెడీ, సాంగ్స్, విజువల్స్, ఫైట్స్‌అన్నీ బాగుంటాయి.. ప్రేక్షకులు సినిమా చూసి థియేటర్ల నుంచి ఆనందంగా బయటకు వస్తారు.

**యాక్షన్ సన్నివేశాలు ఎలా ఉండబోతున్నాయి?**

యాక్షన్ సన్నివేశాలు కథలో భాగంగానే ఉంటాయి. వాటిని సాధ్యమైనంత మేర సహజంగానేచిత్రీకరించాం.. ఫైట్స్ ఎక్కడా ఓవర్ ది బోర్డ్ ఉండవు. కొడితే పది మంది గాలిలో ఎగరటం అలాంటివి ఉండవు.. నా వయసుకి తగ్గట్టునేగాఫైట్లు ఉంటాయి.

**ఉప్పెన చిత్రానికి , అలాగే అల్లు అర్జున్‌కు జాతీయ అవార్డులు రావటంఎలా అన్పించింది?**

బన్నీకి అవార్డు రావటం గర్వంగా అన్పించింది.. అలాగే ఉప్పెన విషయంలో చాలా సంతోషం కలిగింది. అందరి కష్టానికి తగిన ఫలితం వచ్చింది అన్పించింది.

**కథల ఎంపికలో ఎలాటి జాగ్రత్తలు తీసుకుంటారు?**

కచ్చితంగా కథలో కొత్తదనం ఉండాలి. అలాగే పాత్రలో కొంచెం కమర్షియాలిటీ ఉండేలా చూసుకుంటాను.. ఈ తరానికి నచ్చేలా ఉండాలి.

# అందరూ ఎంజాయ్ చేసేలా 'సౌండ్‌పార్టీ'

ఫుల్ మూన్ మూవీస్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ.. వీజేసన్నీ, హ్రితక శ్రీనివాస్ జంటగా నటించారు. జయశంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవిపోలిశెట్టి , మహేంద్ర గజేంద్ర, శ్రీశ్యామ్ గజేంద్ర నిర్మాతలు.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈచిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది. ఈనెల 24న విడుదల అవుతుంది. తాజాగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడారు.. సినిమా మంచి విజయం సాధించాలని



కోరుకుంటున్నట్టు తెలిపారు. నిర్మాతల మండలి అధ్యక్షుడు కెఎల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, సన్నీ మంచి టాలెంటెడ్ నటుడు అని అన్నారు. ఈ సినిమా విజయం సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నారు.. నాచురల్ స్టార్ నాని కొరియోగ్రాఫర్ శేఖర్ , హైపర్ ఆది వీడియో బైట్స్ ద్వారా యూనిట్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు విజయ్‌కుమార్, సన్నీ, శివన్నారాయణ, హ్రితిక శ్రీనివాస్, సంజయ్ శేరి, నిర్మాత రవిపోలిశెట్టి నిర్మాత మహేంద్ర,సంగీత దర్శకుడు మోహిత్ రెహమానిక్, లిరిసిస్ట్ పూర్ణాచారి తదితరులు మాట్లాడారు.

# 'మనం సైతం' ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ

మనం సైతం. పేదలకు సాయం చేయటంలో గత పదేళ్లుగా ఎంతోమందికి సాయం చేస్తోంది.. కాదంబరి కిరణ్ నిర్వహణలోని మనంసైతం ఫౌండేషన్..ఈసందర్భంగా ఆరుగురికి ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దామోదర్ ప్రసాద్ చేతులమీదుగా చెక్కులు పంపిణీచేశారు. తమ సాయం నిరంతరంగా కొనసాగుతూనే ఉంటుందని ఫౌండేషన్ పేర్కొంది. ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో కాదంబరి కిరణ్ మాట్లాడారు. మనం సైతం ఫౌండేషన్‌నుప్రారంభించిన్పటి నుంచి నేటి వరకు అండగా ఉంటున్న కళామతల్లి ముద్దుబిడ్డలైన ప్రతిఒక్కరికీ పాదాభివందనం అని అన్నారు.




పేదలైన సినీ కార్మికులకు కోటి రూపాయలకు పైగా సహాయం చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. విజ్ఞప్తుల మేరకు సహాయం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, నిర్మాతల మండలి అధ్యక్షుడు దామోదర్ ప్రసాద్, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్,నిర్మాత రామసత్యనారాయణ, దర్శకులు చంద్రమహేష్, ప్రేమ్‌రాజ్, మహనంద్ రెడ్డి, సాంబశివరావు, బందర్‌బాబీ, మనంసైతం సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం

## హమాస్ అధిపతి హనియే



**గాజా,నవంబరు 21 :** ఉత్తర గాజాలో ఆసుపత్రులను హమాస్ తమ స్థావరాలుగా ఉపయోగించుకుంటోందని ఆరోపిస్తోన్న ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో దాడులు చేస్తోంది. ఈ సమయంలో సంధి గురించి హమాస్ అధిపతి స్పందించారు. ఇజ్రాయెల్ -హమాస్ మధ్య భీకర పోరు నేపథ్యంలో రెండింటి మధ్య సంధి కుదిర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి సంబంధించి త్వరలో ఒప్పందం కుదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, హమాస్ అధిపతి ఇస్మాయిల్ హనియే నుంచి వెలువడిన ప్రకటనలే ఇందుకు నిదర్శనం. అక్టోబర్ ఏడున ఇజ్రాయెల్‌పై ఉగ్రదాడి జరిపిన హమాస్ మిలిటెంట్లు రెండు వందల మందికి పైగా తమచెరలో బంధించారు. వారి విడుదల కోసం ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోపక్క వారిని విడిచిపెట్టేవరకూ దాడులు ఆపమంటూ గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో సంధి ప్రయత్నాలు తుదిదశకు చేరుకుంటున్నట్లు అమెరికా వెల్లడించింది. 'గతంలో కంటే దగ్గరగా ఉన్నాం' అని ఒప్పందాన్ని ఉద్దేశించి అగ్రదేశం స్పందించింది. ఈ నేపథ్యంలోనే హమాస్ అధిపతి ఇస్మాయిల్ హనియే నుంచి కూడా ఇదే తరహా స్పందన వెలువడింది.'ఇజ్రాయెల్‌తో సంధికి చేరువవుతున్నాం' అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాజావైపు నుంచి హమాస్ రెండు రాకెట్లను ప్రయోగించిందని ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. ఆ రాకెట్లను తమ రక్షణ వ్యవస్థ అడ్డుకుందని తెలిపింది. ఈక్రమంలో ఇజ్రాయెల్‌లోని పలు ప్రాంతాల్లో ఎయిర్ రైడ్ సైరన్లు వినిపించాయి.

మరోపక్క ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు.. బందీల కుటుంబాలతో మాట్లాడారు. 'బందీలను విడిపించే వరకు మేం వెనక్కితగ్గం. అది ప్రభుత్వం బాధ్యత.వారి విడుదల పవిత్రమైన, అత్యున్నత మిషన్' అని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. గాజాలో మానవతా సాయం నిమిత్తం యుద్ధంలో స్వల్ప విరామాల కోసం అంతర్జాతీయ సమాజం చేస్తోన్న ప్రయత్నాలను ఐరాసలో భారత్ స్వాగతించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా భారత్ దానిని వ్యతిరేకిస్తుందని తెలిపింది. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి, శాంతియుత పరిస్థితులు నెలకొనే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చింది. అలాగే బందీలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

**గాజా పాలనాబాధ్యతలు పాలస్తీనా అథారిటీకే!: బైడెన్ వ్యాఖ్య**

ఇన్నాళ్లూ గాజాస్ట్రిప్‌లో హమాస్ పాలన ఉండేది. కానీ.. యుద్ధం మొదలైన తర్వాతి నుంచి హమాస్ కథ కంచికి చేరడంతో, గాజా పరిస్థితి ఏమిటి? అనేది చర్చనీయాంశంగా మారింది. మొదట్లో.. ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్ని బట్టి చూస్తే, అదే ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంటుందేమోనని అంతా అనుకున్నారు. గతంలోనూ గాజాను పాలించిన చరిత్ర ఇజ్రాయెల్‌కు ఉంది కాబట్టి, ఈ యుద్ధం తర్వాత అది తిరిగి ఆ ప్రాంతాన్ని పాలించినా ఆశ్చర్యపోనక్కరలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే.. తమకు గాజాను పాలించే ఆసక్తి ఏమాత్రంలేదని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తేల్చి చెప్పారు. మరి.. అలాంటప్పుడు గాజా పాలనా పగ్గాలు ఎవరికి దక్కుతాయి? అనే మిస్టరీగా మారింది.

తాజాగా ఈ మిస్టరీకి తెరదించుతూ.. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. వెస్ట్‌బ్యాంక్‌ను పాలిస్తున్న పాలస్తీనా అథారిటీనే అంతిమంగా గాజా పగ్గాలు చేపట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు. తాము శాంతి కోసం తపిస్తున్నామని.. గాజా, వెస్ట్‌బ్యాంక్‌ను ఒకే పాలన ఛత్రం కిందకు తీసుకురావాలని అన్నారు. అలా జరిగితే.. రెండు దేశాల మధ్య సమస్యకు పరిష్కారంపై ముందడుగు వేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. పాలస్తీనా అథారిటీని మరింత బలోపేతం చేయాలన్నారు. అయితే.. గాజా నుంచి పాలస్తీనా వాసుల్ని బలవంతంగా పంపించకూడదని సూచించారు. దురాక్రమణలు మళ్లీఉండకూదని.. పరోక్షంగా ఇజ్రాయెల్ ఆ ప్రాంతాన్ని ఆక్రమించకూడదని తెలిపారు. గాజాలో ఎలాంటిఅవాంతరాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన చెప్పుకొచ్చారు. అయితే.. బెంజిమన్ మాత్రం జోబైడెన్ వ్యాఖ్యలతో ఏకీభవించలేదు. యుద్ధం ముగించిన తర్వాత గాజాను పాలించే సామర్థ్యం పాలస్తీనా అథారిటీకి లేదని ఆయన తేల్చి చెప్పారు.

# జమిలితో అందరికీ ప్రయోజనమే

## - రామ్‌నాథ్ కోవింద్



**రాయ్‌బరేలి,నవంబరు 21 :** ఒకే దేశం-ఒకే ఎన్నికలతో ఆదా అయ్యే డబ్బును దేశంలో అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేయొచ్చని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. దాని వల్ల అందరికీ ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. జమిలి ఎన్నికలు దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశమని మాజీ రాష్ట్రపతి రామ్‌ాథ్ కోవింద్ అన్నారు. దేశానికి మేలు చేసే విధంగా అన్ని రాజకీయ పార్టీలు ఒకే ఎన్నికకు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలిలో ఓప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మీడి యాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఒకే దేశం -ఒకే ఎన్నికకు ఆయన మద్దతు తెలిపారు. ఏ పార్టీకైనా వీటితో ప్రయోజనమేనని అన్నారు. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీకి రామ్‌నాథ్‌కోవింద్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఒకే దేశం -ఒకే ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసి, దానికి నన్ను ఛైర్మన్‌గా నియమించింది. ఈ కమిటీ జమిలి ఎన్నికలు అమలు చేసేందుకు ప్రభుత్వానికి సూచనలుచేస్తుంది. దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నాం. ఏదో ఒక సమయంలో అన్ని పార్టీలు జమిలి ఎన్నికలకు మద్దతు తెలిపాయి.

ఇది దేశ ప్రయోజనాలతో ముడిపడిన అంశం. దేశ ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలు ఒకేదేశం -ఒకే ఎన్నికపై అధ్య యనానికి కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరులో కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి మాజీ రాష్ట్రపతి కోవింద్ ఛైర్మన్‌గా వ్యవరిస్తుండగా .. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, లోక్‌సభలో విపక్షనేత అధిర్ రంజన్ చౌదరి, గులాంనబీ అజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ ఛైరనమన్ ఎన్‌కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్ సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీ సభ్యులుగా ఉన్నారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించారు. జమిలి ఎన్నికలు నిర్వహించాల్సి వస్తే ఎదురయ్యే సవాళ్ళు, ఈ ఎన్నికల వల్ల ప్రయోజనాలను,ఇతర సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలించి నివేదిక ఇవ్వనుంది.

# బీహార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి, ఇద్దరికి గాయాలు

**పాట్నా, నవంబర్ 21:** బీహార్‌లో మాధేపురా డిఎం కారు ఢీకొని ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. కాగా ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన ఫుల్‌పరాస్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో నమోదయింది. డిఎం కారు మాధేపురా వైపు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సమయంలో వాహనం అదుపు తప్పింది. దీంతో రోడ్డు పక్కన పనిచేస్తున్న కూలీలను కారు ఢీకొట్టింది. వారిలో ఓ కూలీ, మహిళ, చిన్నారి అక్కడికక్కడే మృతి చెందారు. ఘటన అనంతరం డిఎం డ్రైవర్ కారు వదిలి పారిపోయాడు. దీంతో ఆగ్రహించి స్థానికులు కారును ధ్వంసంచేశారు. ప్రమాదం జరిగిన వెంటనే డిఎం సిబ్బంది బైక్‌పై పారిపోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వాహనం మొదట మహిళను ఆమెబిడ్డను ఢీకొట్టిందని, తరువాత అక్కడే పనిచేస్తున్న కార్మికులను ఢీకొట్టిందని అక్కడి వారు చెప్పారు. కూలీలు రాజస్థాన్ వాసులని, గాయపడిన వారిని చికిత్స కోసం దర్భంగా మెడికల్ కాలేజీ, ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. చనిపోయిన వారిలో 27 యేళ్ల గురియాదేవి, ఆమె 7 యేళ్లకూతురు, డిఎంసిహెచ్ కార్మికుడు రాజస్థాన్‌కు చెందిన అశోక్‌సింగ్‌గా గుర్తించారు. ప్రమాదానికి కారణమైన వారిని అరెస్ట్ చేయాలని, బాధితులకు తగిన పరిహారం ఇవ్వాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

# బ్రిక్స్ ప్లస్ సదస్సుకు ప్రధాని గైర్హాజరు..

# ఆ స్థానంలో విదేశాంగమంత్రి



**న్యూఢిల్లీ,నవంబరు 21 :** ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన బ్రిక్స్ ప్లస్ సమావేశానికి హాజరు కాకూడదని మోడీ నిర్ణయించుకున్నారు. ఇప్పటికే ఈ వివాదంలో ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌కు భారత్ మద్దతు ప్రకటించినా గాజాలో అమాయకులు మరణాన్ని కూడా వ్యతిరేకిస్తోంది. నేడు జరుగనున్న సదస్సుకు నరేంద్ర మోడీ గైర్హాజరవుతున్నారు. ఈ సదస్సులో ఇజ్రాయెల్ -హమాస్ యుద్ధంపై చర్చించనున్నారు. ప్రధాని తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ ఈ సదస్సుకు హాజరుకానున్నారు. ఈ విషయాన్ని అధికారులు ధ్రువీకరించారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం, ఇతర పనులు ఉండటంతో ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధాని మోడీ నిరాకరించారు.

ఈ కార్యక్రమంలో రష్యా, చైనా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాధినేతలు పాల్గొంటున్నారు. మరోవైపు భారత్ నుంచి ఇజ్రాయెల్-హమాస్ యుద్ధ విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది. బ్రిక్స్ ప్లస్ గ్రూపులోని దేశాలతో పోలిస్తే భారత్ ఈ వివాదంపై భిన్నంగా స్పందిస్తోంది. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ బాంబింగ్‌నుగైర్హాజరైంది. ఇక బ్రిక్స్‌లోని రష్యా, చైనా, దక్షిణాఫ్రికా దేశాలు బహిరంగంగానే ఇజ్రాయెల్‌ను తప్పుపట్టాయి. దక్షిణాఫ్రికా టెల్‌అవీవ్ నుంచి తన రాయబారిని వెనక్కి పిలిపించింది. మరోవైపు ఇజ్రాయెల్ బాంబింగ్ ఆపాలని ఐరాసా భద్రతా మండలి తీర్మానం కోసం ఒత్తిడి చేసేందుకు ఈ సమావేశం జరుగనుంది. ఇక గాజా మానవతా సాయం నిమిత్తం యుద్ధంలో స్వల్ప విరామం కోసం అంతర్జాతీ సమాజం చేస్తున్న ప్రయత్నాలు ఐరాసాలో నేడు భారత్ స్వాగతించింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా న్యూఢిల్లీ వ్యతిరేకిస్తుందని తెలిపింది. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి, శాంతియుత పరిస్థతులు నెలకొనే దిశగా కృషి చేయాలని పిలుపు నిచ్చింది. అలాగే బందీలను బేషరతుగా విడుదల చేయాలని డిమాడ్ చేసింది. ఈసంక్షోభంలో కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చేందుకు ఇజ్రాయెల్-హమాస్ మరింత దగ్గరవుతున్నాయి. ఈ విషయాన్ని అమెరికా అధికారిక వర్గాలు ధ్రువీకరించాయి. హమాస్ రాజకీయ విభాగానికి అధికారి హనియే కూడా ఈ డీల్‌కు అంత్యత దగ్గర్లో ఉన్నామని ప్రకటించారు.

# రామ మందిర ప్రారంభోత్సవం వేళ..

# అయోధ్యలో 'టెంట్ సిటీ'లు



**లక్నో,నవంబరు 21 :** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి భారీ ఎత్తున తరలివచ్చే భక్తులు వసతి సౌకర్యార్థం 'టెంట్ సిటీ'లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మిస్తోన్న రామమందిరం ప్రారంభోత్సవానికి ముహుర్తం సమీపిస్తోంది. వచ్చే ఏడాది జనవరి 22న నిర్వహించు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి ఎలాంటి తాత్కాలిక వసతి కల్పించేందుకుగానూ డేరాలతో 'టెంట్ సిటీ' లుఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్, అయోధ్య అభివృద్ధి ప్రాదికార సంస్థల ఆధ్వర్యంలో ఇక్కడి మాజా గుప్తర్ ఘాట్,బాగ్ బీజేసీ, బ్రహ్మకుండ్ తదితర చోట్ల తాత్కాలిక టెంట్లు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. 'మాజా గుప్తర్ ఘాట్ వద్ద 20 ఎకరాల్లో 25 వేలమందికి, బ్రహ్మకుండ్ వద్ద 30వేల మందికి,బాగ్ బీజేపీ వద్ద 25వేల మందికి వసతి కల్పిస్తాం. కార్ సేవక్ పురం, మణిరాం దాస్ కంటోన్మెంట్ తదితర చోట్ల కూడా ఇటువంటి వసతి ఏర్పాటు చేస్తాం అని వివరించారు. శీతాకాలంలో ఈ వేడుక నిర్వహిస్తు నేపథ్యంలో ..చలి బారి నుండి భక్తులకు ఉపశమనం కల్పించే విధంగా ఈ టెంట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. పరుపులు, దుప్పట్లు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయన్నారు. ఆహార నిల్వల ఏర్పాట్లు, వైద్య శిబిరాల వంటివి ఉంటాయని చెప్పారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాలకు అనుగుణంగా ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. రామమందిర ప్రారంభోత్సవానికి సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీకి ఇప్పటికే ఆహ్వానం అందిన విషయం తెలిసిందే.

# అయోధ్యలో పూజారి పదవికి దరఖాస్తులు

## 20 పోస్టులకు 3 వేల అప్లికేషన్లు

**లక్నో, నవంబరు 21:** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరంలో అర్చకుల పోస్టులకు భారీగా దరఖాస్తులు వెల్లువెత్తాయి. 20 పోస్టులకు దాదాపు 3 వేల దరఖాస్తులు వచ్చాయని రామమందిర తీర్థ క్షేత్ర ట్రస్టు వెల్లడించింది. వీరిలో 200 మందిని మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసి ఇంటర్వ్యూలు నిర్వహించి అంతిమంగా 20 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేస్తామని ట్రస్టు ప్రతినిధులు వెల్లడించారు. ఈ పోస్టులకు మెరిట్ ఆధారంగా ఎంపిక చేసిన 200 మందికి అయోధ్యలోని విహెచ్‌పి ప్రధాన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులను పూజారులుగా నియమిస్తారు. అలాగే వీరికి ఆరునెలల శిక్షణ అనంతరం వివిధ పోస్టుల్లో నియమిస్తారు. అయితే ఈ పోస్టులకు ఎంపిక కాని అభ్యర్థులకు సైతం ట్రైనింగ్ ఇచ్చిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వనున్నట్లు ట్రస్టు కోశాధికారి గోవింద్ దేవ్ గిరి తెలిపారు. భవిష్యత్తులో అర్చక పోస్టుల ఖాళీలు ఏర్పడిన వారికే ఛాన్స్ ఉంటుందని పేర్కొన్నారు.

# టెక్సాస్‌లో నైట్‌క్లబ్‌పై విరుచుకుపడిన మెరైన్స్

**టెక్సాస్, నవంబరు 21:** అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో ఉన్న ఆస్టిన్ నైట్‌క్లబ్‌లో ఘర్షణ చోటుచేసుకున్నది. మెరైన్ దళాలు, సాధారణ పౌరుల మధ్య వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత రెండు గ్రూపులు ఘర్షణకు దిగాయి. సిక్త్ స్ట్రీట్‌లో ఉన్న వూడూ రూమ్ నైట్‌క్లబ్ వద్ద ఓ మెరైన్ ఫోన్‌ను తీసి ఓ మహిళ రోడ్డుపై విసిరేసింది. దీంతో వాగ్వాదం చోటుచేసుకుంది.

ఆ సమయంలో వైట్ హుడీ దుస్తులు వేసుకున్న ఓ వ్యక్తి.. మెరైన్స్‌పై పంచ్‌లు విసిరాడు. దీంతో రెండు గ్రూపుల్లోని వ్యక్తులు ఒకరిపై ఒకరు విరుచుకుపడ్డారు. ఓ వ్యక్తిని కిందపడేసి మరీ మెరైన్స్ దాడి చేశారు. ఆ తర్వాత స్థానిక పోలీసులు వచ్చి ఆ గొడవను పరిష్కరించే ప్రయత్నం చేశారు.

# 26/11 ముంబయి పేలుళ్లకు 15యేళ్లు

## 'లష్కరే'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన ఇజ్రాయెల్



**న్యూఢిల్లీ,నవంబరు 21 :** పాక్ కేంద్రంగా పని చేస్తున్న లష్కరే తోయిబాను ఉగ్రవాద సంస్థ జాబితాలో ఇజ్రాయెల్ అధికారికంగా ప్రకటించింది. ముంబయి పేలుళ్లకు 15 యేళ్ల పూర్తికావొస్తున్న వేళ.. ఇజ్రయెల్ ఈ నిర్ణయం తీసుకుంది. భారత వాణిజ్య రాజధాని ముంబయిలో భీకర ఉగ్రదాడి జరిగి 15యేళ్లు కావస్తోంది. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రభుత్వ కీలకనిర్ణయం తీసుకుంది. ఈ మారణహోమానికి కారణమైన 'లష్కరే తోయిబా'ను ఉగ్ర సంస్థగా అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు భారత్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. లష్కరే తోయిబాను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చుతున్నాం. దీనికోసం భారత ప్రభుత్వం నుంచి ఎలాంటి అభ్యర్థన రాకపోయినప్పటికీ ..ఇజ్రాయెల్ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం అవసరమైన అధికారిక ప్రక్రియను పూర్తిచేశాం. లష్కరే తోయిబా ఓ భయానక ఉగ్రసంస్థ. భారత పౌరులతోపాటు వందలాది మందిని పొట్టన బెట్టుకుంది. 2008 నవంబర్ 26 ఈ ఉగ్రసంస్థ చేపట్టిన క్రూరమైన దాడి తాలుకూ భయాలు ఇంకా మన గుండెలోలన ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. అని ఇజ్రాయెల్‌ఎంబసీ తమ ప్రకటనలో పేర్కొంది. తమ దేశంలో నరమేధానికి పాల్పడిన హమాస్‌ను అంతమొందించేందుకు గాజాలో ఇజ్రాయెల్ భీకర పోరు సాగిస్తున్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో హమాస్‌ను ఉగ్ర సంస్థగా ప్రకటించాలని ఇటీవల ఇజ్రాయెల్ రాయబారి భారత్‌నుకోరారు. ఆ తర్వాత కొన్నాళ్లకే .. లష్కరే తోయిబాను ఉగ్రసంస్థగా ప్రకటిస్తూ ఇజ్రాయెల్ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్తాన్ కేంద్రంగా పని చేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు.. నవంబర్ 26, 2008 సాయంత్రం కొబా సముద్రతీరం నుంచి ముంబయిలోకి చొరబడ్డారు. ఆ తర్వాత బృందాలుగా విడిపోయి ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్ రైల్వేస్టేషన్, తాజ్ హోటల్, నారిమన్ లైట్‌హౌస్.. ఇలా వరుసగా 12చోట్ల ఏకధాటిగా బాంబుల మోత మోగించారు. దాదాపు 60గంటలపాఉట సాగిన మారణ హోమంలో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో18 మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. మృతుల్లో భారతీయులతోపాటు 14 దేశాలకు చెందిన పౌరులు ఉన్నారు. ఇందులో నలుగురు ఇజ్రాయెల్ దేశస్థులున్నారు.

# చరిత్ర పుస్తకాల్లో రామాయణ, భారత పాఠాలు

## ఎన్‌సిఇఆర్‌టి కీలక సిఫార్సులు

**లక్నో,నవంబరు 21 :** సాంఘిక శాస్త్రంలోని చరిత్ర అంశాన్ని నాలుగు భాగాలుగా విభజించాలని ఎన్‌సిఇఆర్‌టి సిఫార్సులు చేసినట్లు తెలుస్తోంది. ఇందులో క్లాసిక్ పీరియడ్ కింద రామాయణ, మహాభారతాలను బోధించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. పాఠశాల పాఠ్యపుస్తకాల్లో మార్పులు చేర్పుల విషయంలో నేషనల్ కౌన్సిల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ కమిటీ కీలక సిఫార్సు చేసింది. చరిత్ర పుస్తకాల్లో రామాయణం మహాభారతం వంటి ఇతిహాసాలను పాఠ్యాంశాలుగా చేర్చాలని ఈ కమిటీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఇతిహాసాలను పాఠ్యాంశాలుగా ఈ కమిటీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు తరగతి గదుల్లోని గోడలపై రాజ్యాంగ పీఠికను స్థానిక భాషల్లో రాయాలని ఎన్‌సీ ఈ ఆర్‌టీ కమిటీ సూచించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. సాంఘికశాస్త్రానికి సంబంధించి ఎన్‌సిఇఆర్‌టి ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ.. ఈ సబ్జెక్టులోని పాఠ్యాంశాల్లో పలు మార్పులను ప్రతిపాదించినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. 'ప్రస్తుతం సాంఘిక శాస్త్రంలో ఉన్న చరిత్రను ప్రాచీన,మధ్య ఆధునిక యుగాలు'గా విభజించారు. అయితే, మన చరిత్రను నాలుగు భాగాలుగా విభజించాలని ప్యానెల్ సిఫార్సు చేసింది. క్లాసిక్ పీరియడ్‌లో రామాయణం, మహాభారతం..ఇలా నాలుగు భాగాలుగా వర్గీకరించి చరిత్రను బోధించాలి. క్లాసిక్ పీరియడ్‌లో రామాయణం, మహాభారతం వంటి ఇతిహసాలు,పురాణాలు చేర్చాలి. రాముడంటే ఎవరు? ఆయన ఉద్దేశాలు ఏంటి? అనేది విద్యార్థులు తెలుసుకోవాలి. ఇతిహాసాలు గురించి విద్యార్థులు కొంతవరకైన తెలుసుకోగలగాలి' అని ఈ కమిటీ ఛైర్మన్ సీఐ ఐజాక్ వెల్లడించారు.చరిత్ర పుస్తకాల్లో భారతీయు రాజుల పాలనకు మరింత ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలని ఈ కమిటీ సిఫార్సు చేసింది. సుభాష్ చంద్రబోస్‌వంటి స్వాతంత్ర్య సమరయోధుల గురించి పాఠాల్లో చేర్చాలని పేర్కొంది.

# సింగపూర్‌లో దోషిగా తేలిన భారతీయ జైలు వార్డెన్

**సింగపూర్, నవంబరు 21:** సింగపూర్‌లో ఉన్న భారతీయ సంతతికి చెందిన జైలు వార్డెన్ ఓ కేసులో దోషిగా తేలారు. ఖైదీని మరో జైలుకు తరలించేందుకు అతను ఓ ఖైదీ నుంచి రూ. 83 లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో 56 యేళ్ల కోబి కృష్ణ అయ్యావూ అనే వ్యక్తిపై విచారణ చేపట్టారు. జైలు వ్యవస్థకు చెందిన సిస్టమ్‌కు యాక్టివేట్ చేసేందుకు అతడు తన తోటి ఉద్యోగుల్ని రెచ్చగొట్టినట్లు తేలింది. జనవరిలో దోషి కృష్ణకు చెందిన తుది తీర్పును జడ్జి వెలువరించనున్నారు. కోబిపై మొత్తం పది నేరాభియోగాలు నమోదు అయ్యాయి. ఖైదీ చాంగ్ కెంగ్ చయ్ నుంచి అతను లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 2015 సెప్టెంబరు నుంచి 2016 మార్చి వరకు అతను లంచం తీసుకున్నాడు. కారు లోను ఇన్‌స్టాల్‌మెంట్, ఇంటి నిర్మాణం, బర్త్‌డే సెలబ్రేషన్స్ కోసం అతను ఆ లంచాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. చాంగ్ అనే ఖైదీకి 2005లో 20 యేళ్ల జైలుశిక్ష పడింది. గర్ల్‌ఫ్రెండ్ కుమారుడిని వేధించిన కేసులో అతను శిక్ష అనుభవిస్తున్నాడు.



# దేశం దాటి వచ్చినా.. ఉలికిపాటే!

## ఉక్రెయిన్ శరణార్థుల ఆవేదన

**జెరూసలెం,నవంబరు 21 :** ఉక్రేయిన్‌పై రష్యా దండయాత్ర నేపథ్యంలో వేల మంది ఇజ్రాయెల్‌కు తరలి వెళ్లారు. కాగా ప్రస్తుతం అక్కడ కూడా యుద్ధం కొనసాగుతుండటంతో మరోసారి బాంబుల మోత నడుమే జీవనం సాగిస్తున్నారు.ఉక్రేయిన్‌పై రష్యా చేసిన దండయాత్ర లక్షల మందిని నిరాశ్రయుల్ని చేసింది. రష్యా సేనలు-ఉక్రెయిన్ బలగాల మధ్య భీకర పోరుతో ఉక్రేయిన్‌లోని అనేక నగరాలు సర్వనాశనమయ్యాయి. బాంబుల మోతతోదద్దరిల్లిన సరిహద్దు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు .. తీవ్ర గాయాల నడుమే పొరుగు దేశాలకు తరలిపోయారు.

ఈ క్రమంలో ఉక్రెయిన్ నుంచి ఇజ్రాయెల్‌కు శరణుకోరుతూ వచ్చినవేల మందికి మరోయుద్ధం ముప్పుగా మారింది. ప్రస్తుతం ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య కాల్పుల మోత మునుపటి చేదు జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేస్తున్నాయని ఉక్రెయిన్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర మొదలుపెట్టింది.ఆ సమయంలో దాదాపు 45వేల మంది ఉక్రెయిన్ పౌరులు ఇజ్రాయెల్‌కు శరణార్థులుగా వచ్చినట్లు అక్కడి సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ పేర్కొంది. ఇలా ఇజ్రాయెల్‌కు వచ్చిన వారిలో ఎక్కువగా గాజాకు కొన్ని కి.మీ. దూరంలోనే ఉన్నఆష్కేలాన్ నగరంలో నివసిస్తున్నారు. వారు మునుపటి దాడివారిలో మరోసారి కలవరం రేపింది. అనంతరం గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న ప్రతిదాడులతో వారుంటున్న ప్రాంతమంతా దద్దరిల్లుతుండటం నిత్యకృత్యంగా మారింది.

గాజాకు అతి సమీపంలో ఉన్న ఆష్కేల్‌లాన్ నగర వాసులపై ఇజ్రాయెల్ -హాస్‌ల యుద్ధం ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఓవైపు రాకెట్లు, బాంబుల శబ్దాలు,మరోవైపు సైరన్ల మోత తీర నగరం మారుమోగుతోంది.ఇప్పటి వరకు అనేక రాకెట్లను ఐరన్ డోమ్ నిరోధిస్తున్నప్పటికీ సుమారు 80 రాకెట్లు ఆ ప్రాంతంలో పడినట్లు సమాచారం దీంతో ఆ ప్రాంతంలో ప్రజలు గుమిగూడకుండా స్థానిక అధికారులు ఆంక్షలు విధిస్తున్నారు. ఇలా సంక్షోభవేళ తమ సన్నిహితులను కలుసుకోవడం ఇబ్బందికరంగా మారిందని స్థానికులతోపాటు ఉక్రెయిన్ వాసులు వాపోతున్నారు.

# షణ్ముఖునికి షోడశాభిషేకాలు

## సందడిగా సుబ్రమణ్య స్వామి ఆలయాలు



**శ్రీకాళహస్తి, నవంబర్ 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళ హస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్ కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.



## టిడిపి పథకాలపై ప్రచారం నిబంధనలకు విరుద్ధం ఎలా అవుతుంది?: నరేంద్ర సూటి ప్రశ్న

**అమరావతి, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీపై మా పార్టీ ఇంటింటి ప్రచారంతో జగన్ అండ్ కోకు భయం పట్టుకున్నట్టు ఉందని తెదేపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర పేర్కొన్నారు.. మ్యానిఫెస్టో ద్వారా ప్రజలకు ఏంచేస్తామో చెబుతూ మేం గ్రామ గ్రామన తిరుగుతుంటే, వైకాపాకు వచ్చిన నొప్పేంటని ప్రశ్నించారు.. ఎన్నికల హామీలపై ప్రచారం నిబంధనల ఉల్లంఘనెలా అవుతుందని అన్నారు.. వైకాపాలో ఉన్న ఓటమి ఫ్రస్టేషన్ అంతా హాఫ్‌మైండ్ నాలెడ్జ్ , క్యాంపు ఆఫీస్ సీనియర్ క్లర్క్ 'సజ్జల'లో కన్పిస్తోందని నరేంద్ర వ్యాఖ్యానించారు.. రేపు మేం అధిరంలోకి రావటం ఖాయమని, నువ్వూ నీ కుమారుడు ఉద్యోగాలు ఊడి నిరుద్యోగులు అవ్వటం ఖాయం అని పేర్కొన్నారు. సజ్జల కుమారుడికి యువగళం పథకం కింద నెలకు రూ.3వేలు ఇస్తామన్నారు.

# మత్స్యరంగ అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## - రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



**అమరావతి, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** సుదీర్ఘ సముద్రతీరం , నిపుణులైన మన మత్స్యకార కుటుంబాలు రాష్ట్రానికి ఓ వరం అని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. టిడిపి అధికారంలో ఉన్నపుడు రాష్ట్ర మత్స్యశాఖ రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలపటమే లక్ష్యంగా పనిచేశామన్నారు.. 2014-19 ఐదేళ్ల కాలంలోనే ఏకంగా రూ.788.38 కోట్లు ఖర్చుచేశామన్నారు..ఆదరణ పథకం కింద వలలు, పడవలు, ఐస్ బాక్సులు సహా ఇతర వృత్తి పరికరాలను 90శాతం సబ్సిడీతో అందించామన్నారు. ఇన్ఇన్ ల్యాండ్ సొసైటీ మత్స్యఆరులకు 75శాతం సబ్సిడీతో వలలు, పడవలు అందించామన్నారు.. డీప్ సీ ఫిషింగ్ నెట్స్, ఏరియేటర్స్, ఇన్లాండ్ నెట్స్, ఇన్లాండ్ బోట్స్, ఫైబర్ టోట్స్, గిల్ నెట్స్, రిఫర్ వ్యాన్స్, సముద్రపు పంజరాలు అందించామని గుర్తుచేశారు. డీజిల్ సబ్సిడీ తీసుకొచ్చి మత్స్యకారులకు తోడుగా నిలిచామన్నారు.. దేశంలో తొలిసారిగా 50ఏళ్లు దాటిన మత్స్యకారులకు పెన్షన్ అందించిన ఘనత తెదేపా ప్రభుత్వానిదే అన్నారు.. మత్స్యకారుల పిల్లల చదువుల కోసం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఆరు రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ప్రారంభించామన్నారు. వేటకు వెళ్లి మరణించిన వారి కుటుంబాలకు నెల రోజుల్లోనే డెత్ సర్టిఫికెట్ అందించి రూ.5లక్షల బీమా కల్పించినట్టు తెలిపారు.. హేచరీల్లో చేపపిల్లలు పెంచి చెరువులు, రిజర్వాయర్లలో వదిలి మత్స్యకారులకు వేట బాధ్యలు అప్పగించారన్నారు.. గతంలో ఆక్వా ఉత్పత్తుల్లో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం ప్రస్తుత ప్రభుత్వ విధానాలు, చేతకానితనంతో దిగజారి పోయిందన్నారు. ఆక్వా రైతులకు జగన్‌రెడ్డి వచ్చాక విద్యుత్ సబ్సిడీ నిలిపివేశారన్నారు. చెరువులు, రిజర్వాయర్లను సొసైటీలకు కాకుండా బహిరంగ వేలం వేసేలా జీఓ నెం 217 తెచ్చి మత్స్యకారుల పొట్టకొట్టారన్నారు.

# విద్యకు అంతర్జాతీయ స్థాయి దిక్సూచిగా ఎదగాలి

## రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకుని పాలకులుగా ఎదగాలని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. విద్యకు ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా తీసుకెళ్ళాలనా అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాలన్నారు. మంగళవారం వర్సిటీలో ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ కళాశాల నూతన భవనం ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చేందుకు ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. దినదినాభివృద్ధి చెందుతున్న ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ కోర్సులకు ఉజ్వల భవిత ఉందన్నారు. ఈ దిశగా యూనివర్సిటీలో టెక్నాలజీ ఎక్సలెన్స్ సెంటర్‌ను ప్రారంభించడం అభినందనీయం అన్నారు. డిజిటల్ యుగంలో ఆర్కిటెక్చర్, టెక్నాలజీ రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని, నూతన ఆవిష్కరణకు అద్భుత అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యా ప్రమాణాలు మెరుగు పర్చేందుకు మౌలిక సదుపాయాలు, నూతన కరికులం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం కేంద్రం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం మన విద్యార్థులను ప్రపంచ సవాళ్ళను అధిగమించేవారిగా ఎదగాలన్నారు. దేశం ఆర్థికంగా ఎదుగుతుందని ప్రస్తుతం ఉన్న 5వ స్థానం నుంచి 3వ స్థానానికి ఎగబాకనుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం 1.25లక్షల ఉద్యోగాలు ఇచ్చారని, ప్రభుత్వ, ప్రయివేట్ రంగంలో సుమారు 6.10లక్షల ఉద్యోగాలిచ్చినట్లు వివరించారు. వర్సిటీలో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తంచేసారు.

# సముద్రంలో మత్స్యకారులు ఇద్దరు గల్లంతు

## - బాధితులకు పదిలక్షల ఎక్స్‌గ్రేషియో ప్రకటించిన సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 21, ప్రభాతవార్త :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం రోజున కాకినాడలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. చేపల వేట నిమిత్తం సోమవారం సాయంత్రం 5గురు మత్స్యకారులు వేటకు వెళ్ళడం జరిగింది. రాత్రి సమయం సముద్రంలో అలల తాకిడి, గాలి వేగంగా వీయడం వల్ల బోటు తిరగబడటంతో ముగ్గురు జాలర్లు సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. సూర్యాపేటకు చెందిన గరికెన సత్తిరాజు (56), దమ్ములపేటకు చెందిన మైలపల్లి కృపదాసు (38), ఇద్దరు మృతి చెందారు. సూర్యారావుపేట గ్రామ సర్పంచ్ సూరాడ చిన్నిరాజు గిరికిన సత్తిరాజు ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపాన్ని తెలియజేశారు.

# పలాస రైల్వే స్టేషన్ వద్ద విషాదం

## రైలు కింద పడి ప్రేమికుల ఆత్మహత్య

**శ్రీకాకుళం, నవంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి** పలాస రైల్వేస్టేషన్ వద్ద విషాదం చోటు చేసుకుంది. గూడ్సు రైలు కింది పడి ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్నారు. ప్రేమికులను పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన షేరింగ్ తాషి సెప్రా, రంజనారాయ్‌గా పోలీసులు గుర్తించారు. ఇద్దరు ప్రేమికులు శుక్రవారం రాత్రి గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. పలాస రైల్వే పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన షేరింగ్ తాషి సెప్రా, రంజనా రాయ్ పలాస రైల్వే స్టేషన్ మూడో ప్లాట్‌ఫాంపై చాలా సేపు వేచి ఉన్నారు. అనంతరం శుక్రవారం రాత్రి గంటల సమయంలో విశాఖపట్నం నుంచి పలాస వైపు వస్తున్న గూడ్సు రైలు కింద ఇద్దరు ప్రేమికులు తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహాలు గూడ్సు రైలు పక్కన పడి ఉండడాన్ని చూసిన కొంత మంది రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. మృతులు ఎక్కడ నుంచి వచ్చారు? ఏ ప్రాంతానికి చెందిన వారు? ఎందుకు ఆత్మహత్యకు పాల్పడ్డారు తదితర అంశాలపై పోలీసులు ఆరా తీశారు.

# భారీ వర్షాలతో మాంబట్టు వద్ద సిఎం పర్యటన రద్దు



**తడ, నవంబర్ 21 ప్రభాతవార్త** ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మంగళవారం జరపతలపెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన రద్దయింది. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తడ మండలం మాంబట్టు వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించాల్సి ఉంది. రాష్ట్రంలోని మత్స్యకారులకు వరాలు ప్రకటించడంతో పాటు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన తర్వాత భారీవర్షాలు కురిశాయి. సోమవారం రాత్రి నుంచి కురిసిన వర్షంతో నెల్లూరు, తిరుపతి జిల్లాల పరిధిలో ఎక్కడ చూసినా తుపాను వాతావరణం కనిపించింది. ఉదయం వరకు ఎడతెరిపి లేని వర్షం కురుస్తూనే ఉండటంతో అధికారులు ఎట్టకేలకు ముఖ్యమంత్రి పర్యటన రద్దయినట్లు ప్రకటించారు. ఆ తర్వాత కొందరు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు నెల్లూరు వెళ్లి ముఖ్యమంత్రి జగన్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మరోసారి సూళ్లూరుపేట నియోజకవర్గంలో పర్యటనకు వచ్చి ఈ కార్యక్రమాలన్నింటినీ ప్రారంభిస్తానని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా చెప్పారు. వాకాడు మండలం రాయదొరువు వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు శంకుస్థాపనతో పాటు పులికాట్ సరస్సు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని సీఎం ప్రకటించారు. ఇదిలావుంటే వైఎస్సార్ మత్స్యకార భరోసా, జాలర్లకు డీజిల్‌పై సబ్సిడీ, ఎక్స్‌గ్రేషియా, రాష్ట్రంలో కొత్తగా నాలుగు పోర్టులు, ఫిషింగ్ హార్బర్‌లు, ఫిష్ ల్యాడింగ్ సెంటర్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తారని ముందుగా ప్రకటించినప్పటికీ అది సాధ్యం కాలేదు. ఇదిలావుంటే సీఎం జగన్ పర్యటన కోసం తడ మండలం మాంబట్టు వద్ద విశాలమైన వేదికతో పాటు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. మంత్రుల స్థాయిలో గత నాలుగు రోజులుగా ఏర్పాట్లు జరిగాయి.

# ఆశ్రమ పబ్లిక్ స్కూల్లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 21, ప్రభాతవార్త :** కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ సమీపం ఆశ్రమ పబి ్లక్ స్కూల్లో ఇంటరీ ్మడియట్ ద్వీతీయ సంవత్సరం చదువుతున్న దువ్వల మౌనిక (16) మూడవ అంతసు ్త నుండి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. సర్పవరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. విచారణలో ఆత్మహత్యకు గల కారణాలు తెలుస్తాయన్నారు.

# సీమలో పూర్తయిన రైలు మార్గం తనిఖీ

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 21 ప్రభాతవార్త** రాయలసీమలోని, దక్షిణ మ ధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని మల్కాపురం-డోన్‌ల మధ్య తాజాగా పూర్తి అయిన డబ్లింగ్, విద్యుత్ రైలు మ ఆర్గాలను రైల్వే భద్రతా కమిషనర్ రంజీవ్ సక్సెనా విస్తృత తనిఖీలు నిర్వహించారు. గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్, విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా డివిజన్‌లోని నంద్యాల జిల్లా మల్కాపురం-డోన్ రైల్వేస్టేషన్ల మధ్య 12.84 కిలోమీటర్ల ఎగువ రైలు మ ఆర్గం పనులను ర ఐల్వే శాఖ పూర్తి చేసింది. తాజాగా నిర్మించిన ఈ యాప్ లైన్ రైలు మార్గంపై రైళ్ల రాకపోకల నిర్వహణకు సంబంధించి ముందుగా కేంద్ర పౌర విమానయ శాఖకు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ రంజీవ్ సక్సెనా బృందం మంగళవారం ప్రత్యేక రైలులో, మోటర్ ట్రాలీలు, వేగనిర్ధారణ తనిఖీలు చేశారు. గుంతకల్లు డిఆర్ఎం మనీష్ అగ ర్వాల్‌తోపాటు కార్యక్రమంలో నీరజ్ అగర్వాల్, పిడి మిశ్రా, సాయిప్రసాద్, వర్మ, సూర్యనారాయణలు ఉన్నారు.

# టూరిజం హోటళ్లు ప్రైవేటుకు ఒప్పందమా?

## అందుబాటులోకి తేకపోవడంలో ఆంతర్యమేమిటి!



**తిరుపతి, నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న వేలాదిమందిభక్తులకు నాణ్యతతో రుచిగా ఆహారపదార్థాలు అందించేందుకు టిటిడి టూరిజంకు హోటళ్ళు కేటాయించినా ఇప్పటివరకు అందుబాటులోకి తీసుకురాకపోవడం వెనుక ఆంతర్యమేమని రాయలసీమ పోరాటసమితి కన్వీనర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. భక్తులకు సరసమైన ధరలకు ఆహారపదార్థాలు అందించేందుకు వీలుగా టిటిడి అధికారులు తిరుమలలోని నారాయణగిరి పెద్దక్యాంటీన్, అన్నమయ్యభవనంలోపల క్యాంటీన్, తిరుమల బస్టాండ్‌లో బాలాజీ జనతా క్యాంటీన్‌లను నెలవారీ అద్దెచెల్లించేలా పర్యాటకశాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ఓసి నంబర్ టిటిడి -81021(31)22/23 ఉత్తర్వుల ప్రకారం అనుమతిలిచ్చింది. అయితే ఇప్పటివరకు ఈ హోటళ్ళు తెరవకపోగా వీటిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ఆలోచనలో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారా?అని టిటిడి ఇఒ, బోర్డుపై భక్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రపర్యాటకమంత్రి ఆర్‌కె రోజా నెలలో అనేక పర్యాయాలు తిరుమలకు శ్రీవారి దర్శనం కోసం వస్తున్నా తమ శాఖకు కేటాయించిన హోటళ్ళు భక్తులకు అందుబాటులోకి తీసుకు రాకపోవడం ఆలస్యంపై దృష్టి పెట్టే ఆలోచన రాదా?అని నవీన్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. అన్నప్రసాదం తయారీకి అవసరమైన బియ్యం నాణ్యతతో నేరుగా మిల్లర్ల నుండి కొనుగోలుచేస్తామని అట్టహాసంగా ప్రకటించారన్నారు.

# తిరుమల సమాచారం

## వసంతమండపంలో విష్ణుపూజలు



**తిరుమల, నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా తిరుమలలోని వసంతమండపంలో మహావిష్ణువుకు సంబంధించిన పూజలు 23వతేదీ నుండి ప్రారంభమవుతున్నాయి. ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు. 23న గురువారం మధ్యాహ్నం విష్ణుసాలగ్రామపూజ, 24న శుక్రవారం మధ్యాహ్నం కైశికద్వాదశి, తులసీదామోదరపూజ, 29న గోపూజ, డిసెంబర్ 10న ధన్వంతరిజయంతి ప్రత్యేకపూజలు జరుగుతాయి.

## శ్రీనివాసదివ్యానుగ్రహహోమంకు ఏర్పాట్లు

### - రేపు తిరుపతిలో ప్రారంభం

**తిరుమల, నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వశాంతి, సనాతన హిందూ ధర్మప్రచారానికి తిరుమలతిరుపతిదేవస్థానం తిరుపతి అలిపిరిలోని సప్తగోప్రదక్షిణమందిరంలో శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం నిర్వహణకు సకల ఏర్పాట్లు చేపట్టింది. ఈ హోమం విజయవంతం కోసం, సామాన్య భక్తులు తమతమ ముఖ్యమైన రోజుల్లో, విశేష పర్వదినాల్లో హోమం నిర్వహించుకునేలా ఇక్కడ ఏర్పాట్లు చేపట్టారు. ఈ హోమం తొలిసారిగా 23వతేదీ శుక్రవారం ఉదయం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా మంగళవారం తిరుపతిలో హోమం ట్రయల్‌రన్ నిర్వహించారు. ఈ హోమం విశిష్టతను దేశం నలుమూలలకు తెలియజేయాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశాల మేరకు టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి. సిఇ నాగేశ్వరరావు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి యాత్ర ట్రయల్‌రన్‌ను ఎస్వీవేదవిశ్వవిద్యాలయం నుండి అలిపిరి వరకు చేపట్టారు. శ్రీనివాస దివ్యానుగ్రహహోమం రెండుగంటలు నిర్వహించనున్నారు. పుణ్యాహవచనం నుండి పూర్ణాహుతివరకు నిర్వహిస్తారు. హోమంలో పాల్గొనేందుకు రోజుకు 50 టిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో 50టిక్కెట్లు జారీచేస్తారు. 23వతేదీ అలిపిరి టిక్కెట్లు జారీ అవుతున్నాయి.

## ఫిబ్రవరిలో పండితులతో చతుర్వేదసభ



**తిరుమల, నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణార్థం ఆధ్యాత్మికనగరం తిరుపతిలో 2024 ఫిబ్రవరిలో ప్రముఖ పండితులతో చతుర్వేద సభ ఘనంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతిదేవస్థానమ్ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలోని ఫరేడ్ మైదానంలో ఈ సభ నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు మొదలుపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించే దిశగా టిటిడి జెఇఒ సదాభార్గవి ఆదేశాలిచ్చింది. చతుర్వేదసభ నిర్వహణకు సంబంధించి దేశవ్యాప్తంగా ఉన్న 1,300మంది ప్రముఖ వేదపండితులు, ఆహితాగ్నులు, స్కీమ్ పారాయణదారులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ,ఉద్యానవనం, వసతి, రవాణా తదితర విభాగాలు ఏర్పాట్లపై ఇప్పటినుండే తగిన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. మంగళవారం టిటిడిలోనివిభాగాధిపతులు ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, సిఎఇ శేషశైలేంద్ర, అదనపు ఎఫ్ఎసిఎఒ రవిప్రసాదు, డిపిపి కార్యదర్శి సోమయాజులు, అన్నమాచార్యప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ విభీషణశర్మ, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

# జగన్ పాలనలో పేద, మధ్యతరగతి వర్గాల జీవనం, ఆదాయం అధ్వానం

## - టిడిపి మహిళా నేత, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ధ్వజం



**అమరావతి, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నిత్యావసరాలు అమ్మాలంటే అడవి. కొనాలంటే కొరివి అన్నవిధంగా తయారయ్యాయని జగన్‌రెడ్డి అప్పులపిచ్చి, దోపీఇడీతో ప్రతి కుటుంబంపై రూ.2.80లక్షల అప్పులభారం పడిందని టిడిపి మహిళానేత, మాజీఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. మంగళవారం ఆమె పార్టీ జాతీయ కార్యాలయంలోమీడియాతో మాట్లాడారు. వైకాపా ప్రభుత్వంలోపేద, మధ్య తరగతి వర్గాల ఆదాయం అత్తెసరగా మారిందని అన్నారు. టిడిపి ప్రభుత్వంతో పోలిస్తే జగన్‌రెడ్డి హయాంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. పెట్రల్, డీజిల్‌సహా వంటగ్యాస్, కూరగాయలు, పాలు, పప్పు దినుసుల ధరలు ఆకాశాన్ని అంటున్నాయని అన్నారు. టిడిపి ప్రభుత్వంపై గతంలో బాదుడే బాదుడు అని గగ్గోలుపెట్టిన జగన్‌రెడ్డి సిఎం అయ్యాక ప్రజల్ని వీరబాదుడు బాదుతున్నారన్నారు. సైకో సిఎం విద్యుత్ వ్యవస్థను నాశనం చేసి గతంలో ఒక్కో కుటుంబానికి నిలకు రూ.500 వచ్చే విద్యుత్ బిల్లు అమాంతం రూ.2వేలకు పెంచారన్నారు. ఆర్టీసీ చార్జీలు 20శాతం పెంచిన సైకో జగన్‌రెడ్డి మొత్తంగా రాష్ట్రప్రజలపై రూ.1000 కోట్ల భారం మోపారన్నారు. రాష్ట్రంలో మద్యనిషేధం అమలుచేస్తామని మాటిచ్చి. తన దోపిడీ కోసం కల్తీమద్యం అమ్మిస్తూ మాన ప్రాణాలతో జగన్‌రెడ్డి చెలగాటమాడుతున్నారని అన్నారు.

# దళితుల గొంతు నొక్కిన జగన్ సర్కార్

## - కొత్తపేట దళిత శంఖారావంలో టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు, మాజీ ఎమ్మెల్యే సత్యానందరావు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 21, ప్రభాతవార్త :** దళితుల ఓట్ల తో గద్దెనెక్కిన జగన్ మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక దళితుల గొంతు నొక్కారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు అన్నారు. దళితులపై జరుగుతున్న దమన కాండకు నిరసనగా మంగళవారం కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో జరిగిన దళిత శంఖారావం కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వైద్య సహాయం అందించేందుకు మాస్క్ అడిగిన సుధాకర్‌ని పొట్టన పెట్టుకున్న ఈ వైసిపి ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వం అని అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో దళిత డ్రైవర్‌ని చంపిన ఎమ్మెల్సీని తన పక్కన పెట్టుకు తిరుగుతున్న జగన్ రెడ్డిని ఏం చెయ్యాలో దళితులు ఒకసారి ఆలోచించు కోవాలన్నారు. ఇసుక అక్రమాలను ప్రశ్నించిన దళిత యువకుడికి శిరోముండనం చేసిన ఈప్రభుత్వానికి దళిత సోదర, సోదరీమణులంతా గుండు కొట్టి ఇంటికి సాగనంపేందుకు కృషి చేయాలని కోరారు. చరిత్రలో నాడూ జరగని విధంగా కొత్తపేట ఎమ్మెల్యే జగ్గిరెడ్డి స్వగ్రామం గోపాలపురంలో అంబేద్కర్‌కి అవమానం జరిగిన ఘటనపై ప్రశ్నించిన దళిత యువకులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకి పంపించడం బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం అంతా తనకు తెలిసే జరిగినా ఏమీ తెలియనట్టు నాటకాలు ఆడి దళితులను మోసం చేయడానికి ప్రయత్నించిన ఎమ్మెల్యేను నమ్మలేదని గుర్తు చేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో నడిపేందుకు చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన విధానాల్లో, యువతకు ఉద్యోగ కల్పన కోసం ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఎటువంటి అవినీతి జరగకపోయినా రాజకీయ కక్ష్యతో జగన్ మోహన రెడ్డి చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించారన్నారు. హైకోర్టు ఇచ్చిన బెయిల్ తీర్పులో కూడా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అవినీతికి ఎటువంటి ఆధారాలు చూపించలేక పోయారని తీర్పు కాపీలో పేర్కొన్నారని తెలిపారు. దళితులకు జగన్ మోహన్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారని గుర్తించాలని అన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న ఇంగ్లండ్ క్రికెట్ టీం



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 21, ప్రభాతువార్త' :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ ను ఇంగ్లండ్ క్రికెట్ టీం మంగళవారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారికి వేదాశీర్వచనం పలికారు. తదుపరి శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందించారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల సన్నిధిలో అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను మంగళవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం లెక్కించగా రు.3,34,32,887ల నగదుతో పాటు 935 గ్రాముల బంగారం, 7కెజిల 328 గ్రాముల వెండి, ఈ హుండీ ద్వారా రు.89,817లు లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గమ్మ ఆలయంలో జరిగిన నృత్య నీరాజనం భక్తులను అలరించింది. ప్రణవం ఆర్ట్స్ అకాడమికి చెందిన సిహెచ్ టాన్య, టి వర్ణిక, జి ప్రాజ్ఞవి, హిరణ్య, మోనిక, భాన్వితలు ఎం ప్రశాంతి నేతృత్వంలో హృద్యంగా సాగిన కీర్తనలకు అనుగుణంగా నర్తించి తమ కౌశలాన్ని ప్రదర్శించారు.

# మారిటైమ్ బోర్డు మళ్లీ కాయల వెంకటరెడ్డికే

## - నిజాయితీ, విధేయత, సమర్ధతలకు మరోసారి పట్టం

**విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త** నిజాయితీ, విధేయత సమర్ధతలకు మరోసారి పట్టం కడుతూ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంటరెడ్డి రెండవసారి నియమితులయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాధారణ పరిపాలన విభాగం ఈమేరకు వారం ఉత్తర్వులను విడుదల చేసింది. ఈ ఉత్తర్వులను విడుదల చేసింది ఈ ఉత్తరువ్లఉ విడుదలైన నాటినుంచి ఏళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు అంతకుముందు 2021 ఆగస్టు 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి మారిటైం బోర్డు చైర మ్న్ కాయల వెంకటరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉత్తరాంధ్ర రియల్ ఎస్టేట్ రంగంలో రారాజుగ ఆవెలుగొందుతున్న కె వి ఆర్ గ్రూప్ చైర్మన్ గా వ్యాపార రంగంలో ఊపిరి సలపనంత బిజీగా ఉన్నప్పటికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనపై నమ్మకం తో అప్పగించిన బాధ్యతలను సమర్ధ వంతంగా నిర్వహిస్తూ చైర్మన్ గా మారిటైమ్ బోర్డు అభివృద్ధికి తద్వారా రారష్ట అభివృద్ధికి కాయల వెంకటరెడ్డి నిరంతరం శ్రమతో అతి తక్కువ కాలంలోనే ఆంధ్ర ప్రదేశ్ లో మారిటైమం రంగం గణనీయమైన పురోగతిని సాధించింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రంలో పోర్టులు , ఫిషింగ్ హార్బర్‌లు నిర్మాణం శరవేగంగా సాగుతోంది స్వాతంత్రం సిద్ధించిన నాటి నుంచి నేటీ వరకు మన రాష్ట్రంలో ఆరు పోర్టులు ఉండగా ఈయన హాయాంలో మరో నాలుగు పోర్టుల నిర్మాణాలు మొదలయి వడివడిగా పనులు జరుగుతున్నాయి మచిలీ పట్నం రామాయపట్నం భావనపాడు మూలపేట లో సుమారు 20వేల కోట్ల రూపాయల వ్యయంతో నాలుగు పోర్టుల నిర్మాణాలను ప్రారంభించారు నిర్మాణం పూర్తయితే స్థానికంగా అనేక మందికి ఉపాధి అవకాశాలు మెరుగు పడడమే కాక ఎగుమతులు ద్వారా రాష్ట్రానికి ఇతోధికంగా విదేశీ మారకద్రవ్యం కూడా సమకూ రుతుంది పోర్టుల నిర్మాణంతోపాటు మత్స్య కారుల జీవితాలలో వెలుగులు నింపేందకు గుడ గట్టపాలెం పూడిమడక ఉప్పాడ, బియ్యపుతిప్ప, మచిలీపట్నం, నిజాం పట్నం, ఓడరేవు కొత్త పట్నం, జవ్వలదిన్నెలలో 9ఫిషింగ్ హార్బర్లు కూడా తయారువుతున్నాయి. ఇవి పూర్తయితే లక్ష లాదిగా ఉన్న మత్స్యకారులు చేపలు వేట నిమి త్తం గుజరాత్‌కు వలసలు పోకుండా స్థానికంగానే వారికి ఉపాధి దొరుకుతుంది.

# బిటెక్ రవిని హతమర్చాలనుకున్నారు: సిఎం రమేష్



**అమరావతి, నవంబర్ 21, ప్రభాతవార్త** ప్రతినిధి: పులివెందుల టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవిని మంగళారంభాజపా నేత సిఎం రమేష్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బిటెక్ రవిని ఈనెల 14న కిడ్నాప్‌చేసి హతమార్చాలనుకున్నారని వ్యాఖ్యానించారు. కడప శివారులో పోలీసుల వాహనంలో మూడు గంటలపాటు ఆయన్ని తిప్పిరన్నారు. ఆ తర్వాత ఒక పాడుబడిన భవనంలోకి తీసుకెళ్లారని పేర్కొన్నారు. నిజం చెప్పకుంటే రవిని చంపేస్తామని బెదిరించారని తెలిపారు. బతికి ఉంటే కదా నువ్వు నీ నియోజకవర్గంలో పోటీ చేసేది అని బెదిరించారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంమంతా మీడియాలో వస్తుందనే తెలియగానేన ఈ కేసు పెట్టారని రమేష్ తెలిపారు,. వైకాపాకు తొత్తుగా వ్యవహరిస్తున్న అశోక్‌రెడ్డికి కచ్చితంగా బుద్ధిచెబుతామన్నారు. ఈ ఘటనను సీరియస్‌గా పరిగణిస్తామని పేర్కొన్నారు. అశోక్‌రెడ్డి అండ్ టీం బిటెక్ రవిని కిడ్నాప్ చేసిందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన సాక్ష్యాధారాలు ఉన్నాయన్నారు. బిటెక్ రవిని అరెస్టు చేసిన తీరుపై కేంద్రహోం మంత్రికి తాము ఫిర్యాదుచేస్తామని సిఎం రమేష్ వెల్లడించారు.

# ఖో-ఖో క్రీడాకారులు రాష్ట్ర జట్లకు ఎంపిక



**బంగారుపాళ్యం, నవంబర్ 21 ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో రాష్ట్ర ఖో-ఖో జట్ల ఎంపిక జరిగింది. మంగళవారం జరిగిన 67వ స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల అనంతరం ఈ జట్లను ఎంపిక చేశారు. బాలికల విభాగంలో దివ్య(చిత్తూరు), కీర్తన(చిత్తూరు), అమృత(చిత్తూరు), రెడ్డిసరస్వతి(శ్రీకాకుళం), భావన(శ్రీకాకుళం), గుర్రమ్మ(ప్రకాశం), తులసీ(విజయనగరం), లాస్య(విశాఖపట్నం), మహాలక్ష్మీ(గుంటూరు), సుప్రజ(కృష్ణా), కృష్ణవేణి(తూర్పుగోదావరి), వినూత్న(నెల్లూరు)లు ఎంపికైనట్లు రాష్ట్ర ఖో-ఖో పరిశీలకులు కెఎం నాయుడు ప్రకటించారు. అలాగే బాలుర విభాగంలో జశ్వంత్(చిత్తూరు), ప్రవీణ్‌కుమార్(చిత్తూరు), బద్రీనాథ్(చిత్తూరు), నవీన్(కర్నూలు), ఎల్లప్ప(కర్నూలు), వెంకటమనోజ్(ప్రకాశం), జానకీరామ్(విశాఖపట్నం), రైన్‌ఫోల్(గుంటూరు), భాస్కర్(కృష్ణా), యుగంధర్(విజయనగరం), ఉజ్వల్(నెల్లూరు), యోగేష్(చిత్తూరు)లు ఎంపికైనట్లు కెఎం నాయుడు తెలిపారు. రాష్ట్ర జట్లకు క్రీడాకారుల ఎంపిక పట్ల రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా, డిఇఓ విజయేంద్రరావు, డిఎస్‌డిఓ బాలజీలు అభినందలు తెలిపారు.

# మాజీ మంత్రి బండారుపై మంత్రి రోజా పరువు నష్టం కేసు

## గాలి భానుప్రకాశ్, ఒక ఛానల్ ఎడిటర్‌పై కూడా కేసు



**పుత్తూరు, నవంబరు 21 ప్రభాతవార్త :** తనను అసభ్య పదజాలంతో దూషించినందుకు గాను తెలుగుదశం పార్టీ కి చెందిన మునిసిపల్ శాఖ మాజీ మంత్రి బండారు సత్యనారాయణపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా కోర్టులో పరువు నష్టం కేసు దాఖలు చేశారు. మంగళవారం నగరి జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో దావా వేశారు. అలాగే టిడిపి నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాశ్, టివి5 అసోసియేట్ ఎడిటర్ రాజేంద్రప్రసాద్‌పై కూడా కేసు పెట్టారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండారు సత్యనారాయణమూర్తి మంత్రి రోజాపై బహిరంగంగా అసభ్యకర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ టివి ఛానల్‌లో ఎడిటర్ పదేపదే బండారు అన్న మాటలను ఉద్దేశ్యపూర్వకంగా వ్యాఖ్యానించారని దావాలో పేర్కొన్నారు. అదే విధంగా నగరిలో జరిగిన ఒక కార్యక్రమంలో విలేకరులతో మాట్లాడుతూ భానుప్రకాశ్ తనను దూషించారని న్యాయమూర్తికి మంత్రి రోజా తన స్టేట్‌మెంట్‌లో తెలిపారు.

మంత్రి తరపున ఈ కేసును వాదిస్తున్న ప్రభుత్వ మాజీ న్యాయవాది బి.రవీంద్ర మాట్లాడుతూ వచ్చే వారంలో కోర్టు ప్రతివాదులైన బండారు సత్యనారాయణమూర్తి, గాలి భానుప్రకాశ్, రాజేంద్రప్రసాద్‌లకు నోటీసులు జారీ చేస్తుందని తెలిపారు. ప్రస్తుతం వీరిపై క్రిమినల్ కేసు దాఖలు చేశామని, త్వరలోనే పరువునష్టంపై పరిహారం కోరుతూ సివిల్ కేసు కూడా దాఖలు చేస్తామని తెలిపారు.

# ఎపి విభజన చట్టంలోని అంశాల అమలుపై కేంద్రం సమీక్ష

## హాజరైన ఎపి అధికారులు, ఎన్నికల కారణంగా గైర్హాజరైన తెలంగాణ అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్21:** ఏపీ విభజన చట్టంలోని అంశాలు-అమలుపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మంగళవారంనాడు ఢిల్లీలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ప్రత్యేక హోదా, పోలవరం, విద్యా సంస్థల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన, 13వ షెడ్యూల్ అనుసరించి ఆస్తుల విభజన తదితర అంశాలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. కేంద్ర హోం శాఖ కార్యదర్శి అజయ్ బల్లా నేతృత్వంలో ఏపీ ఉన్నతాధికారుల సమీక్ష సమావేశం చేశారు. విభజన చట్టం స్ఫూర్తిని పరిగణనలోకి తీసుకుని తోడ్పాటు అందివ్వాలని కేంద్రాన్ని ఏపీ ప్రభుత్వం తరఫున అధికారులు కోరారు. మొత్తం 11 విద్య సంస్థల్లో ఇప్పటి వరకు 'శాశ్వత క్యాంపస్'లు సమకూర్చుకుని ప్రారంభమైన 6 విద్యా సంస్థలు... మరో 4 విద్యాసంస్థలకు 'తాత్కాలిక క్యాంపస్'లు... ఇంత వరకు మంజూరు కాని వ్యవసాయ విశ్వవిద్యాలయం... కేంద్రం నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నామని ఏపీ ప్రభుత్వం తరఫున అధికారులు తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో 8 అంశాలు పురోగతిపై కేంద్ర హోం శాఖ కార్యదర్శి సమీక్ష సమావేశం నిర్వహించింది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించి పురోగతిలో ఉన్న రెండు అంశాలు... మౌలిక వసుతుల కల్పనలోని 8 అంశాల అమలుకు సంబంధించి, చట్టంలో పేర్కొన్న మేరకు 'పరిశీలించండి' అన్న పదాన్ని కాకుండా విభజన చట్టం స్ఫూర్తిని పరిగణలోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఉన్నతాధికారులు కోరారు. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఈ సమావేశానికి ఏపీ తరఫున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు శ్రీలక్ష్మి, ప్రేమచంద్రారెడ్డి, ఎస్ఎస్ రావత్ తదితరులు హాజరయ్యారు. ఎన్నికల కారణంగా తెలంగాణ అధికారులు ఈ సమావేశానికి హాజరు కాలేకపోయారు.

# అటవీ ప్రాంతంలో సారాబట్టీపై పోలీసులు దాడులు 1,000 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం : 20 లీటర్ల సారాతో ఒకరు అరెస్టు : మరో ముగ్గురు పరార్



**రాజవొమ్మంగి, నవంబరు 21, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి గ్రామపంచాయతీ లక్కవరప్పాడు గ్రామ సమీప అటవీ ప్రాంతంలో సారా బట్టీ నిర్వహిస్తున్నట్లు మంగళవారం సమాచారం వచ్చిందని రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ తెలిపారు. తమ ఎస్ఐ వెంకయ్య సిబ్బందితో కలిసి దాడులను నిర్వహించారని సిఐ అన్నారు. సి.ఐ. తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సారాబట్టీ దాడుల్లో 1,000 లీటర్లు బెల్లం ఊటను ధ్వంసం చేసి, 20 లీటర్లు సారాతో అదే పంచాయతీ రాజుపేటకు చెందిన వి.నాగేశ్వరరావును పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారన్నారు. 12 డ్రమ్ములు, పాత్రలను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. సారాతో పలుమార్లు పట్టుబడితే పిడి యాక్టు ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందని సి.ఐ.అన్నారు. ఈకార్యక్రమంలో సిఐ షేక్ బాజీలాల్, రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య, యస్‌బి హెడ్‌కానిస్టేబుల్, రమణలు ఉన్నారు.

# దళిత యువకుడి ఆత్మహత్యపై సిఎం జగన్ అసహనం

## - దళితులపై అరాచకాలను, అన్యాయాలను సహించను

## - మంత్రులు తానేటి వనిత, మెరుగు నాగార్జునలతో సిఎం



**విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి:**దళితలపై అరాచకాలకు ,దాడులకు పాల్పడే వారెవ్వరైనా సహించేది లేదని సీఎం జగన్ హెచ్చరించారు.దళితులపై దాడులకు బాధ్యులను వెంటనే అదుపులోకి తీసుకుని కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.దాడులకు ఫలానా వారు అభియోగాలు వస్తే ఆ దిశలో స్పందించాలన్నారు. కొవ్వూరు నియోజకవర్గంలో ఇటీవల పోలీసులు దాడిలో మహేంద్ర అనే యువకుడు చిత్రహింసలకు గురై,ఆ మనస్తాపంతో మరణించాడన్న అంశాన్ని సీఎం జగన్ చాలా సీరియస్‌గా తీసుకున్నారు.ఈ అంశంపై డీజీపీ రాజేంద్రనాథ్‌కు ఫోన్ చేసి తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.ఈ ఘటనపై శాఖా పరమైన విచారణ జరపాలని ఆదేశించారు.ఇందుకు సంబంధించి కథనాలు నిజమైతే బాధ్యులెవ్వరిని వదిలిపెట్టవద్దని ఆదేశించినట్లు సమాచారం. ఈ క్రమంలో హోంమంత్రి తానేటి వనిత,సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగ నాగార్జునలను ఇప్పటికే తన కార్యాలయానికి సీఎం జగన్ పిలిపించుకుని విచారించినట్లు సమాచారం.హోంమంత్రి తానేటి వనతి ప్రాతినిధ్యం వహిస్తున్న కొవ్వూరులో ఈ ఘటన జరగడం వెనుక కారణాలపై ఆయన ఆమెను ఆరా తీసారు.దళిత యువకుడు బొంతా మహేంద్ర ఆత్మహత్య చేసుకున్న ఘటన తరువాత మృతునికి గ్రామానికి వెళ్ళినప్పుడు ఎదురైన పరిస్థితుల గురించి ఆయన మంత్రి అసహనంతోనే ప్రశ్నించారం టున్నారు. మీరు అక్కడ ఎంఎల్ఏ ఎందుకు స్థానిక ఎస్సీలు రోడ్డున ఎందుకు నిలబెట్టారనే పరిస్థితి ఎందుకు వచ్చిందో సమీక్ష చేసుకోవాలన్నారు ,పార్టీలో వర్గపోరు మహేం ద్ర ఆత్మహత్యకు కారణమనే కథనాలు నిజమేనా అని ప్రశ్నించినట్లు సమాచారం.పార్టీలో వర్గపోరు ఈ స్థాయిలో ఉండా?,పద్ధతి మార్చుకోవాలని, సొంత పార్టీల్లో ముఠా రాజకీయాలుండ కూడదని సూచించినట్లు సమాచారం.మంత్రి మెరుగ నాగార్జునతో సీఎం జగన్ ఇదే విషయంపై మాట్లాడారంటున్నారు.మనం దళితుల పక్షాన నిలుస్తున్నాము,వారికి చిన్న అన్యాయం జరిగినా మనం అక్కడ ఉండాలని వ్యాఖ్యానించారు,మనం ఎస్సీ.ఎస్టీ,బీసీ, మైనార్టీలకు నిరంతరం అండగా ఉండాలన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 23 నుంచి ప్రారంభం

## - సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్‌కుమార్ రెడ్డి

విజయవాడ,నవంబరు21,ప్రభాతవార్తప్రతినిధి: జర్నలిస్టు ఇళ్ళ స్థలాల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నవంబర్ 23 నుండి ప్రారంభిస్తున్నారు.సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ తుమా ్మ విజయ్‌కుమార్ రెడ్డి మంగళవారం ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటెషన్ కలిగిన అర్హులైన జర్నలిస్టులకు హౌసింగ్ స్కీమ్ కింద ఇంటి స్థలాలను అందించేందుకు ప్రభుత్వం జీవో నెంబరు 535 ద్వారా వీలు కల్పించిందన్నారు.అర్హులైప జర్నలిస్టులు ఇళ్ళ స్థలాలు మంజూరు కోసం తమ వివరాలను హెచ్‌టిటిపి//ఐపిఆర్.ఎపి.జీవోవి.ఐఎన్/ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.నవంబర్23వ తేది నుంచి ఈ వెబ్‌సెట్ అందుబాటులో ఉంటుందని,45 రోజుల్లోగా అంటే 2024 జనవరి6వ తేదిపైన తెలియజేసిన వెబ్‌సైట్‌లో జర్నలిస్టులు సంబంధిత వివరాలతో ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తును సమర్పించాలన్నారు.అక్రిడిటేటెడ్ జర్నలిస్టులకు కేటాయిస్తున్న ఇళ్ళస్థలం విలువలో 60శాతం ప్రభుత్వం,40శాతం జర్నలిస్టులు చెల్లించాలని ఆయన తెలిపారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తరువాత జర్నలిస్ట్ అక్రిడిటేషన్ వివరాలను,జర్నలిస్ట్‌గా వారి వృత్తి అనుభవాన్ని ప్రాథమికంగా పరిశీలించి, అరు ్హలైన జర్నలిస్టు ్ల జాబితాలను రాష్ట్ర సమాచార ,పౌర సంబంంధాల శాఖ కమీషనర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్లుకు అందజేస్తామని ఆయన తెలిపారు.తదనంతరం జిల్లా కమిటీలు నిబంధనల మేరకు జర్నలిస్టుల అర్హతను పరిశీలించి ఇళ్ళ స్థలాలను కేటాయించడానికి సరైన స్థలాలను జిల్లా పరిధిలోనే గుర్తిస్తారని తెలిపారు.ఇప్పటికే తాము సరైన స్థలాలను గుర్తించే విధంగా జిల్లా స్థాయి కమిటీలను వారం రోజుల్లోగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లుకు లేఖలు రాసామని ఆయన తెలిపారు.అర్హులైన అక్రిడిటేడ్ జర్నలిస్టులందరూ నిర్ణీత సమయంలో ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని ప్రభుత్వం జర్నలిస్టుల సేవలను గుర్తించి ఇస్తున్న ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలని తుమ్మా విజయకుమార్ రెడ్డి ప్రకటనలో వివరించారు.



# పోలీసు వ్యవస్థకే మచ్చతెస్తున్న కొందరు ఖాకీలు: లోకేష్

**అమరావతి, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార పార్టీ నేతలకు తొత్తులుగా మారిన కొందరు ఖాకీలు పోలీసు వ్యవస్థకే మచ్చ తెస్తున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మంత్రాలయం నియోజకవర్గం కోసిగి ఐటిడిపి అధ్యక్షుడు షేక్. హుస్సేన్‌సాబ్‌పై ఎస్ఐ విచక్షణా రహితంగా దాడిచేసి గాయపరిచారని పేర్కొన్నారు.. టిడిపి అంటే అంత ఇష్టమా అని ఎస్ఐ సతీష్‌కుమార్ దుర్భాషలాడటం, స్టేషన్‌కు పిలిచి కొట్టటం దారుణమని పేర్కొన్నారు.. అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేస్తున్న హుస్సేన్‌సాబ్‌ను రోగిని ఆసుపత్రికి తీసుకెళ్లాలని అబద్ధం చెప్పి పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లారన్నారు.

# రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న సిఎం జగన్

## - ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం, తెలుగుభాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షుడు పి.విజయబాబు



సాహితీవేత్తలను సన్మానం

**అనంతపురం, నవంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో** రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించడం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్‌బి అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు పి.విజయబాబు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనా వ్యవహారాల్లో తెలుగుభాష అమలుకు కట్టుబడి ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో అధికార భాష సంఘం ఏర్పాటు చేయలేదని, సుప్తచేతనావస్తలో ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన అనంతరం ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం తెలుగుభాషాభివృద్ధి ప్రాధికార సంస్థని ఏర్పాటు చేశామన్నారు. ఆయా ప్రాంతాల్లో సాహితీ వేత్తలను గౌరవిస్తున్నామని, సాహితీ వేత్తలు, కళాకారులను సత్కరిస్తున్నామన్నారు. డిసెంబర్ తొలివారంలో జిల్లా సమగ్ర సాహితీ మూల్యాంకనం కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న సాహితీ వేత్తలను ఒకే వేదికపై ఆహ్వానించి కవులు, రచయితలను సత్కరించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. డిసెంబర్ తొలి వారంలో జరగనున్న అనంత తెలుగు భాషా వికాస సదస్సు సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా సమగ్ర సాహిత్య మూల్యాంకనంపై ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం, తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అధ్యక్షులు సాహితీ వేత్తలతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని సాహిత్య సంస్థలు, సాహితీ వేత్తలు సాగిస్తున్న కృషిని ప్రస్తావించారు. సాహిత్య భారతి నిరంతర సేవలను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పలువురు సాహితీ వేత్తలను ఆయన శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి నాగేశ్వరరెడ్డి, జిల్లా సాహితీవేత్తలు, ప్రొ.రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, డా.శాంతినారాయణ, తూమచెర్ల రాజారామ్, డా.పతికి రమేష్‌నారాయణ, గుత్తా హరి సర్వోత్తమనాయుడు, షేక్ రియాజుద్దీన్, జగర్లపూడి శ్యామసుందర శాస్త్రి, గిరిధర్ ప్రసాద్, గుంటి మురళీకృష్ణ, భరద్వాజ్, తదితరులకు ఆత్మీయ సత్కారం చేశారు. వీరి నుంచి డిసెంబర్ మాసంలో నిర్వహించబోయే సాహితీ సదస్సుకు సూచనలు సలహాలు తీసుకున్నారు.

# అవినీతి మీడియాలో న్యాయస్థానాలు, న్యాయమూర్తులపై విషప్రచారమా?

## - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మండలి మాజీ చైర్మన్ మొహమ్మద్ షరీఫ్



**అమరావతి, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబుకు హైకోర్టు రెగ్యులర్ బెయిన్ మంజూరుచేయటం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారితోపాటు చంద్రబాబు అభిమానుల్ని ఆనంద డోళికల్లో ఊగిసలాడించేలా చేసిందని, ఈ సంతోష సమయంలో అవినీతి పత్రిక న్యాయం స్థానం తీర్పుపూ న్యాయ వ్యావస్థపై బురదజల్లుతూ విషపూరితరాతలు రాసిందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసన మండలి మాజీ చైర్మన్ మొహమ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. వైకాపా ప్రభుత్వ వికృత చేష్టలకు వంత పాడేలా జగన్ సొంత పత్రిక వివక్షతతో వ్యవహరిస్తోందని దుయ్యట్టారు.. తప్పుడు రాతలతో, దుష్ప్రచారంతో న్యాయస్థానాల్ని తప్పుపట్టటం క్షమించరాని తప్పిదమని పేర్కొనానరు.. చేయని తప్పుకు చంద్రబాబు అన్యాయంగా 52 రోజులు జైల్లో ఉన్నారన్నారు. ఆ తప్పు చేసినందుకు జగన్‌రెడ్డి అతని జేబుసంస్థ సిఐడి భేషారుతుగా క్షమాపణ చెప్పాలన్నారు. చంద్ర బాబుపై సిఐడి, జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన ఆరోపణల్లో ఒక్కదానికి కూడ న్యాయస్థానం ముందు సరైన ఆధారం చూపలేక పోయారన్నారు. సాక్ష్యాలు, ఆధారాలు చూపలేక కోర్టు ముందు పరువు పోగొట్టుకుని సిగ్గులేకుండా అవినీతి మీడియాల్లో విషప్రచారం చేస్తారా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రజల్లోకి వెళ్తే తనకు , తన ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవన్న భయంతోనే జగన్‌రెడ్డి తన అవినీతి మీడియాలో న్యాయస్థానాలపై విషపు రాతలు రాయిస్తున్నారని దుయ్యబట్టారు. జగన్‌రెడ్డి ఫ్యాక్షన్ పానలో తమ మాన ప్రాణాలు, ఆస్తులకు రక్షణలేదని మైనార్టీలు గ్రహించారన్నారు.

# గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరిస్తాం

## రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల హామీ



**విజయవాడ, నవంబర్ 21, ప్రభాతువార్త' :** గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం ఏపి రెవెన్యూ జెఎసి చైర్మన్ విఎస్ దివాకర్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామరెవెన్యూ సహాయకుల సమస్యలపై సమావేశంలో పలు సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేసి తదుపరి విజ్ఞాపన పత్రాన్ని సజ్జల రామకృష్ణారెడ్డికి అందించారు. విఆర్ఎలకు కనీస వేతనం రు.18వేలు ఇవ్వాలని, అన్ని నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్, వాచ్‌మెన్ అటెండర్, డ్రైవర్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులను విఆర్ఏలతో భర్తీ చేయాలని, వృద్ధాప్యంలో ఉన్న గ్రామరెవెన్యూ సహాయకుల స్థానంలో వారి వారసులను నామినీలుగా నియమించాలని ఆ విజ్ఞాపన పత్రంలో కోరారు. వారి సమస్యలను విన్న సజ్జల రామకృష్ణారెడ్డి పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఎన్నుకున్న వారి పేర్లను ప్రకటించారు. రాష్ట్రకమిటీ ట్రెజరర్‌గా నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె లోవరాజు, ఉపాధ్యక్షులుగా అంకయ్య, సహాయ కార్యదర్శులుగా హజరత్, నాగేశ్వరరావు, గంగరాజు ఎన్నికైనట్లు వెల్లడించారు.

## దక్షిణాఫ్రికా గడ్డపై
# అండర్ 19 వరల్డ్ కప్
### జనవరి 14 నుండి ఫిబ్రవరి 15 వరకూ మ్యాచ్‌లు
### శ్రీలంక జట్టుపై సస్పెన్షన్‌ను ఎత్తివేయవద్దు
### అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం




**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది జరగాల్సిన అండర్-19 వరల్డ్ కప్ వేదికను దక్షిణాఫ్రికా గడ్డపై నిర్వహించాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిర్ణయించింది. ఈ మ్యాచ్‌లో జనవరి 14 నుండి ఫిబ్రవరి 15 వరకూ జరుగనున్నాయి. అదే సమయంలో దక్షిణాఫ్రికా టీ-20 లీగ్ రెండో సీజన్ కూడా ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో క్రికెట్ కౌన్సిల్ శ్రీలంక క్రికెట్ బోర్డుకు షాక్ ఇస్తూ అండర్-19 వరల్డ్ కప్ టోర్నమెంట్‌ను దక్షిణాఫ్రికాకు తరలిసిస్తున్నట్లు ప్రకటించింది. శ్రీలంక క్రికెట్ బోర్డులో అంతర్గత కుమ్ములాటల నేపథ్యంలో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు మంగళవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అహ్మదాబాద్‌లో సమావేశమైంది. 2024 అండర్-19 ప్రపంచ కప్ నిర్వహణ, దానికి సంబంధించిన ఏర్పాట్లుపై ఈ సమావేశంలో చర్చించింది. ఒమన్, యునైటెడ్ ఎమిరేట్ అరబ్‌లో టోర్నీ జరపాలనే ప్రస్తావన వచ్చినప్పటికీ మంచి స్టేడియాలు, ఇతర సౌకర్యాలు ఉన్న దక్షిణాఫ్రికా వైపునకు అందరూ మొగ్గు చూపారు. కాగా శ్రీలంక క్రికెట్ బోర్డులో నెలకొన్న విబేధాలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడవుతోంది. అంతేకాకుండా ఈ నెల 10న లంక క్రికెట్ బోర్డును రద్దు చేయడం సబబే అని మరోసారి తేల్చిచెప్పింది. శ్రీలంక క్రికెట్ బోర్డుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయవద్దని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సభ్యులందరూ ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇక శ్రీలంకలో క్రికెట్ సాధారణంగానే ఉంటుందని లంక క్రికెట్ బోర్డ్ మాజీ అధ్యక్షుడు షమ్మీ సిల్వా ఓ ప్రకటనలో తెలిపాడు. కాగా సొంతగడ్డపై జరిగిన ఆసియా కప్ 2023లో నిరాశపరచిన శ్రీలంక, ఇక వరల్డ్ కప్‌లోనూ తేలిపోయింది. హ్యాట్రిక్ ఓటములతో శ్రీలంక జట్టు పసికూనను తలపించింది. రెగ్యులర్ కెప్టెన్ దసున్ శనక గాయంతో టోర్నీ నుండి వైదొలిగాక, కుశాల్ మెండిస్ పగ్గాలు అందుకొని వరుసగా రెండు విజయాలు అందించాడు. కానీ మళ్లీ వరుస ఓటములతో సెమీస్ రేసులో శ్రీలంక వెనుకబడింది. పైగా భారత్ చేతిలో 302 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం లంక అభిమానుల ఆగ్రహానికి కారణమైంది. దాంతో ఆ దేశ క్రీడా మంత్రి లంక క్రికెట్ బోర్డును రద్దు చేశాడు. మంత్రి నిర్ణయాన్ని సవాల్ చేసిన షమ్మీ ఏకంగా బోర్డునే రద్దుచేయాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌ను కోరాడు. ఈ నేపథ్యంలో క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో అండర్ వరల్డ్ కప్ 19 టోర్నీ వేదికను శ్రీలంక నుండి మార్చడమే కాకుండా, క్రికెట్ జట్టుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయవద్దని తీర్మానం చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## వచ్చే నెల 2 నుండి ప్రొ కబడ్డీ మ్యాచ్‌లు
### మొత్తం 12 జట్ల మధ్య 132 మ్యాచ్‌లు

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ప్రొ కబడ్డీ లీగ్ 10వ సీజన్ మరో రెండు వారాల్లో ప్రారంభం కానుంది. ఈ టోర్నీ డిసెంబరు 2 నుండి ప్రారంభం కానుంది. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్ గుజరాత్ జెయింట్స్, తెలుగు టైటాన్స్ మధ్య జరగనుంది. అహ్మదాబాద్‌లోని అరేనా బై ట్రాన్స్‌స్టాడియాలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సీజన్‌లో లీగ్ దశలో మొత్తం 12 జట్ల మధ్య 132 మ్యాచ్‌లు జరగనున్నాయి. ప్రొ కబడ్డీ సీజన్ 10 డిసెంబరు 2 నుండి మొదలై 2024 ఫిబ్రవరి 21 వరకూ కొనసాగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ 12 నగరాల్లో జరుగుతాయి. అన్ని జట్లు ఒక్కో నగరంలో 6 రోజుల పాటు ఆరు మ్యాచ్‌లు ఆడనున్నాయి.

ఆ తర్వాత మరో నగరానికి షిఫ్ట్ అవుతాయి. కాగా సీజన్ ప్రారంభం 6 రోజులూ అహ్మదాబాద్‌లో మ్యాచ్ జట్లు తలపడతాయి. తదుపరి బెంగుళూరు, పూణే, చెన్నై, నోయిడా, ముంబై, జైపూర్, హైదరాబాద్, పాట్నా, ఢిల్లీ, కోల్‌కతా, పంచకులలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఇక ఈ సీజనుకు సంబంధించిన షెడ్యూల్ త్వరలో విడుదల కానుంది. అయితే ఈ సారి ఒక రోజులో రెండు మ్యాచ్‌లకు మించి జరగవు.

రెండు మ్యాచ్‌లు జరగాల్సిన రోజు మొదటి మ్యాచ్ రాత్రి 8 గంటలకు, రెండో మ్యాచ్ రాత్రి 9 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రతి ఆరు రోజుల తర్వాత ఒక రోజు విశ్రాంతి ఉంటుంది. అదే సమయంలో అన్ని జట్లు ఒక నగరం నుండి మరొక నగరానికి మారతాయి. కబడ్డీ ప్రేమికులు ప్రొ కబడ్డీ మ్యాచ్‌లను ఆయా నగరాల్లోని స్టేడియంలకు వెళ్లి వీక్షించడమే కాకుండా టివీల్లో ప్రత్యక్షంగా ప్రసారమయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## పాక్ బౌలింగ్ కోచ్‌లుగా ఉమర్, అజ్మల్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్‌లో బాబర్ అజాం సేన దారుణ వైఫల్యంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చర్యలు చేపట్టింది. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తప్పుకోడం, మరో ఏడు నెలల్లోటీ 20 వరల్డ్ కప్ ఉన్నందున అతడి స్థానంలో తమ దేశానికే చెందిన ఉమర్ గుల్, సయాద్ అజ్మల్‌ను కోచ్‌లుగా నియమించింది. ఈ మేరకు మంగళవారం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు బౌలింగ్ కోచ్‌ల నియామక వివరాలను ఒక ప్రకటనలో తెలిపింది.

గుల్ ఫాస్ట్ బౌలింగ్ యూనిట్‌కు, అజ్మల్ స్పిన్ యూనిట్‌కు కోచింగ్ ఇవ్వనున్నాడు. పాకిస్థాన్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనతో వీళ్లకు తొలి పరీక్ష ఎదురవ్వనుంది. డిసెంబరు తొలి వారంలో షాన్ మసూద్ సారథ్యంలోని పాక్ బృందం ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. ఈ టూర్ కోసం 18 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. అక్కడ ఒక వామప్ మ్యాచ్‌తో కలిపి పాక్ మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. కాగా ఉమర్ గుల్ గతంలో కోచ్‌గా పనిచేసిన అనుభవం ఉంది.

అఫ్గానిస్థాన్‌తో టీ20 సిరీస్, ఆ తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్ సిరీస్‌కు గుల్ కోచ్‌గా ఉన్నాడు. గుల్ తన 13 ఏండ్ల కెరీర్‌లో మూడు ఫార్మాట్లలో 427 వికెట్లు పడగొట్టాడు. మాజీ వరల్డ్ నంబర్ బౌలర్ అయిన అజ్మల్ పాక్ తరపున 35 టెస్టులు, 113 వన్డేలు, 64 టీ20లు ఆడాడు. మొత్తంగా 447 వికెట్లు తీశాడు. అజ్మల్ కూడా పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఇస్తామాబాద్ యునైటెడ్ జట్టుకు కోచ్‌గా సేవలందించాడు.

## చైనా మాస్టర్స్ 16వ ఎడిషన్ ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** చైనా మాస్టర్స్ 16వ ఎడిషన్ పోటీలు మొదలయ్యాయి. జపాన్ ఓపెన్ సూపర్ 500 రెండో రౌండ్‌లో ఓడిన ప్రణయ్ మంగళవారం ప్రారంభమైన ఈ చైనా మాస్టర్స్ ఈవెంట్‌లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

వచ్చే 2024 ఏప్రిల్ 28 నాటికి టాప్ 16లో చోటు సంపాదించి ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలని పోరాడుతున్న లక్ష్యసేన్, కిదాంబి శ్రీకాంత్‌లు కూడా బరిలోకి దిగుతున్నారు. ఇక ఈ టోర్నమెంట్‌లో వివిధ దేశాలకు చెందిన మొత్తం 64 మంది సింగిల్స్ ప్లేయర్లు తో పాటు, 96 డబుల్స్ జట్లు పోటీ పడుతున్నాయి. భారతదేశం నుండి 5 గురు సింగిల్స్ ప్లేయర్లు, 2 డబుల్ జట్లు ఎంపికయ్యాయి. భారత్ తరపున సింగిల్స్ షట్లర్‌లలో ఆకర్షి కశ్యప్, లక్ష్య సేన్, కిదాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్, ప్రియాంషు రజావత్ ఉన్నారు.

అయితే మహిళ సింగిల్స్‌లో భారత్ నుండి చైనా మాస్టర్స్‌లో పోటీపడుతున్న ఏకైక భారతీయురాలు ఆకర్షి కశ్యప్ కావడం విశేషం. అదేవిధంగా మెన్స్ డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి, అలాగే మహిళల డబుల్స్‌లో రుతపమ, శ్వేతపర్ణ పాండస్‌లు భారత్ డబుల్స్ జోడీలుగా ఆడనున్నారు.

## టి20 భారత్ జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్
### ఆస్ట్రేలియా జట్టు సారథిగా మాథ్యూ వేడ్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** భారత్, ఆస్ట్రేలియా మధ్య ఈ నెల 23 నుండి ఐదు రోజుల పాటు జరుగనున్న నాల్గవ టీ20 స్క్వాడ్ 2023 ఇంటర్నేషనల్ సిరీస్ జరగనుంది. దీనికి సంబంధించి భారత్ జట్టు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్‌ను నియమిస్తూ బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) నిర్ణయించింది. అలాగే రుతురాజ్ గైక్వాడ్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించింది. అంతేకాకుండా ఇటీవల వరల్డ్ కప్ స్క్వాడ్ నుండి సూర్యకుమార్‌తో పాటు, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాన్ కిషన్‌ను తీసుకుంది. వరల్డ్ కప్ ట్రోర్నీలో ఆడిన శ్రేయస్ అయ్యర్‌కు మూడు మ్యాచ్‌ల వరకూ విశ్రాంతినిచ్చింది. డిసెంబరు 3వ తేదీన రాయ్‌పుర్‌లో జరిగే మ్యాచ్‌లో వైస్ కెప్టెన్‌గా అయ్యర్ ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఈ సిరీస్ మ్యాచ్‌ల్లో



భారత్ ఆటగాళ్ల జుట్టులో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), ఇషాన్ కిషన్, యశస్వి జైస్వాల్, తిలక్ వర్మ, రింకూ సింగ్, జితేష్ శర్మ (డబ్ల్యుకె), వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, శివ్ దూబే, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, అవేష్ ఖాన్, ముఖేష్ కుమార్ ఉన్నట్లు భారత్ క్రికెట్ బోర్డు వెల్లడించింది. అలాగే టీ 20 సిరీస్‌లో పాల్గొనే ఆసిస్ జట్టును కూడా ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టులో 15 మందిని ఎంపిక చేసింది. కెప్టెన్‌గా కీపర్ మాథ్యూ వేడ్‌ను నియమించగా, జట్టులో డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మ్యాక్స్‌వెల్, స్టోయినిస్, జంపాలు ఉన్నారు. వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు, మిచెల్ మార్ష్, కెమెరూన్ గ్రీన్, హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్‌కు బోర్డు విశ్రాంతినిచ్చింది. మొత్తంగా ఆస్ట్రేలియా జట్టులో మాథ్యూ వేడ్ (కెప్టెన్), డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినీస్, జాష్ ఇంగ్లీస్, జాసన్ బెరన్‌డార్ఫ్, టిమ్ డేవిడ్, సిన్ అబాట్, తన్వీర్ సంఘా, స్పెన్సర్ జాన్సన్, నాథన్ ఎల్లీస్ ఉన్నారు.



## భారత్ క్రికెటర్ సిరాజ్‌కు కేంద్ర ఆర్థిక మంత్రి ఓదార్పు
### గెలుపు ఓటములు సహజమన్న నిర్మలా సీతారామన్

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ టైటిల్‌ను దక్కించుకోలేకపోయిన భారత్ జట్టు ఆటగాళ్లు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ముఖ్యంగా హైదరాబాద్ పేసర్ మహ్మద్ సిరాజ్ భారత్ ఓటమిని తట్టుకోలేక మ్యాచ్ జరిగిన అహ్మదాబాద్ గ్రౌండ్‌లోనే చిన్న పిల్లాడిలా ఏడ్చాడు. కప్ చేజార్చుకున్న అనంతరం భారత్ జట్టు స్టార్ క్రికెటర్లు తమ ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో సిరాజ్ హైదరాబాద్ చేరుకునే సమయంలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కలిశారు. ఈ సందర్భంగా సిరాజ్‌కు ధైర్యాన్ని చెప్పే ప్రయత్నం చేశారు. మ్యాచ్‌ల్లో గెలుపు ఓటములు సహజమని ఓదార్చారు. టోర్నీలో అద్భుతమైన ప్రదర్శన కనపబరిచిన భారత్ జట్టును సీతారామన్ అభినందించారు. కాగా ప్రపంచ కప్ 2023 ఎడిషన్‌లో భారత్‌కు ప్రారంభ ఫాస్ట్ బౌలర్లలో సిరాజ్ ఒకడు. వరల్డ్ క్రికెట్ టోర్నీలో సిరాజ్ ఆడిన 11 మ్యాచ్‌లలో 33.50 సగటుతో 14 వికెట్లు పడగొట్టాడు. శ్రీలంకపై 16 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి వరల్డ్ కప్‌లో తన అత్యుత్త బౌలింగ్ గణాంకాలు నమోదు చేశాడు. జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ షమీలతో కలిసి సమర్థవంతంగా ప్రత్యర్థి జట్లను ఎదుర్కొన్నాడు. మ్యాచ్ రోజున పరాజయం చెందిన వెంటనే అక్కడే ఉన్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం డ్రెసింగ్ రూమ్‌కు వెళ్లి ఆటగాళ్లకు ధైర్యం చెప్పారు.


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలు సూచీలకు కలిసొచ్చాయి. చివరికి సెన్సెక్స్ 275.62 పాయింట్లు పెరిగి 65,930.77 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 89.40 పాయింట్లు పెరిగి 19,783.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలర్‌తో మారకంలో రూపాయి విలువ రూ.83.35 వద్ద నిలిచింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, మారుతి సుజుకి, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐ, టిసిఎస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డిసిఎక్స్ సిస్టమ్స్ షేరు ఇంట్రాడేలో 14 శాతానికి పైగా పెరిగి రూ.364.40 వద్ద సరికొత్త గరిష్టానికి చేరింది. చివరికి 12.48 శాతం పెరిగి రూ.361.35 వద్ద నిలిచింది. రూ.500 కోట్ల సమీకరణకు ఇటీవల కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. అప్పటి నుంచి స్టాక్ ర్యాలీ అవుతూ వస్తోంది. గత వారం రోజుల్లో కంపెనీ షేరు 27 శాతం పెరిగింది. టైటాన్ కంపెనీ షేరు మంగళవారం సరికొత్త గరిష్టానికి చేరింది. మూడు లక్షల కోట్ల డాలర్ల మార్కెట్ కేపిటలైజేషన్‌ను అందుకున్న రెండో టాటా గ్రూప్ కంపెనీగా నిలిచింది. చివరికి ఈ షేరు 1.27 శాతం పెరిగి రూ.3,380 వద్ద ముగిసింది.





## రూపీ చెల్లింపులపై రష్యా కీలక వ్యాఖ్యలు..

**న్యూఢిల్లీ, నవంబరు 21:** అంతర్జాతీయ విపణిలో డాలర్‌కు ప్రత్యామ్నాయంగా భారత్ రూపాయిని నిలపాలని మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా వివిధ దేశాలతో లోకల్ కరెన్సీ ద్వారా బిజినెస్ చేసేందుకు చకచకా పావులు కదుపుతోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం చైనాతో ఏర్పడిన ప్రతిష్టంభన దీనికి మరింత ఆజ్యం పోశాయి. భారత్‌తో ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు తాము ప్రయత్నిస్తున్నట్లు రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ తెలిపారు. అయితే చెల్లింపు సమస్యలు వాణిజ్యానికి ఆటంకం కలిగిస్తున్నాయన్నారు. ఈ ఇబ్బందిని అధిగమించేందుకు బ్యాంకులు మరియు ఎగుమతి దారుల నుంచి అదనపు ప్రయత్నాలు అవసరమని భావిస్తున్నట్లు చెప్పారు. వోస్ట్రో ట్రేడ్ సెటిల్‌మెంట్ మెకానిజం సరిగా పనిచేయలేదని పేర్కొన్నారు. ఎంసిసిఐ నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్ సందర్భంగా ఓ ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానం ఇచ్చారు. పేమెంట్స్ విధానాల్లో ఇబ్బందుల పరిష్కారానికి ఫైన్-ట్యూనింగ్ అవసరమని అంగీకరించారు. బ్యాంకులు కూడా ఇందుకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, చెల్లింపు విధానం క్రమబద్ధీకరించబడిన తర్వాత వాణిజ్య వృద్ధి ఊహించిన మేర ఆశాజనకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఎంఎస్ఎంఇ రంగంలో మరింత సహకారం కోసం చూస్తున్నట్లు చెప్పారు. ఇంధనం, రక్షణ, అంతరిక్షం. లాజిస్టిక్స్, విద్య, రైల్వేలు, మరియు ఆతిథ్య రంగాలపై ఆసక్తిని కనబరిచారు. 2023లో ద్వైపాక్షిక వాణిజ్యం 49బిలియన్‌డాలర్లకు చేరగా, ఇండియాకు రష్యా నాలుగవ అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతోంది.



## అనిల్ అంబానీ వ్యాపారాలతో ఎల్ఐసి, ఇపిఎఫ్ఒకు భారీ నష్టం

**ముంబై, నవంబరు 21:** అంబానీ సోదరుల్లో ఒకరైన అనిల్ వ్యాపారాలు ఒకదాని తర్వాత మరొకటి దివాలా తీసిన విషయం విదితమే. ఈ క్రమంలో ఆయనకు సంబంధించిన మరొక కంపెనీ చేతులు మారుతోంది. దివాలా పరిష్కార ప్రక్రియ కింద ఇది జరిగింది. అనిల్ అంబానీకి చెందిన ఫైనాన్స్ కంపెనీ రిలయన్స్ కేపిటల్. దీనిని హిందుజా గ్రూప్ దివాలా ప్రక్రియలో బిడ్డింగ్ ద్వారా దక్కించుకుంది. దీనికి తాజాగా రిజర్వ్ బ్యాంకు నుంచి అవసరమైన అనుమతి కూడా లభించిన విషయం విదితమే. ఈక్రమంలో రిలయన్స్ కేపిటల్ బోర్డులో హిందుజా గ్రూప్‌కు చెందిన ఐదుగురు ప్రతినిధులను డైరెక్టర్లుగా చేర్చే ప్రణాళికను సెంట్రల్ బ్యాంకు ఆమోదించింది. ఏప్రిల్‌లో జరిగిన రెండో రౌండన వేలంలో రిలయన్స్ కేపిటల్‌ను కొనుగోలు చేసేందుకు హిందుజా గ్రూప్ అత్యధికంగా రూ.9,650 కోట్లకు బిడ్ దాఖలు చేసి విజయవంతమైంది. ఈ లెక్కన దాదాపు రుణదాతలు రూ.10వేల కోట్ల వరకు తిరిగి పొందేందుకు వీలు ఉంటుందని తెలుస్తోంది. అయితే కంపెనీకి గతంలో రుణాలు ఇచ్చిన బ్యాంకులు మిగిలిన మొత్తాన్ని నష్టపోవాల్సిందే. ఈ జాబితాలో దేశీయ అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసితో పాటు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ ఇపిఎఫ్ఒ కూడా ఉన్నాయి. వాస్తవాలను పరిశీలిస్తే, రిలయన్స్ కేపిటల్‌కు రుణాలు అందించిన బ్యాంకులు, ఇతర రుణదాతలు వారు ఇచ్చిన మొత్తం సొమ్ములో కేవలం 43శాతం మాత్రమే తిరిగి పొందే అవకాశం ఉందని వెల్లడైంది. ప్రస్తుతం కంపెనీ వద్ద కేవలం రూ.400 కోట్ల నగదు నిల్వలు మాత్రమే ఉన్నాయి. సెప్టెంబరు 2021లో రిలయన్స్ కేపిటల్ తన వాటాదారులకు కంపెనీకి రూ.40 వేల కోట్ల కంటే ఎక్కువ రుణాన్ని కలిగి ఉన్నట్లు వెల్లడించింది. రూ.23,666 కోట్ల ఆర్థిక రుణదాతల క్లెయిమ్‌లను అడ్మినిస్ట్రేటర్ ధృవీకరించారు. ఈ క్రమంలో ఎల్ఐసి అప్పు రూ.3,400 కోట్లు, ఇపిఎఫ్ఒ అప్పు రూ.2,500 కోట్లుగా ఉన్నాయి. వీటిలో ఎల్ఐసికి రూ.1,460 కోట్లు, ఇపిఎఫ్ఒకు రూ.1,075 కోట్లు తిరిగి రావొచ్చని అంచనా.




## పిఎస్‌యు బ్యాంకులకు ఆర్థిక శాఖ అలెర్ట్

**వాషింగ్టన్, నవంబరు 21:** అమెరికా, చైనా వంటి అగ్రదేశాల బ్యాంకింగ్ రంగం అతలాకుతలం అయిన వేళ, భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ మెరుగ్గా రాణించింది. అయితే అడపాదడపా సంభవించే కొన్ని అనూహ్య పరిణామాలు, బ్యాంకుల పట్ల సామాన్యులకు ఉన్న నమ్మకం పోయేలా చేస్తున్నాయి. ఇటువంటి సంఘటనే ఒకటి ఇటీవల యూకో బ్యాంకు ద్వారా అనుభవం అయింది. కోల్‌కతా బేస్డ్ యూకో బ్యాంకులో ఇటీవల ఓ భారీ పొరపాటు దొర్లింది. దాదాపు 820 కోట్ల విలువైన తప్పదమిది. ఐఎంపిఎస్ ద్వారా అనేక మంది ఖాతాదారుల అకౌంట్లకు అనుకోకుండా నగదు జమైంది. వెంటనే స్పందించిన బ్యాంకు యాజమాన్యం ఎఫ్ఐఆర్ దాఖలు చేసి రాష్ట్ర పోలీసులను అప్రమత్తం చేసింది. దీనితో పాటు సిబిఐ దర్యాప్తును కూడా కోరింది. తప్పుగా జమ అయిన మొత్తంలో దాదాపు 649 కోట్లను బ్యాంకు విజయవంతంగా తిరిగి తెచ్చుకోగలిగింది. మిగిలిన 171 కోట్లను రికవరీ చేయాల్సి ఉంది. దీంతో ఐఎంపిఎస్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసేందుకు చర్యలు చేపట్టింది. అయితే నెఫ్ట్ సహా ఇతర లావాదేవీలు సాధారణంగానే పనిచేస్తున్నట్లు ప్రకటించింది. ఇది మానవ తప్పిదం లేదా సైబర్ దాడి వల్ల జరిగి ఉండవచ్చని అందరూ భావిస్తున్నారు.




# వాణిజ్యం

## ఆమ్‌వే ఇండియాపై ఇడి దాడులు

**ముంబై, నవంబరు 21:** దేశంలో డైరెక్ట్ సెల్లింగ్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది ఆమ్‌వే ఇండియా సంస్థ. అయితే ఈ కంపెనీ ప్రస్తుతం చట్టపరమైన సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ఆమ్‌వేపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యలు తీసుకుంది. ఏకంగా రూ.4,050 కోట్ల మనీలాండరింగ్ కేసులో కంపెనీపై హైదరాబాద్‌లోని ప్రత్యేక కోర్టులో ఫిర్యాదు దాఖలైంది. కంపెనీ డైరెక్టర్లపై నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ప్రస్తుతం ఇడి దర్యాప్తును వేగవంతం చేసింది. ఆమ్‌వే ఇండియా మనీ సర్క్యులేషన్ స్కీమ్‌ను అక్రమంగా ప్రచారం చేసిందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపిస్తోంది. ఇదొక పిరమిడ్ స్కీమ్ అని విచారణలో తేలింది. దీనిలో ఉన్నత శ్రేణిలో ఉన్నవారు ఎంతో లబ్ధి పొందుతున్నారని ఇడి గుర్తించింది. వివిధ వస్తువుల విక్రయాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని, దీని కోసం అధిక కమిషన్లను ఎరగా చూపుతున్నారని చాలా ఫిర్యాదులు వచ్చాయి. సభ్యులు పెరిగే కొద్ది పొందే కమిషన్ పెరుగుతుంది. ఈ స్కీమ్ ద్వాఅర ఆమ్‌వే అక్రమంగా రూ.4,050.21 కోట్లు ఆర్జించినట్లు విచారణలో తేలింది. పైగా స్కీమ్ ద్వారా వచ్చిన మొత్తంలో సగానికిపైగా అంటే రూ.2,859 కోట్లను విదేశాల్లో ఉన్న ఇన్వెస్టర్లకు పంచిపెట్టినట్లు ఇడి గుర్తించింది. దీంతో కంపెనీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రాడార్ పరిధిలోకి వచ్చింది. దీంతో కంపెనీకి చెందిన రూ.757.77 కోట్ల ఆస్తులను ఇడి అటాచ్ చేసింది. దీనిపై స్పందించిన కంపెనీ కేసు 2011లోనిదని, దర్యాప్తు అధికారులకు తాము పూర్తిగా సహకరిస్తున్నట్లు పేర్కొంది. దాదాపు 25యేళ్ల కిందట భారతదేశంలో కంపెనీ తన వ్యాపారాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా 2,500 మంది ఉద్యోగులు, 5.5 లక్షల మందికిపైగా పంపిణీదారులను కలిగి ఉంది.




## బైజూస్‌కు ఇడి నోటీసులు!

**ముంబై, నవంబరు 21:** ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. విదేశీ మారక నిబంధనలు ఉల్లంఘించి రూ.9000 కోట్లు విదేశాలకు తరలించినట్లు నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ వార్తలను బైజూస్ ఖండించింది. మీడియాలో వస్తున్న కథనాలను తోసిపుచ్చుతున్నట్లు ఆ సంస్థ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. ఫెమా నిబంధనలు ఉల్లంఘనపై ఇడి నుంచి తమకు ఎలాంటి సమాచారం రాలేదని తెలిపారు. ఒక కథనం ప్రకారం, 2011 నుంచి 2023 మధ్య విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రూపంలో రూ.28వేల కోట్లు బైజూస్ అందుకున్నట్లు ఇడి వర్గాలు తెలిపినట్లు పేర్కొంది. ఇదే కాలంలో విదేశీ పెట్టుబడులు రపంలో ఇతర దేశాలకు రూ.9,.754 కోట్లను బైజూస్ తరలించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే ఫెమా నిబంధనల ఉల్లంఘన కింద ఈ యేడాది ఏప్రిల్‌లో బెంగళూరులోని బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్, బైజూస్ మాతృ సంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన మూడు ప్రదేశాల్లో సోదాలు జరిగాయి. దీంతో రవీంద్రన్‌కు, థింక్ అండ్ లెర్న్‌కు ఇడి నోటీసులు జారీ కావడం విశేషం. థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్‌ను రవీంద్రన్, ఆయన భార్య దివ్య గోకుల్‌నాథ్ 2011లో ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికి శిక్షణ ఇచ్చేందుకు ఆన్‌లైన్ లెర్నింగ్ ప్రోగ్రాములను అందించేవారు. 2015లో బైజూస్ లెర్నింగ్ యాప్‌ను ప్రారంభించారు. 2018 నాటికే 1.5 కోట్ల యూజర్లను సంపాదించుకున్న ఈ యాప్, కొవిడ్ సమయంలో మరింత పాపులర్ అయింది. డిజిటల్ ఆన్‌లైన్ క్లాసులకు అడ్డాగా మారింది. అయితే కొవిడ్ తగ్గుముఖం పట్టిన అనంతరం ఆన్‌లైన్ విద్యకు డిమాండ్ తగ్గడం, భారీ సంఖ్యలో ఉద్యోగుల తొలగింపు, ఆర్థిక కష్టాలు, కోర్టు కేసులు వంటి ఒడుదుడుకులను బైజూస్ ఎదుర్కొంటోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14